https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 245 | కర్నూలు | శనివారం, 20 జనవరి 2024 | పేజీలు 12 | వెల రూ. 5.00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad



# చరిత్రను వక్రీకరిస్తున్న పెత్తందారీ పత్రికలు

- చంద్రబాబకు దళితులంటే పడదు
- దళిత సంక్షేమాన్ని వ్యతిరేకించడం అంటే అంటరానితనమే
- స్టాచే ఆఫ్ సోషల్ జస్టిస్ అంటే విజయవాడ గుర్తుకు వస్తుంది
- అంబేడ్కర్ విగ్రహావిష్కరణ సభలో సిఎం జగన్

విజయవాడ, జనవరి19(శ్రీచక్ర) :

పెత్తందారుల పత్రికలు చరిత్రను కూడా వక్రీకరిస్తున్నాయని.. ఎల్లో మీడియాను చూస్తే పాత్రికేయం ఏ స్థాయికి దిగజారిపోయిందో అర్థం చేసుకోవచ్చని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం ఆయన ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో సామాజిక సమతా సంకల్ప సభలో మాట్లాడుతూ, పేదవాడి పిల్లలు ఎప్పటికీ పనివాళ్లుగా ఉండిపోవాలా? అంటూ ప్రశ్నించారు. పేదలు చదివే ప్రభుత్వ స్కూళ్లను పట్టించుకోకపోవడం అంటరానితనమే. పేదలకు ఇళ్లు ఇస్తుంటే అడ్డుకోవడం కూడా అంటరానితనమే. పేదపిల్లలకు ట్యాబ్‌లు ఇస్తుంటే కుట్రపూరిత వార్తలు రాయడం అంటరానితనమే. దళితులకు చంద్రబాబు సెంటు భూమి కూడా ఇచ్చింది లేదు. బీసీ, ఎస్సీ, ఎస్టీలపై చంద్రబాబుకు ఏ కోశానా ప్రేమలేదు. మన ప్రభుత్వం బడుల రూపురేఖలు మారిస్తే పెత్తందారులకు నచ్చడం లేదు. అంబేద్కర్ భావజాలం పెత్తందారులకు నచ్చదని సీఎం జగన్ దుయ్యబట్టారు.

10

## 22న విగ్రహంపై వస్త్రం తొలగింపు

- శాస్త్రోక్తంగా సాగుతున్న పూజాక్రతువు
- ప్రధాని మోడీ సమక్షంలో నిర్వహణ

అయోధ్య, జనవరి19(శ్రీచక్ర) :

అయోధ్య ప్రాణప్రతిష్టకు సంబంధించి చేస్తున్న కార్యక్రమాలు నిర్విఘ్నంగా సాగుతున్నాయి. అనుకున్న ప్రకారం ఒక్కో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. శాస్త్రోక్తంగా వేదోక్తంగా పూజాదికాలు సాగుతున్నాయి. ఈ నెల 22వ తేదీన బాల రాముడి విగ్రహానికి ఉన్న వస్త్రాన్ని తొలగించడంతో రామాలయంలో పూజలు ప్రారంభం అవుతాయి. ప్రధాని మోదీ రామ్ లల్లాను దర్శించుకొని హారతి ఇస్తారని అయోధ్య ఆలయ వర్గాలు తెలిపాయి.గురువారం ఉదయం రాముడి విగ్రహాన్ని పవిత్ర నదీ జలాలతో అభిషేకించారు. తర్వాత గణేశాంబికా పూజ, వరుణ పూజ, చతుర్వేదోక్త పుణ్యాహవచనం క్రతువులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ట్రస్ట్ సభ్యులు డాక్టర్ అనిల్ మిశ్రా దంపతులు పూజల్లో పాల్గొన్నారు. అయోధ్య రామ మందిరం గర్భగుడిలోకి రామ్ లల్లా (బాలరాముడు) ప్రవేశించారు. రామ్ లల్లా ఐదేళ్ల బాలుడిగా దర్శనం ఇస్తారు. ఆ విగ్రహం ఎలా ఉండనుందో అనే సందేహం ప్రతి ఒక్కరిలో నెలకొంది. బాల రాముడి విగ్రహ ఫొటోను ఓ జాతీయ వార్తా సంస్థ విడుదల చేసింది. 51 అంగులాల పొడవు ఉన్న విగ్రహం పై భాగాన్ని తెల్లని వస్త్రంతో కప్పి ఉంచారు. ఆ విగ్రహం సుందరంగా కనిపించింది. బాలరాముడి విగ్రహాన్ని గర్భగుడిలోకి తీసుకొచ్చే సమయంలో శ్రీ రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు రామ నామాన్ని స్మరించారు. రామ్ లల్లా విగ్రహాన్ని మైసూర్‌కు చెందిన శిల్పి అరుణ్ యోగిరాజ్ అందంగా తీర్చిదిద్దారు.

## రామానాయుడు స్టూడియో భూముల అమ్మకం

- రాష్ట్రప్రభుత్వానికి సుప్రీంలో చుక్కెదురు
- అమ్మకాలను సాగించడంపై స్టే విధించిన సుప్రీం

న్యూఢిల్లీ, జనవరి19(శ్రీచక్ర) :

విశాఖలోని రామానాయుడు భూముల వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. విశాఖ రామానాయుడు స్టూడియో భూములను లేఅవుట్ చేసి విక్రయించడంపై సుప్రీంకోర్టు స్టే విధించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రతివాదులకు సర్వోన్నత న్యాయస్థానం నోటీసులు ఇచ్చింది. 2003 సెప్టెంబర్ 13న ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్న అవసరాలకు మినహా ఎలాంటి కార్యకలాపాలకు ఈ భూములను ఉపయోగించకూడదని స్పష్టం చేసింది. కాగా రామానాయుడు స్టూడియోకు 2003లో సినీ అవసరాలకు వినియోగించేందుకు నాటి ప్రభుత్వం 35 ఎకరాల భూమి కేటాయించింది. అయితే స్టూడియోకు కేటాయించిన భూమిని కోస్టల్ నిబంధనలకు విరుద్ధంగా లేఅవుట్ చేసి ఇతర కార్యకలాపాలకు వినియోగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతించింది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఈ ఆదేశాలను విశాఖ ఈస్ట్ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు హైకోర్టులో సవాలు చేశారు. అయితే ఈ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా హైకోర్టు కేసు కొట్టివేయడంతో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ‡ామకృష్ణబాబు పిటిషన్‌పై జస్టిస్ అభయ్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌ల ధర్మాసనం విచారణ జరిపింది. భూమి ఎందుకు కేటాయించారు? ప్రస్తుతం లేఅవుట్ వేశారా?, కార్యకలాపాలు చేపట్టారా? అని పిటిషనర్ న్యాయవాదిని ధర్మాసనం ప్రశ్నించింది. విశాఖలో సినీ స్టూడియో నిర్మాణానికి భూములు కేటాయించారని, అందుకు అనుగుణంగా అక్కడ ఎలాంటి పనులు చేపట్టకుండా లేఅవుట్ వేసి అమ్మకాలకు సిద్ధంగా ఉంచారని పిటిషనర్ తరపు న్యాయవాది తెలిపారు. దీంతో ప్రభుత్వం 2003లో కేటాయించిన అవసరాలు మినహా ఎలాంటి కార్యకలాపాలు చేపట్టవద్దని ధర్మాసనం ఆదేశించింది. ఈ ఏడాది మార్చి 11లోగా స్పందించాలని రాష్ట్ర ప్రభుత్వానికి, ఇతర ప్రతివాదులకు నోటీసులు పంపించింది.



## ఎస్సీ వర్గీకరణపై కమిటీ

- కేంద్రప్రభుత్వం నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి19(శ్రీచక్ర) :



ఎస్సీ వర్గీకరణపై కేంద్ర ప్రభుత్వం కమిటీని నియమించింది. కమిటీకి కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబా నేతృత్వం వహిస్తారు. కమిటీలో ఐదుగురు సభ్యులు ఉంటారు. హోం, న్యాయ, గిరిజ, సామాజిక న్యాయ శాఖల కార్యదర్శులు సభ్యులుగా వ్యవహరి స్తారు. వర్గీకరణపై ఏడుగురు సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటుకు గతంలోనే సుప్రీంకోర్టు అంగీకరించిన సంగతి తెలిసిందే. కమిటీ ఈ నెల 22న తొలిసారిగా భేటీ కానుంది. ఎస్సీ వర్గీకరణపై కమిటీ ఏర్పాటు చేస్తామని ప్రధాని మోదీ తెలంగాణ ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ మేరకు అడుగులు పడ్డాయి. కమిటీ వర్గీకరణపై సమగ్ర పరిశీలన జరుపనుంది.

## 21న బాధ్యతలు స్వీకరించనున్న షర్మిల

- రెండోరోజులపాటు ఎపిలో పర్యటించేలా షెడ్యూల్
- నేడు ఇడుపులపాయకు.. రేపు విజయవాడకు రాక

11



## అసోంలో రాహుల్ న్యాయయాత్ర

- యాత్ర మార్గాలను మళ్లించారని కేసు



11

## యోగి వేమనకు సిఎం జగన్ నివాళి

విజయవాడ, జనవరి19(శ్రీచక్ర) :




యోగి వేమన జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి సిఎం జగన్ ఆయనకు నివాళి అర్పించారు. క్యాంప్ కార్యాలయంలో వేమన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వి. విజయసాయి రెడ్డి, ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

## కడపలో అన్ని స్థానాలు గెలిచినా ఫలిత శూన్యం

- పులివెందులలో కూడా టీడీపీదే గెలుపు
- తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

కడపలో అన్ని స్థానాలు గెలిచినా ఫలిత శూన్యమని, రానున్న ఎన్నికలలో పులివెందుల లో కూడా టిడిపి దే గెలుపని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విమర్శించారు. కడప జిల్లా లోని కమలాపురం నియోజకవర్గ కేంద్రంలో రా కదిలిరా సభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఒక్క రాజధాని కట్టలేని వ్యక్తి ఇప్పుడు జగన్ మూడు రాజధానులు కడతారా అని ప్రశ్నించారు. తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం ఏర్పాటు అవ్వగానే రాయలసీమను రతనాల సీమ చేస్తానని, రైతు రాజ్యం తెస్తామని వివరించారు. - శ్రీచక్ర, ప్రొద్దుటూరు,

5



# జగమంతా రామమయం !

అంతా రామమయం..జగమంతా రామమయం అన్నట్లుగా ఇప్పుడు దేశమంతా రామనామంతో మార్మోగు తోంది. దేశమే కాదు..ప్రపంచమంతా ఆయోధ్యవైపు ఆసక్తిగా చూస్తోంది. రామాలయ ప్రాణప్రతిష్ట కోసం రామకోటి.. కోటానుకోట్ల జనకోటి ఎదురుచూస్తోంది. ఎన్నో జన్మల పుణ్యఫలంగా భావిస్తోంది. ఈ నెల22న జరిగే ప్రాణప్రతిష్టలో అత్యంత కీలకమైన రామ్‌లల్లా విగ్రహం గర్భగుడికి చేరిన ఘట్టం అత్యంత భక్తిశ్రద్దల తో చేపట్టారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా అయోధ్య అక్షితలు ఊరూరా చేరుతున్నాయి. ప్రజలంతా ఉజ్వల ఘట్టం కోసం ఎదురు చూస్తున్నారు. తమ జీవితకాలంలో ఇలాంటి ఘట్టాన్ని చూస్తామని ఊహించలేదని పరవశించి పోతున్నారు. అయోధ్య ఇప్పుడు ప్రపంచ ఆధ్యాత్మిక నగరిగా విలసిల్లనుంది. ఈ ఆలయ ప్రతిష్ఠలో ఇప్పుడన్నీ విశేషాలే. వెయ్యేళ్లయినా చెక్కుచెదరని విధంగా ఇనుము, సిమెంట్ లేకుండా ఆలయ నిర్మాణం జరిగితే..ఆలయ నిర్మాణంలో దేశంలోని ప్రముఖ ప్రదేశాల మట్టి, నదులు, సముద్రాల నీటిని ఉపయోగించారు. నేపాల్ సాలిగ్రామ శిలను బాలరాముడి విగ్రహం కోసం ఉపయోగించారు. ద్వారాలను హైదరాబాద్ నుంచి తెప్పించారు. గంటలను తమిళనాడు నుంచి రప్పించారు. తిరుమల శ్రీవారి చెంత నుంచి లడ్డూ ప్రసాదాలు వస్తున్నాయి. ఇలా దేశం యావత్తూ ఏదో విదంగా అయోధ్య రామాలయంలో అనుబంధం పొందేలా ఆలయ నిర్మాణం జరుపుకోవడం విశేషం. ఈ క్రమంలో ఈ నెల22న ప్రాణప్రతిష్ట తరవాత అయోధ్య ఇక భక్తులతో కిటకిటలాడనుంది. 22న జరిగే కార్యక్రమానికి సామాన్యభక్తులు రావద్దని ట్రస్ట్ సభ్యులు ఇప్పటికే విన్నవించుకున్నారు. అయోధ్యలో మరో అపూర్వ ఘట్టంగా మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు కావడం..విమానాల రాకపోకలు ప్రారంభం కావడంతో ప్రజలు సులువుగా అయోధ్యకు వెళ్లే అవకాశం దక్కనుంది. గురువారమే అయోధ్యలో నిర్మాణంలో ఉన్న రామమందిరం గర్భగుడి వద్దకు రామ్ లల్లా చేరుకున్నారు. నేపాల్ లోని కాళీనది నుంచి తీసుకొచ్చిన సాలిగ్రామ శిలతో తయారు చేసిన 51 అంగుళాల విగ్రహాన్ని గుడిలోకి చేర్చిన అనంతరం ఆలయాన్ని శుద్ధి చేసే పక్రియ చేపట్టారు. జనవరి 22న ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేతుల మీదుగా ఆలయంలో స్వామికి కుంకుమార్చన జరగనుంది. రామ్‌లల్లా విగ్రహ ప్రతిష్టలో చేసే పవిత్ర కార్యక్రమంలో భాగంగా తెల్లవారు జామున స్థానిక మహిళలు మహా కలశ యాత్ర చేపట్టారు. ఆ తర్వాత పూజలు చేసి రామాలయ ప్రాంగణం లోకి రామ్ లల్లా విగ్రహాన్ని తీసుకుని వెళ్లారు. ఈ రామ్ లల్లా విగ్రహం దాదాపు 200 కిలోల బరువు ఉంటుందని చెబుతున్నారు. విగ్రహాన్ని గర్భగుడిలోకి తీసుకెళ్లే ముందు యాగమండపం లోని 16 స్తంభాలు, నాలుగు ద్వారాలకు పూజలు చేశారు. ప్రధాన ఆలయంలోని 16 స్తంభాలు 16 దేవుళ్లకు చిహ్నాలు అని చెప్పారు. మండపం నాలుగు ద్వారాలు నాలుగు వేదాలను సూచిస్తున్నాయి. ప్రధాన ద్వారం వద్ద ఉన్న ఇద్దరు ద్వారపాలకులు నాలుగు వేదాలలోని రెండు శాఖలకు ప్రతినిధులుగా పేర్కొన్నారు. సుమారు 500 సంవత్సరాల పోరాటం తర్వాత శ్రీ రామ జన్మభూమికి విముక్తి లభించిందన్న సంగతి తెలిసిందే. ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ , ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా హాజరుకానున్నారు. ఈ కార్యక్రమం నియమ నిబంధనల ప్రకారం నిర్వహిస్తారు. దేశ, విదేశాల నుంచి వేలాది మంది అతిథులు దీనిని తిలకించనున్నారు. మొదటి రోజు అంటే జనవరి 22న అందరినీ రాముడి గర్భగుడిలోకి అనుమతించనప్పటికీ, ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం తర్వాత భక్తు ల దర్శనం కోసం గర్భాలయం తెరచి ఉంచుతారు. ఐదు శతాబ్దాల కల సాకారం కానుండడంతో రామభక్తులు పలు రకాలుగా రామయ్య మీద తమ భక్తి శ్రద్ధలను ప్రదర్శిస్తున్నారు. కొందరు వజ్రాల నగలు సమర్పిస్తే.. మరికొందరు భారీగా ప్రసాదాలను సమర్పిస్తున్నారు.. శ్రీరాముడు అత్తారిల్లు నుంచి భారీగా కానుకలను ఇప్పటికే అందుకున్నారు. శ్రీరామచంద్రుడికి నగలు నాణెళిలు కంటే.. తులసి అత్యంత పీతిప్రాత్రం. ఓ భక్తుడు.. రామయ్యను సేవించ డానికి ఏకంగా తులసి వనాన్ని సృష్టించాడు. బెంగుళూరు నగరానికి చెందిన ఒక భక్తుడు శ్రీరాముడిని తులసితో పూజించడానికి ఏకంగా తులసి వనాన్ని రెడీ చేశాడు. అయోధ్య సమీపంలో సుమారు 60 కిలోమీటర్ల దూరంలో రెండు ఎకరాల భూమిని కొనుగోలు చేసి తులసి మొక్కలను పెంచుతున్నాడు. గుజరాత్‌లోని తులసి అడవుల నుంచి కృష్ణతులసి విత్తనాలను తీసుకొచ్చి నాటారు. ప్రస్తుతం తులసి మొక్కలు పెరగడంతో బాల రామయ్య ప్రతిష్టాపన సమయంలో తులసి మాలను సమర్పించాలని నిర్ణయించారు. మొత్తంగా ఆధ్మాత్మిక విశ్వనగరి అయోధ్య సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. అత్యద్భుత నిర్మాణ శైలితో..అయోధ్య రామమందిరం ప్రపంచాన్ని అబ్బురపరుస్తోంది. ప్రాణప్రతిష్ఠ కర్మకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నియమ నిష్టలతో దీక్ష చేస్తున్నారు.ప్రాణప్రతిష్టకు ఆతిథ్యం ఇవ్వడానికి అవసరమైన నియమాలపై ప్రధాని మోదీ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. దీంతో ప్రధాని కొబ్బరి నీళ్లు మాత్రమే తాగుతూ, నేలపై దుప్పటి కప్పుకుని నిద్రపోతున్నారు. ప్రధాని మోదీ గత వారం రోజుల్లో మహారాష్ట్ర, కేరళ, ఆంధ్రప్రదేశ్‌లలో కూడా పర్యటించారు. ఈ నేపథ్యంలోనే అయోధ్యలోని ప్రతి ఇంట్లో, ప్రతి దుకాణం లో ప్రతి చౌరస్తాలో రామనామం తాండవమాడుతోంది. రామ్‌ఘాట్ నుండి అయోధ్యలోకి ప్రవేశి స్తున్నప్పుడు అక్కడ ఏర్పాటు చేసిన ఒక హోర్డింగ్ దీపావళి వేడుకలను గుర్తుచేసేలా ఉంది. రామభజన, రామాయణానికి సంబంధించిన పాటలు వాడవాడలా ప్రతిధ్వనిస్తుండంతో రామభక్తులకు మరింత ఉత్సాహాన్ని అందిస్తున్నాయి. మరోవైపు అయోధ్యకు దేశ విదేశాల నుంచి భక్తులు, సాధుసంతులు చేరుకుంటున్నారు. ఇకపోతే రామ మందిరం ప్రాణ ప్రతిష్ట సందర్భంగా అరుదైన కానుకగా చేనేత మగ్గం పై బంగారు పట్టుచీరను సిరిసిల్లకు చెందిన నేత కార్మికుడు సిద్ధం చేశాడు. సీతారాములకు సిరిసిల్ల బంగారు పట్టు చీర.. ప్రధాని మోడీ చేతుల మీదుగా అందిస్తానని తెలిపారు. రామయ్య కోసం తిరుమల శ్రీవారి కూడా తన ప్రసాదాన్ని పంపిస్తున్నారు.దాదాపు 3 వేల కేజీల బరువు ఉన్న శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని విమానంలో అయోధ్యకు పంపేందుకు టీటీడీ ఉన్నతాధికారులు సిద్ధమయ్యారు. మొత్తంగా దేశం యావత్తూ ఈ క్రతువులో పాలుపంచుకోవడం మహద్భాగ్యంగా చూడాలి. రాముడి జన్మస్థానంలో ఆలయం నిర్మితం కావడం..మనమంతా చూసే భాగ్యం కలగడం ఈయేటిమేటి ఘట్టంగా చరిత్రలో నిలిచిపోనుంది.

# అయోధ్య రాముడిపై అన్నీ అబ్బురాలే

- **కొనసాగుతున్న కొత్త 500 నోట్ల ప్రచారం**

**న్యూఢిల్లీ, జనవరి19(శ్రీచక్ర) :**

అయోధ్యలోని రామాలయ స్మారక పోస్టల్ స్టాంపు, రాముడి స్మారక పోస్టల్ స్టాంపు ప్రధాని నరేంద్ర మోదీ గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా శ్రీరాముడిపై విడుదల చేసిన స్టాంపులకు సంబంధించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. స్మారక స్టాంపు, ఈ పుస్తకం శ్రీరామ జన్మభూమి ఆలయంలో జీవ ప్రతిష్ఠాపన ఈ పవిత్ర సందర్భాన్ని రాబోయే తరాలకు గుర్తు చేస్తాయని నేను విశ్వసిస్తున్నాను అని మోదీ వ్యాఖ్యానించారు. ఇదే క్రమంలో కొత్తగా 500 నోటును తీసుకుని వస్తారని ప్రచారం సాగుతోంది. రామరాజ్యం వచ్చేస్తోంది.. అయోధ్యలో శ్రీ రాములోరు పరిపాలన ప్రారంభం కాబోతున్నది. దేశం మొత్తం ఇప్పుడు రాములోరి గురించే మాట్లాడుకుంటుంది.. ఆ రోజు అంటే జనవరి 22వ తేదీ సోమవారం మధ్యాహ్నం ప్రాణ ప్రతిష్టతో దేశంలోని రామ భక్తులు అందరికీ పండుగ.. అలాంటి రోజు మరో అద్భుతాన్ని కూడా మన ప్రధాని మోదీ ఆవిష్కరించబోతున్నట్లు సోషల్ మీడియాలో ఓ వార్త చెక్కర్లు కొడుతుంది.. రాముడి చిత్రంతో ఉన్న కొత్త 500 రూపాయల నోట్లు.. ఇప్పటి వరకు గాంధీ బొమ్మ ఉన్న స్థానంలో.. శ్రీరామ చంద్రుడితో బొమ్మతో ఉన్న కొత్త 500 రూపాయల నోట్లను.. ఆ రోజు అంటే జనవరి 22వ తేదీ మధ్యాహ్నం విడుదల చేయబోతున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు, ఫొటోలు చక్కర్లు కొడుతున్నాయి.. కొన్ని రోజులుగా వస్తున్న ఈ వార్తలు నిజమే అన్నట్లు.. చాలా మంది భావించటం విశేషం.. చాలా ఇళ్లలో ఈ విషయంపై చర్చ జరగటం మరో విశేషం..అయితే దీనిని ఎవరు కూడా ఖండించడం లేదు. ఇలాంటి సమయంలో.. ఈ వార్తలో.. శ్రీ రాముడు బొమ్మతో ఉన్న 500 రూపాయల నోట్లపై వీ6 వెలుగు మీకు నిజం చెప్పబోతుంది.. అదేంటో తెలుసా.. ఇది పచ్చి అబద్ధం.. తప్పుడు వార్త.. ఎవరో సృష్టించిన డీప్ ఫేక్ న్యూస్.. ఈ వార్తను ఎవరూ అస్సలు నమ్మొద్దు.. రాముడు బొమ్మతో ఉన్న 500 రూపాయల నోట్ల ఫొటోలను షేర్ చేయొద్దని కోరుతుంది. ఎందుకంటే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సైతం ఈ వార్తలను ఖండించింది.. అలాంటిది ఏమీ జరగటం లేదని.. 500 రూపాయల నోట్లపై గాంధీ బొమ్మను తొలగించటం లేదని స్పష్టం చేస్తూనే.. రాములోరి బొమ్మతో కొత్త 500 రూపాయల నోట్లను అస్సలు విడుదల చేయటం లేదని వివరణ ఇచ్చింది. జనవరి 22వ తేదీన ఎలాంటి కొత్త నోట్లు విడుదల కావటం లేదు.. జనం ఎవరూ ఆందోళన పడొద్దు.. ఒకవేళ రాములోరి బొమ్మతో మీ దగ్గరకు ఏమైనా డబ్బుల నోట్లు వస్తే.. అవి కచ్చితంగా నకిలీ నోట్లు అని తెలుసుకోండి.. అలాంటి నోట్లను ఇస్తున్న వాళ్లను పోలీసులకు పట్టించండి అని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.. స్పష్టం చేస్తుంది.

# రామపేరుతో ఉన్న రైల్వే స్టేషన్లకు మహర్దశ

- **దేశవ్యాప్తంగా 343 స్టేషన్ల గుర్తింపు**
- **దీపాలతో అలంకరించనున్న రైల్వేశాఖ**

**న్యూఢిల్లీ, జనవరి19(శ్రీచక్ర) :**

దేశంలో మరో మూడు రోజుల్లో అద్భుత ఘట్టం ఆవిష్కృతం కానున్నది. కోట్లాది మంది భారతీయులు ఎన్నో ఏండులగా ఎదురుస్తున్న అయోధ్య రామ మందిరం ఈనెల 22న ప్రారంభం కానున్నది. రాముల వారికి ప్రాణప్రతిష్ఠ చేయనున్నారు. ఈ చారిత్రక సన్నివేశంలో రైల్వే శాఖ కూడా భాగం పంచుకోనున్నది. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా రామయ్య పేరుతో ఉన్న 343 రైల్వే స్టేషన్లను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని నిర్ణయించింది. వివిధ రాష్ట్రాల్లో రాముని పేరుతో ఉన్న ఈ రైల్వే స్టేషన్లను విద్యుత్ దీపాలతో అలంకరించనున్నది. ఈ 343 స్టేషన్లలో ఎక్కువగా ఆంధ్రప్రదేశ్, తమిళనాడులో ఉన్నాయి. ఆంధ్రాలో 55 రైల్వేస్టేషన్లు ఉండగా, తమిళనాడులో 54 ఉన్నాయి. తర్వాతి స్థానంలో బీహార్ ఉన్నది. తెలంగాణలో రామగుండం, రామకృష్ణాపురం, రామన్నపేట, ఆంధప్రదేశ్‌లో రామచంద్రాపురం, రామాపురం, కర్ణాటకలో రామగిరి, రామనగరం, ఉత్తరప్రదేశ్‌లో రామచంద్రాపూర్, రామ్‌గంజ్, రామ్‌చౌరా రోడ్ ఇలా.. ఊరు పేరు చివర, ముందు రామ నామంతో ఉన్న రైల్వే స్టేషన్లను రైల్వేశాఖ సుందరీకరించనున్నది. ఈ నెల 22 రామాలయ ప్రారంభోత్సవం సందర్భంగా.. ఆస్తా స్పెషల్ పేరుతో దేశ నలు మూలల నుంచి ప్రత్యేక రైళ్లను నడుపనున్నది. ఆ తర్వాత వంద రోజులపాటు అయోధ్యకు వెళ్లాలనుకునే భక్తు కోసం వెయ్యి రైళ్లను నడపడానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. కాగా, ప్రత్యేక రైళ్లలో రానుపోను టికెట్లను ఒకేసారి బుక్‌చేసుకోవాల్సి ఉంటుంది. ఈ రైళ్లు గమ్య స్థానం చేరేవరకు మధ్యలో ఎక్కడా ఆగకుండా వెళ్లనున్నాయి.

# కేస్లాపూర్‌లో సందడే సందడి

- **నాగోబా జాతరకు సర్వం సిద్ధం**

**ఆదిలాబాద్, జనవరి19(శ్రీచక్ర) :**

నాగోబా జాతర ప్రాంతంలో సందడి నెలకొంది. అధికారులు, ప్రజాప్రతినిధుల రాకపోకలు, పనులతో ఇక్కడంతా పండగ వాతావరణం నెలకొంది. కేస్లాపూర్‌లో ఈ నెల మెస్రం వంశీయులు నిర్వహించే మహాపూజలతో ప్రారంభం అయ్యాయి. నాగోబా జాతరకు వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు హాజరవుతున్నారు. ప్రధానంగా గోండులు అత్యంత పవిత్రంగా భవించే జాతర కావడంతో ప్రభుత్వం అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేస్తోంది. నాగోబా దర్శనం కోసం వచ్చే ప్రముఖులకు భక్తుల నుంచి ఇబ్బందులు ఎదురు కాకుండా చూస్తున్నారు. గిరిజనుల సంప్రదాయ సంస్కృతికి సంబంధించిన ఆటలపోటీల నిర్వహణపై శ్రద్ద తీసుకున్నారు.నాగోబా ఆలయంతోపాటు అవసరం ఉన్న చోట్లల్లో ప్రత్యేక బ్యారికేడ్లను ఏర్పాటు చేసి సమస్యలు లేకుండా అధికారులు అప్రమత్తం అయ్యారు. ముఖ్యంగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయడంతో జాతర సందడిగా మారింది. ఆదివాసీ గిరిజనుల సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపైనా ఉందని స్థానిక నేతలు అన్నారు. ఆదివాసీ గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందన్నారు. నాగోబా జాతర ఉత్సవాలు నిర్వహణతోపాటు చేపట్టే అభివృద్ధికి నిధులు మంజురు చేసిందన్నారు. సంస్కృతి సంప్రదాయాలు భావితరాలకు తెలిసేలా పండుగలను జరుపుకో వాలన్నారు. మెస్రం వంశీయులు నిర్వహించే ప్రత్యేక పూజలతోపాటు వారి సంప్రదాయాలు చాలా బాగున్నాయన్నారు. ఆదివాసీ గిరిజనులు తమ సంస్కృతిని ఇలాగే ముందుకు తీసుకుపోవాలన్నారు. నాగోబా జాతరలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

# అప్పులపై కాదు.. అంశాలపైనే దృష్టి ముఖ్యం

- **ప్రజాసంక్షేమంతోనే రేవంత్‌కు ప్రాధాన్యం**
- **హామీల అమలుతోనే సుస్థిర స్థానం**

**హైదరాబాద్, జనవరి19(శ్రీచక్ర) :**

రాజకీయ చదరంగంలో ఎవరు ఎప్పుడు సోపానపటం ఎక్కుతారో చెప్పలేం. కింద ఉన్న పాములు మింగకుండా పైకి ఎదగడం అన్నది అంత సులువు కాదు. అయితే అలా వచ్చిచేరిన వారిలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు వరసలో ఉంటారు. పదమపద సోపానంలో ఆయన పెద్దపాములను తప్పించుకుని పైకి వచ్చారు. ఇప్పుడు తన దక్షతతో ముందుకు సాగితేనే ప్రజలు ఆశీర్వదిస్తారు. ఇకపోతే రాజకీయాల్లో ఎత్తులు, పై ఎత్తులు సహజం.అవే గెలుపు ఓటములను నిర్దేశిస్తాయి. రేపటి పార్లమెంట్ ఎన్నికల్లో గెలవాలన్నా..నేతగా నిలవాలన్నా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా సాగాల్సి ఉంటుంది. నేటి రాజకీయాల్లో ప్రజల మధ్య వేసే ఎత్తులతోనే ఎత్తుకు ఎదుగుతారు. లేదా అధోపాతాళానికి పడిపోతారు. కేసీఆర్ సైతం పదేళ్ల పాలనలో ఇలాంటి వ్యూహాలతోనే ప్రత్యర్థులకు చెక్ పెట్టే ప్రయత్నం చేశారు. ఆయన పాలనా పగ్గాలు చెపట్టిన తర్వాత ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నం చేశారు. ప్రధానంగా నిరంతర విద్యుత్ ఆయనను సమర్థ నేతగా ప్రజల ముందు నిలిపింది. ఇక మిగతావన్నీ పెద్దగా కదిలించలేకపోయినా..ఆయన మాత్రం అప్పులు చేశారని ఇప్పుడు తేలింది. అయితే ప్రజలు ఈ అప్పుల గురించి పెద్దగా పట్టించుకోరు. సంఏమం అభివృద్ది సాగుతుందా లేదా అన్నది మాత్రమే చూస్తారు. గత ప్రభుత్వానికి భిన్నంగా పాలన కావాలని కోరుకుంటారు. గత ప్రభుత్వ అప్పులను చూపిస్తూ..పోతే ప్రజలు పట్టించుకోరు. అప్పులను ఎలా తీరుస్తారన్నది ప్రజలకు అనవసరం. పథకాలను కొనసాగిస్తూ..అక్రమాలను అరికట్టే సామర్థ్యం ఇప్పుడు అవసరం. తెలంగాణ ఉద్యమే నీళ్లపై నడిచింది. సాగు నీరు లేని తెలంగాణకు కాళేశ్వరమే దిక్కు అని పెద్ద ఎత్తున బీఆర్‌ఎస్ చీఫ్ కేసీఆర్ ప్రచారం చేశారు. రివర్స్ ఇంజనీరింగ్ అని, ప్రపంచంలో అతి పెద్ద ఇంజనీరింగ్ అద్భుతమని ప్రపంచ వ్యాప్తంగా కాళేశ్వరం గురంచి ప్రచారం చేశారు. కాళేశ్వరం ద్వారా సాగు, తాగు నీటి అవసరాలు తీర్చే ప్రాజెక్టుగా కేసీఆర్ పలు వేదికల్లో గొంతెత్తి చెప్పారు. ఇప్పుడు అదే కాళేశ్వరం ప్రాజెక్టు విఫల ప్రాజెక్టుగా కనిపిస్తోంది. దీనిని మెయింటెయిన్ చేయడం కూడా కష్టమేనని అంటున్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రజల్లో ఇమేజ్ సంపాదించుకున్న కేసీఆర్‌ను ఇదే అస్త్రంతో పలుచన చేసే దిశగా కాళేశ్వరం అస్త్రాన్ని రేవంత్ రెడ్డి ప్రయోగిస్తున్నారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని, నాణ్యత ప్రమాణాలు పాటించ లేదని అందుకు మేడిగడ్డ కుంగిపోవడమే కారణం అని తేల్చారు. అసెంబ్లీలో కాళేశ్వరం ఆవశ్యకతపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ కేసీఆర్ ఇచ్చినట్లే...రేవంత్ రెడ్డి కూడా సీఎం హోదాలో కాళేశ్వరం అవినీతికి, నాణ్యతా ప్రమాణాలు లేని అనవసరప్రాజెక్టుగా తన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రంలో మౌళిక సదుపాయల కల్పన కోసమే అప్పులు చేశామని, మనది ధనిక రాష్ట్రమని కెసిఆర్ బాకా ఊదారు.ఇదే అంశాన్ని ఇప్పుడు రేవంత్ రెడ్డి కేసీఆర్ పై ప్రయోగిస్తున్నారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేశారని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాడు అప్పులు 72,658 కోట్లు ఉంటే, ఇప్పుడు ఆ అప్పు 6,71,757 కోట్లకు బీఆర్ఎస్ ప్రభుత్వం పెంచిందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే రాష్ట్రంలో చీకటే అన్న మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి మాటలను బీఆర్ఎస్ పార్టీ నేతలు ప్రతీవేదికపైన చెప్పారు. కేసీఆర్ సీఎం అయ్యాక రాష్ట్రంలో చీకటి లేదు 24 గంటల విద్యుత్ ఇస్తున్నామని చెప్పి అమలు చేశారు. అయితే విద్యుత్ సంస్థలన్నీ అప్పుల్లో ఉన్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించింది. విద్యుత్ రంగంలో అప్పు 81,516 కోట్లు ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. 29 వేల కోట్ల బకాయిలు ఉన్నాయని, డిస్కంలు అప్పుల్లో కూరుకుపోయాయని, నీటి పారుదల శాఖ నుండే 14వేల కోట్ల రూపాయలు రావాలని కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ పై ఎదురు దాడికి దిగింది. భూ సంస్కరణల్లో ధరణి పోర్టల్ ఆధునిక విప్లవంగా కేసీఆర్ సర్కార్ పేర్కొంది. భూకబ్జాలు జరగకుండా, భూహక్కుదారులకే హక్కు కల్పించేది ధరణి అని కేసీఆర్ చెప్పారు. ధరణి పోర్టల్ ఓ లోపాల పుట్టగా అభివర్ణిస్తున్నారు. రైతులకు లేని సమస్యలు తెచ్చిపెట్టిందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ధరణితోనే బీఆర్ఎస్ పై దాడికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కొత్త జిల్లాల ఏర్పాటు పాలనా పరంగా తీసుకున్న గొప్ప నిర్ణయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించింది. ప్రజల వద్దకు ఐఏఎస్, ఐపీఎస్ లను తీసుకెళ్లిన నిర్ణయంగా చెప్పుకుంది. అయితే ఈ జిల్లాల ఏర్పాటు పారదర్శకంగా లేదని రేవంత్ రెడ్డి విమర్శలు ఎక్కుపెట్టారు. జిల్లాలు, మండలాల విభజన అశాస్త్రీయంగా జరిగిందని, దీనిపై ఓ కమిటీ వేసి నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. దీంతో జిల్లాల సంఖ్య తగ్గే అవకాశం ఉందని ప్రకటించారు. బీఆర్ఎస్‌కు కొంత మంచి పేరు తెచ్చిన అంశాలుగా చెప్పుకున్న వాటిపైన పూర్తి స్థాయిలో విఫలమైన అంశాలుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుర్తించింది. అయితే ప్రజలకు మాత్రం ఇవన్నీ పట్టవు. అప్పుల గురించి కూడా వారు పట్టించుకోరు. ఉద్యోగాలు, నీళ్ళ, నియామకాలు వచ్చాయా లేదా అన్నది చూస్తారు. ఇవి సక్రమంగా నెరవేర్చే సత్తా చాటితేనే రేవంత్ ప్రజల్లో నిలుస్తారు..గెలుస్తారు.

# అబద్దాలతో జగన్ కాలక్షేపం

- **ప్రజాసంక్షేమాన్ని విస్మరించిన పాలకలు : కేశవ్**

**అనంతపురం, జనవరి19(శ్రీచక్ర) :**

ప్రజాసేవలో ప్రభుత్వం ముందుకు సాగాలే తప్ప సిఎం జగన్ అబద్ధాల మాటలు చెబుతూ వారిని తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నిస్తున్నారని ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ విమర్శించారు. సంక్షేమాన్ని విస్మరించిన జగన్‌కు ప్రజలే అతనికి బుద్ధి చెప్పాలని విజ్ఞప్తిచేశారు. ప్రజలు విజ్ఞత కలిగిన వారని, జగన్ మొసలి కన్నీళ్లను నమ్మరని చెప్పారు. వైసిపి నేతలు సంయమనం కోల్పోయి మతిలేని మాటలు మాట్లాడుతున్నారని చెప్పారు. ప్రజలు అభివృద్ధికే ఓటు వేస్తారని, అవినీతికి కాదనే విషయం తెలుసుకుని జగన్ ఇప్పటికైనా మారితే మంచిదన్నారు. విభజన తరవాత ఇప్పుడు ప్రజలు అభివృద్ధి కోరుకుంటున్నారని అన్నారు. అన్నదాతల కుటుంబాల్లో ఆనందం చూడటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. గతంలో చంద్రబాబు హయాంలో రాయలసీమలోని అన్ని జిల్లాల్లోని చెరువుల్లో సాగు, తాగునీటిని నింపేందుకు రూ.750 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. నీటి సమస్యను అధిగమించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపామని అన్నారు. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని వేల కోట్లు అవినీతి చేసి 12 కేసుల్లో ఏ1 ముద్దాయిగా జగన్ ఉన్నాడని తెలిపారు. జగన్ ఆర్థిక నేరాల వల్ల ఎంతోమంది అధికారులు, పారిశ్రామిక వేత్తలు రోడ్డున పడ్డారని, జైలు పాలయ్యారని తెలిపారు. అలాంటి నేత ఏలుబడిలో పాలన ఎలా ఉంటుందో ఇప్పుడు ప్రజలకు బాగా తెలిసి వచ్చిందన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తలకు కేంద్రం సిఫారుస్సులు అమలు చేయాలి





- కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపకులు ఎం. శ్రీహర్ష డిమాండ్

**కర్నూలు స్పోర్ట్స్, జనవరి 19 (శ్రీచక్ర) :**

కేంద్ర ఆర్థిక మంత్రి నిమ్మల సీతారామన్ అంగన్వాడీ కార్యకర్తలకు వేతన పెంపుకు పార్లమెంటులో చేసిన సిఫారుస్సులు అమలు చేయాలని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపకులు ఎం. శ్రీహర్ష డిమాండ్ చేశారు. శుక్రవారం కర్నూలులోని ధర్నా చౌక్ వద్ద గత 39 రోజులుగా జరుగుతున్న అంగన్వాడీల రిలే దీక్షలకు కెపిఎస్ తరపున ఆయన మద్దతు ప్రకటించి వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా శ్రీహర్ష మాట్లాడుతూ 1975లో పిల్లలకు, గర్భిణీలకు పౌష్టికహార లోపం లేకుండా వారికి కావాల్సిన పోషణను అందించేందుకు ఐసిడిఎస్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలను ప్రారంభించిందని అన్నారు. ప్రస్తుతం దేశంలో 14 లక్షల అంగన్వాడీలు, మినీ అంగన్వాడీ కేంద్రాలు ఉండగా మన రాష్ట్రంలో 50 వేల అంగన్వాడీ కేంద్రాల్లో 1.1 లక్షల మంది అంగన్వాడీ కార్యకర్తలు తమ అమూల్యమైన సేవలను అందిస్తున్నారన్న అనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. అంగన్వాడీలు సమాజంలో పిల్లలకు, గర్భిణీలకు చేస్తున్న సేవా చాలా గొప్పది అయితే వారికి వేతన పెంపు న్యాయమైనదే కానీ ప్రభుత్వం మాత్రం వారిపై చిన్న చూపు చూడడం తాగదన్నారు. వారు చేస్తున్న పనికి తీసుకునే రూ.11 వేల వేతనాన్ని పెంపు చేయడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించి ఇతర ప్రయోజనాలు కల్పించాలని చేస్తున్న డిమాండ్ పట్ల ప్రభుత్వం పరిష్కరించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర ఆర్థిక మంత్రి నిమ్మల సీతారామన్ అంగన్వాడీ కార్యకర్తలకు ప్రస్తుతం ఇస్తున్న వేతనం బదులుగా రూ. 20 వేతన పెంపుకు పార్లమెంటులో చేసిన సిఫారుస్సులు మన రాష్ట్ర ప్రభుత్వం పరిగణిలోకి తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. తమ డిమాండ్ల సాధన కోసం అంగన్వాడీ కార్యకర్తలు దీక్షలు చేస్తుంటే ప్రభుత్వం వారిపై ఎస్మా చట్టంను ప్రయోగిస్తామనడం విడ్డురంగా ఉందన్నారు. అలాగే ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడీ కార్యకర్తలు చేస్తున్న సేవా వల్ల వైద్యులు అవసరం లేకుండా వారు ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతుందన్నారు. అంగన్వాడీల దీక్షలకు కర్నూలు ప్రగతి సమితి తరపున పూర్తి మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ నాయకురాలు నిర్మల, కెపిఎస్ ప్రతినిధులు హరినాథ్, ప్రేమ్, రామాంజనేయులు, నరేష్, సాయి, కమ్యూనిస్ట్ పార్టీ నేతలు రాములు, రఫీక్, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామాజిక సమతా సంకల్ప సభకు పెద్ద ఎత్తున కదిలిన ప్రొద్దుటూరు దళిత నాయకులు

- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి




**ప్రొద్దుటూరు, జనవరి 19 (శ్రీచక్ర) :**

సామాజిక న్యాయం, విప్లవానికి నాంది పలికింది వైసీపీ ప్రభుత్వమే అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. సామాజిక సమతా సంకల్ప సభ పేరుతో సీఎం జగన్ మోహన్ రెడ్డి విజయవాడలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ సభకు ప్రొద్దుటూరు పట్టణం నుండి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు, ప్రజలు శుక్రవారం ఉదయం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టి, వందల కోట్ల రూపాయల వ్యయంతో 19 ఎకరాల విస్తీర్ణంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల సామాజిక న్యాయ మహా శిల్పం విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం నందు ఆవిష్కరించనున్న నేపథ్యంలో, ప్రొద్దుటూరు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నేతృత్వంలో దాదాపు 400 మంది ఉదయం 6 గంటల ప్రాంతంలో రాజన్న భోజనశాల వద్ద నుండి ఐదు బస్సులలో బయలుదేరి విజయవాడకు చేరుకోనున్నామని వివరించారు. వైసీపీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు వారి వారి వాహనాలలో సభాస్థలికి చేరనున్నారని తెలిపారు. సామాజిక న్యాయం, విప్లవానికి నాంది పలికింది తమ వైసీపీ ప్రభుత్వమేనని ఇందులో భాగంగానే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ముఖ్యమంత్రి జగన్ ఆవిష్కరించనున్నారని, నియోజకవర్గం నుండి దళిత సంఘాల నాయకులు, దళిత సోదర సోదరీమణులు పెద్ద ఎత్తున కార్యక్రమానికి బయలుదేరుతున్నామని ఆయన తెలిపారు.

## నిరుద్యోగ భృతి హామీ విస్మరణ

**అనంతపురం, జనవరి19(శ్రీచక్ర) :**

ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగం కల్పించడం లేదా నిరుద్యోగ భృతి ఇవ్వడం అన్న హామీని అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి జగదీశ్వర్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న నిరుద్యోగులందరికీ రాష్ట్రప్రభుత్వం నిరుద్యోగ భృతిని కల్పించి చిత్తశుద్ధిని చాటుకోవాలని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకోబోయే ఈ నిర్ణయం నిరుద్యోగు లకు ఒక తీపి కబురు కావాలన్నారు. నిరుద్యోగ భృతి ముఖ్యంగా ఉద్యోగాలు రాని వారికే చెందాలన్నారు. కావున దీనికొరకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక వెబ్ సైట్‌ను రూపొందించి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తే మంచిదన్నారు. నిరుద్యోగుల వివరాలను సేకరించడంలో భాగంగా దారిద్య్రరేఖకు దిగువన ఉన్న విద్యార్థుల వివరాల సేకరణకుగాను తెల్ల రేషన్ కార్డును ప్రాతిపదికగా తీసుకున్నట్లయితే నిజమైన నిరుద్యోగులు ఎక్కువశాతం బయటపడతారు. అదే విధంగా నిరుద్యోగుల్లో కొందరికి తెల్ల రేషన్ కార్డు లేదు. వీరినీ దృష్టిలో ఉంచుకుని ఇటువంటి వారి వివరాల కొరకు కుటుంబ సంవత్సర ఆదాయాన్ని పరిగణలోకి తీసుకొని, తద్వారా నిజమైన నిరుద్యోగులను ఎంపిక చేసి, వారికే నిరుద్యోగభృతి అందచేయాల న్నారు. ఉద్యోగాల భర్తీ ఎలాగూ చేయడం లేదని కనీసం నిరుద్యోగ భృతి అయినా ఇవ్వాలన్నారు.

## ఉపాధి పెండింగ్ వేతనాలు మంజూరు చేయాలి

**పెద్దకడబూరు, జనవరి 19 (శ్రీచక్ర) :**



ఉపాధి కూలీలకు పెండింగ్ వేతనాలు మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దకడబూరు మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలోని సచివాలయం నందు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కుమ్మరి చంద్ర, ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు జాఫర్ పటేల్ మాట్లాడుతూ గత 10 వారాల నుంచి ఉపాధి కూలీలకు వేతనాలు అందక పోవడంతో కుటుంబాలు గడవడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు అప్పుడు వస్తాయి, ఇప్పుడు వస్తాయి అని కూలీలు వేతనాల కోసం ఎదురు చూస్తున్నారని, కాని ఇంతవరకు ఖాతాలకు జమ కాలేదని విమర్శించారు. తక్షణమే ఉపాధి కూలీలకు వేతనాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జాబు కార్డు ఉన్న ప్రతి కూలీకి కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించి,దినసరి వేతనం 600 రూపాయలు చెల్లించాలన్నారు. గ్రామాల్లో పనులు లేక పోవడంతో కూలీలు హైదరాబాద్, గుంటూరు నగరాలకు వలసలు వెళుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వలసలు నివారించడానికి గ్రామాల్లో ఉపాధి పనులు కల్పించాలని లేనిపక్షంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భీమన్న, దూద పీరా, ఉసేని, రాముడు, శాంతి తదితరులు పాల్గొన్నారు.

## యోగి వేమన జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

**కర్నూలు, జనవరి 19(శ్రీచక్ర) :**



ప్రజా కవి, శివ యోగి, మహామాన్యుడు యోగి వేమన జయంతి ని రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించి అధికారికంగా నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షులు పల్లె శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు. జనవరి 19 శ్రీ యోగి వేమన జయంతినీ పురస్కరించుకొని స్థానిక కర్నూల్ నగరంలోని వారధి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్ర ప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డి హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ శ్రీ యోగి వేమన జయంతి ని అధికారికంగా నిర్వహించాలని గత కోన్ని సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించిన పట్టించుకోవడంలేదని, పొరుగు రాష్ట్రం కర్ణాటకలో యోగి వేమన జయంతి ని జనవరి 19 నాడు సెలవు దినంగా ప్రకటించారని గుర్తు చేశారు. అనంతపురం జిల్లాలో ఉన్న శ్రీ యోగి వేమన సమాధి కి నిధులు కేటాయించి అభివృద్ధి పరిచి ఆధ్యాత్మిక పర్యాటక క్షేత్రంగా రూపొందించాలని కోరారు.డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి హయాంలో మాత్రమే శ్రీ యోగి వేమన సమాధి మందిరానికి నిధులు కేటాయించారని అప్పటినుంచి ఇప్పటివరకు నిధులు కేటాయించక శిథిలావస్థలో ఉందని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని నిధులు కేటాయించి శ్రీ యోగి వేమన సమాధి మందిరాన్ని ఆధునీకరించి ప్రజలందరూ సందర్శించేలా కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ జయంతి కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ టి.ప్రతాపరెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు సురవరం గీతా మాధురి రెడ్డి, కర్నూలు నగర అధ్యక్షులు ఇన్నెం రజనీకాంత్ రెడ్డి, నాయకురాలు రేవతి రెడ్డి,రాదా రెడ్డి, నాయకులు సిద్దం రాజా రెడ్డి, బైరెడ్డి రమేష్ రెడ్డి, కత్తి రాజశేఖర రెడ్డి,కోట్ల తిమ్మారెడ్డి, ఇల్లూరి శేఖర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## యోగి వేమన గొప్ప సంఘ సంస్కర్త

- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన



**కర్నూలు, జనవరి 19(శ్రీచక్ర) :**

తెలుగు సమాజాన్ని చైతన్య పరిచిన యోగి వేమన గొప్ప సంఘ సంస్కర్త, దార్శనికులని ఆయన చెప్పిన సన్మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో యోగివేమన జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన యోగివేమన చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో అత్యంత సులభంగా తేలికైన పదజాలంతో రచించిన వేమన పద్యాలు అన్ని తరాల ప్రజలు అంగీకరించడం ఆయన రచనల యొక్క గొప్పతనం అని కలెక్టర్ పేర్కొన్నారు. యోగివేమన ప్రజాకవి అని, పామరులు , పండితులను అలరించిన ఆయన కవిత్వం ఎంతో గొప్పదన్నారు. వేమన విగ్రహారాధనకు, కులాలకు, మతాలకు అతీతమని అయన అన్ని వర్గాలకు చెందిన వ్యక్తి అని అన్నారు. సమాజంలో ఉన్న దురాచారాలపై ఆనాడే తన పద్యాలతో ధైర్యంగా ఎదిరించాడని, కొన్ని మానవత్వంతో కూడిన రచనలు ఉన్నాయని అటువంటి గొప్ప కవి గురించి ఈరోజు స్మరించుకోవడం శుభ పరిణామం అని అన్నారు. ఆయన పద్యాలతో జీవిత సత్యాలను ప్రజలకు తెలియజేశారని, తెలుగు భాష గొప్పదనాన్ని ప్రపంచానికి చాటిచెప్పారని తెలిపారు. అన్ని రకాల సమాజ పరిస్థితులకు అద్దం పట్టేలా వేమన పద్య రచనలు సాగాయని, ఇలాంటి కవి ఉండటం తెలుగు ప్రజలకు గౌరవప్రదమని తెలిపారు. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోడానికి వేమన పద్యాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఓ హిమప్రభాకర్ రాజు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంకు మంచి బుద్ధి ప్రసాదించాలని అంబేద్కర్‌కు వినతి



**పెద్దకడబూరు, జనవరి 19 (శ్రీచక్ర) :**

అంగన్వాడీల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించేలా ముఖ్యమంత్రి జగన్ కు మంచి బుద్ధి ప్రసాదించాలని శుక్రవారం పెద్దకడబూరులోని అంగన్వాడీలు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఎన్నికల ముందు అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. చాలీ చాలని వేతనాలతో కుటుంబ జీవనం భారమవుతుందని అంగన్వాడీలు ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. న్యాయ పరమైన డిమాండ్లను నెరవేర్చాలని 36 రోజులుగా అంగన్వాడీలు రోడ్డెక్కి వివిధ రూపాలలో ఆందోళన చేస్తున్నా వైసీపీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలు పరిష్కరించేంత వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## చంద్రబాబు పర్యటనకు సంబంధించి రివ్వూ మీటింగ్‌లో పాల్గొన్న ఉలిగయ్య



**కౌతాళం, జనవరి 19 (శ్రీచక్ర) :**

ఈనెల 25వ తేదిన కర్నూల్ జిల్లా పత్తికొండ గ్రామానికి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు విచ్చేయున్న సందర్భంగా ఈరోజు రివ్యూ సదస్సులో ఈరోజు పాల్గొని జిల్లా నాయకులు ఆదేశాల మేరకు రా కదలిరా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తగు సూచనలు సభ స్థలాన్ని పరిశీలించడం జరిగినది.ఈ కార్యక్రమములో తెదేపా నాయకులు జిల్లా అధ్యక్షులు, ఇన్చార్జిలు మరియు సీనియర్ నాయకులు ముత్తు రెడ్డి మరియు రామిరెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, మరియు తెలుగు యువత సురేష్ నాయుడు,రామక్రిష్ణ సీనియర్ నాయకులు హోల్వి సిద్దప్ప,రమాలింగన్న, లక్కే గోవిందు మొదలగు తెదేపా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

email: sreechakratelugu@gmail.com
శ్రీచక్ర


# ముగిసిన సమాజ్ వాదీ పార్టీ రెండు రోజుల సమావేశాలు

**ఒంగోలు, జనవరి19 (శ్రీచక్ర) :**



వివిధ జిల్లాల నుండి వచ్చిన నాయకులు,మహిళా నేతలతో నిండుగా కనబడినది ఆంధ్రప్రదేశ్ సమాజ్ వాదీ పార్టీ రాష్ట్ర ఆఫీస్... వివిధ జిల్లాల నుండి వచ్చిన నాయకులతో ఈ రెండు రోజులు పార్టీ ఏవిధంగా రాబోవు అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధంకావాలో...పార్టీవిధానాలను ప్రజల్లోకి ఏవిధంగా తీసుకొని వెళ్లాలో పార్టీని ప్రజలకు ఏం విధంగా చేరువ చేయాలో మ్యానిఫెస్టోలో వివరించి... అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేఅభ్యర్థుల వివరాలు, పోటీ చేసే అభ్యర్థులకు బి.ఫోరంకు సంబంధించిన ఎలా చేసుకోవాలో వివరించారు పార్టీ జాతీయ నాయకులు బొట్టా మధు సూచనలు మేరకు అభ్యర్థులకు వివరించారు ఆంధ్రప్రదేశ్ లిసమాజ్ వాదీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పాశం వెంకటేశ్వర్లు వివిధ జిల్లాల నుండి వచ్చిన మహిళా నాయకులు మాట్లాడుతూ ఒక నేషనల్ పార్టీ తరపున పోటీ చేయడమంటే మాకు సంతోషంగా ఉందని సమాజ్ వాదీ పార్టీ రాష్ట్రంలో మహిళలు రాజకీయాలలోనికి వచ్చి పోటీ చేయడానికి పార్టీ నుండి మంచి ప్రోత్సాహం లభిస్తుందని, పార్టీ లో మేము కొత్తగా అసెంబ్లీ ఎన్నికల్లో ఒక నేషనల్ పార్టీ తరపున పోటీ చేయడమంటే...ఊహించుకుంటే మాకు ఎంతో సంతోషంగా ఉందని తాము ఆనందం వ్యక్తం చేశారు మహిళలు.. సమాజ్ వాదీ పార్టీ మహిళలకు పెద్దపీట వేస్తుందని కొనియాడారు మహిళా నాయకురాలళ్లు..చిత్తూరు,కడప, కర్నూలు, అనంతపురం, నెల్లూరు, వైజాగ్, ఏలూరు, రాజమండ్రి, కాకినాడ, ఒంగోలు , కనిగిరి, కందుకూరు, ఒంగోలు, యర్రగొండపాలెం, శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి, పాడేరు,అరకు, విజయవాడ, నూజివీడు, పెనమలూరు,గన్నవరం, గుంటూరు... మొదలగు ప్రాంతాలనుండి వచ్చిన నాయకులతో సమావేశాలు నిర్వహించారు పార్టీ అధ్యక్షులు... ఈ సమావేశానికి దూర ప్రాంతాల నుంచి వచ్చి పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసిన పార్టీ నాయకులకు,మహిళానేతలకు ఆంధ్రప్రదేశ్ సమాజ్ వాదీ పార్టీ తరపున ధన్యవాదములు తెలుపడం జరిగినది..

# తెలుగు సాహిత్యంలో తరగని సంపద వేమన పద్యాలు

- ఘనంగా ప్రజాకవి వేమన జయంతి వేడుకలు
- కడప జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు

**కడప, జనవరి 19 (శ్రీచక్ర) :**



సామాన్యులకు సైతం అర్ధమయ్యేలా తెలుగు భాషను సరళంగా వర్ణించిన ప్రజాకవి యోగి వేమన అని, ఆయన కూర్చిన ఆటవెలది పద్యాలు.. తెలుగు సాహితీ రంగంలో తరగని సంపద అని కడప జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు అభివర్ణించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో "యోగి వేమన జయంతి వేడుకలు జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ... ఆటవెలది పద్యాల రూపంలో సామాన్య ప్రజానీకానికి అర్థమయ్యే వాడుక భాషలో అద్భుతమైన కవిత్వాన్ని అందించిన ఘనత యోగివేమన సాహితీ ప్రత్యేకత అన్నారు. సామాజిక రుగ్మతలపై, సమాజ సంస్కరణకు కృషి చేసిన గొప్ప దార్శినికుడు వేమన అన్నారు. తెలుగు సాహిత్య, సామాజిక చరిత్రలో తనదైన ముద్ర వేసి.. అరుదైన స్థానాన్ని పొందిన మహనీయుడని కొనియాడారు. భాషను, భావాన్ని ప్రజలకు చేరువ చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. వేమన ప్రతి రంగాన్ని నిశితంగా పరిశీలించి నాటి సమాజంలో జరిగే అక్రమాలపై తనదైన శైలిలో నిర్భయంగా నిజాయితీగా వర్ణించారన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత జీవితంలో కుటుంబంతో సంతోషంగా ఉంటే ఉద్యోగ విషయాల్లో కూడా సంతోషంగా పనిచేయగలుగుతామని పేర్కొన్నారు. వేమన ఆవిష్కరించిన నైతిక విలువలను పెంపొందించే కావ్యాలను.. యువత ఆదర్శంగా తీసుకొని నవ సమాజ సంస్కరణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పేర్కొన్నారు. అంతకుముందు యోగి వేమన చిత్ర పటానికి.. జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు.. పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో గంగాధర్ గౌడ్, కలెక్టరేట్ ఏవో విజయ్ కుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు నుండి పెద్ద సంఖ్యలో రా కదలిరా సభకు తరలిన ప్రజలు

- సిఎం సురేష్ నాయుడు ఆధ్వర్యంలో భారీగా కదం తొక్కిన తెలుగు తమ్ముళ్ళు
- నలుగురు నేతల నుండి భారీ జన సమీకరణ



**ప్రొద్దుటూరు, జనవరి 19 (శ్రీచక్ర) :**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 25 పార్లమెంట్ కేంద్రాలలో నిర్వహిస్తున్న రా కదలి రా సభ ను శుక్రవారం కమలాపురం నియోజకవర్గ కేంద్రంలో నిర్వహిస్తున్న నేపథ్యంలో ప్రొద్దుటూరు నుండి పెద్ద సంఖ్యలో తెలుగు తమ్ముళ్ళు, నందమూరి అభిమానులు, జన సైనికులు పెద్ద సంఖ్యలో తరలివెళ్ళారు. ప్రొద్దుటూరు నియోజకవర్గం నుండి నలుగురు నాయకులు భారీగా జన సమీకరణ చేశారు. సురేష్ నాయుడు ఆధ్వర్యంలో భారీ జన సమీకరణ కమలాపురం నియోజకవర్గ కేంద్రంలో జరుగుతున్న తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు రా కదలి రా సభకు భారీగా జన సమీకరణ చేశారు. దాదాపు 10,000 మందిని 50 బస్సులు, 300 కార్లు, 1500 ద్విచక్ర వాహనాలు, 50 ట్రాక్టర్లు, 10 మినీ లారీలలో సభా ప్రాంగణానికి తరలించారు. ఈ సందర్భంగా ఆయన వీరందరికి పోట్లదుర్తి లో భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సురేష్ నాయుడు మాట్లాడుతూ వైసీపీ పతనం ప్రొద్దుటూరు నుండే మొదలైందనడానికి చంద్రబాబు సభకు ఈ అనూహ్య స్పందనే నిదర్శనమన్నారు. నల్లబోతుల నాగరాజు ఆధ్వర్యంలో 1000 మంది తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు ఆధ్వర్యంలో ఈ సభకు 1000 మంది పలు వాహనాలలో తరలివెళ్ళారు. కాగా వీరితో పాటు మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరద రాజుల రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 7000 మంది తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సభకు తరలివెళ్ళారు. స్థానిక శ్రీదేవి ఫంక్షన్ హాల్ నందు ఆయన వీరందరికి భోజన సదుపాయం ఏర్పాటు చేసి అక్కడ నుండి సభకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దౌర్భాగ్య పాలన సాగిస్తున్న వైసీపీ కి చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. కమలాపురం సభలో చంద్రబాబు ను కలిసిన వరద రాజుల రెడ్డి, ఆయన తనయుడు నంద్యాల కొండారెడ్డి పుష్పగుచ్ఛం, దుశ్శాల్వతో సన్మానించారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ ప్రొద్దుటూరు నియోజకవర్గ ఇంచార్జ్ జి. వి. ప్రవీణ్ కుమార్ రెడ్డి నివాసం నుండి కూడా దాదాపు 8000 శ్రేణులతో ఆయన సభా ప్రాంగణానికి వెళ్లారు. వీరందరికి ఆయన నివాసంలోనే భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు టిడిపి కే మద్దతు ఇస్తారని, ఈ సభకు వచ్చిన స్పందనే కారణమన్నారు. అదే విధంగా కడప పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి ఇంటి వద్ద కూడా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా గుమిగూడారు. వీరందరికి భోజన వసతి ఏర్పాటు చేసిన లింగారెడ్డి వారిని పలు వాహనాలలో సభాస్థలికి చేర్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమే అని వివరించారు.



# అరియర్ల చెల్లింపులో అలసత్వం వీడాలి

- ఐఆర్ 30 శాతం ప్రకటించాలి : యుటిఎఫ్ డిమాండ్




**కడప సిటీ, జనవరి 19 (శ్రీచక్ర) :**

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు బాకీపడ్డ ఆర్థిక బకాయిల చెల్లింపులో అలసత్వం వీడాలని, అలాగే ఐ ర్ 30% పి ఆర్‌సి విధి, విధానాలు పాత పెన్షన్ విధానం ప్రకటించాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రాజా జిల్లా ప్రధాన కార్యదర్శి పాళెం మహేష్ బాబు డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు యుటిఎఫ్ కడప జిల్లా శాఖ ఆధ్వర్యంలో, మహావీర్ సర్కిల్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు 'చెవిలో పువ్వులతో" ర్యాలీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేతగా పాదయాత్ర సమయంలో ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక బకాయిలు సకాలంలో చెల్లిస్తానని,మెరుగైన పిఆర్సి ప్రకటిస్తానని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తానని, ఉద్యోగ ఉపాధ్యాయులు అడిగేవన్ని న్యాయబద్ధమైన సమస్యలేనని, దేవుడి దయవల్ల మనందరి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే సమస్యలన్నీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చి ఉన్నారు. ఆయన అధికారం చేపట్టి నాలుగున్నర ఏళ్లు పూర్తయి,మరల ఎన్నికలు సమీపిస్తున్నా,ఒక్క సమస్యను కూడా పరిష్కరించకుండా చెవిలో పూలు పెట్టారని, అందుకోసం ఈరోజు మా చెవిలో పూలు పెట్టుకుని నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగంపై సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని ఉపాధ్యాయుల పట్ల వివక్ష చూపిస్తూఉంది.వారికి న్యాయబద్ధంగా రావలసిన ఆర్థిక బకాయిలను అందించకుండాఈ ప్రభుత్వం కక్షపూరితంగా వేధింపు ధోరణితో ముందుకు వెళ్లడం మంచిది కాదన్నారు. వృద్ధాప్యంలో అవసరాలకు ఉపయోగపడుతుందని పొదుపులో దాచుకున్న జీవిత బీమా సొమ్ము, సరెండర్ లీవ్ బిల్లులు, మెడికల్ రియంబర్స్మెంట్, డిఏ,పిఆర్సి అరియర్స్ చెల్లించకుండా కాలయాపన చేయడం తగదన్నారు. వృద్ధాప్యంలో భరోసాను కల్పించే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తానన్న ముఖ్యమంత్రి మాట తప్పి మడమతిప్పి జిపిఎస్ అనే మరో దుర్మార్గపూరిత పెన్షన్ విధానాన్ని, తీసుకురావడం భావ్యం కాదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పాత పెన్షన్ విధానం పునరుద్ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యారంగంలో అనేక నూతన కార్యక్రమాలను అమలు పరుస్తున్నట్లుగా, పాఠశాలలకు అందమైన రంగులద్ది, దేశానికే తలమానికంగా ప్రభుత్వ విద్యారంగాన్ని తీర్చి దిద్దుతున్నట్లుగా గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం ప్రాథమిక విద్యారంగాన్ని మాత్రం కూకటి వేళ్ళతో పెకలించే విధంగా జీవో 117ను విడుదల చేయడం ఎంతవరకు సబబో తెలపాలన్నారు. పాఠశాలల విలీనం వల్ల వేల ఉపాధ్యాయ పోస్టులన్నీ కనుమరుగై గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక పాఠశాల వ్యవస్థ పూర్తిగా చిన్నాభిన్నమైందని, ప్రాథమిక పాఠశాలలన్నీ ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారి నాణ్యమైన విద్య కరువైపోతుందని తెలిపారు. ప్రతి పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులైన ఈ ప్రభుత్వం ప్రతి పాఠశాలను ఏకోపాధ్యాయ పాఠశాల గా మార్చడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల ఆర్థికపరమైన సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని, సిపిఎస్, జిపిఎస్ కాకుండా పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు.లేని పక్షంలో 'ఓట్ ఫర్ ఓపిఎస్ పేరుతో' మా సమస్యలు ఎవరు పరిష్కరిస్తారో వారి వైపే ఉద్యోగ ఉపాధ్యాయులు ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రెజరర్ నరసింహారావు,జిల్లా కార్యదర్శులు ఎ.శ్రీనివాసులు,ఏజాస్ అహ్మద్,ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్, సిపిఎస్ కో-కన్వీనర్ అయ్యవారు రెడ్డి, నాయకులు శ్రీనివాసరెడ్డి, గాజులపల్లె గోపీనాథ్, పోతురాజు చంద్రశేఖర్, శివశంకర్,సమీర్ భాష, బత్తుల చంద్రశేఖర్,కిరణ్ కుమార్,మురళీధర్ రాజు, హమీద్,సూర్య కుమార్, మజ్జారి చెన్నకేశవులు, జానకిరామ్, సుబ్బారెడ్డి, మల్లికార్జున, ఓబులేసు శివకుమార్ రాజు, స్వతంత్ర బాబు,సి శ్రీనివాసులు, దేవ దత్తం, ఎస్సీ ఎస్టీ రాష్ట్ర అధ్యక్షులు మేకల శివార్జున జిల్లా ప్రధాన కార్యదర్శి గంగరాజు జిల్లా కార్యదర్శి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల వేతనాలు పెంచమంటే షోకాజు నోటీసులా

- 39వ రోజు నిరసన సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం



**కడప సిటీ, జనవరి 19 (శ్రీచక్ర) :**

అంగన్వాడీల ఆందోళన శిబిరం నుండి కలెక్టరేట్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ గా నినాదాలు చేస్తూ తమ కనీస వేతనం పెంపుదల చేయాలని, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం గ్రాట్యుటీని చెల్లించాలని, యూనియన్ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి మనోహర్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ నాగ సుబ్బారెడ్డి మాట్లాడుతూ 39 రోజులుగా సమ్మె చేస్తున్నటువంటి అంగన్వాడీ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోగా, మరింత జఠిలం చేసేలాగా రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ఉందని,వెంటనే వాళ్ళ సమస్యలను పరిష్కరించాలని కోరారు. రాష్ట్రంలో అంగన్వాడీ యూనియన్ల రాష్ట్ర నాయకత్వాలు నిరవధిక దీక్షకు సైతం కూర్చొని ఉన్నారని, వారి ఆరోగ్యాలు దృష్టిలో పెట్టుకొని వారి యొక్కన్యాయమైన డిమాండ్లు పరిష్కరించి సమ్మెను పరిష్కరించవలసిందిగా కోరారు. గ్రామాలలో తల్లి, బిడ్డల ఆరోగ్యం కోసం ఎంతో కష్టపడి సేవలందిస్తున్న అంగన్వాడీలకు జగన్మోహన్ రెడ్డి గారు ఈ రకంగా వీదుల్లోకి నెట్టడం సరికాదని, మేము చేసే సేవలు ఇంకెవరైనా చేయగలరా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నిం చారు. అనేక డిపార్ట్మెంట్లు అంగన్వాడీ సెంటర్లు నడపాలని ప్రయత్నం చేసినా.. ఎవరు చేయలేకపోతున్నారని, దీనిని బట్టి మా సేవలు ఎంత ప్రయోజనకరమైనవో తెలుసుకోవాలని ప్రభుత్వ యంత్రాంగానికి సూచించారు.తమకు వేతనాలు పెంచమంటే నోటీసులు ఇస్తారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి చంద్రారెడ్డి,పి వెంకటసుబ్బయ్య, ఏఐటీయూసీ జిల్లా నాయకులు బాదుల్లా, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి డి.ఎం. ఓబులేసు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు వసుంధర, పోలమ్మ సిఐటియు నాయకులు పవన్,గిరి,రమణ తదితరులు పాల్గొన్నారు.

# రామాలయ నిర్మాణం విధి నిర్ణయం

- అందుకు మోడీని ఎంచుకున్న రాముడు
- అయోధ్య రథయాత్ర తన సంకల్ప బలం
- రాష్ట్రధర్మ వ్యాసంలో అద్వానీ వెల్లడి

**న్యూఢిల్లీ,జనవరి19(శ్రీచక్ర) :**

అయోధ్యలో భవ్య రామాలయం నిర్మాణం జరగాలనేది విధి నిర్ణయమని, అందుకు అది ప్రధాని మోడీని ఎంచుకున్నదని బిజెపి సీనియర్ నేత, మాజీ ఉప ప్రధాని ఎల్‌కె ఆద్వానీ పేర్కొన్నారు. వచ్చే వారం ప్రచురితం కానున్న 'రాష్ట్రధర్మ ' ప్రత్యేక ఎడిషన్‌లో రాసిన ఓ ఆర్టికల్‌లో ఆయన ఈ అభిప్రాయం వ్యక్తం చేశారు. ' రామమందిర్ నిర్మాణ్, ఏక్ దివ్య స్వప్న కీ పూర్తి' పేరుతో రాసిన ఆ వ్యాసంలో అద్వానీ 33 ఏళ్ల క్రితం అయోధ్యలో రామమందిర నిర్మాణం కోసం తాను చేపట్టిన రథయాత్రను గుర్తు చేసుకున్నారు. అయోధ్య ఉద్యమం తన రాజకీయ జీవితంలో అత్యంత నిర్ణయాత్మకమైన, పూర్తిగా మార్చివేసిన సంఘటన అని తాను నమ్ముతానని , అది భారత దేశాన్ని తిరిగి కనుగొనడానికి, ఆ ప్రక్రియలో తనను మళ్లీ అర్థం చేసుకోవడానికి తోడ్పడిందని ఆయన పేర్కొన్నారు. రామమందిర ఉద్యమంలో అగ్రభాగాన ఉన్న అద్వానీ ఈ సందర్భంగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయిని గుర్తు చేసుకుంటూ, అయోధ్య రామాలయ ప్రాణప్రతిష్ఠ సమయంలో ఆయన లేని లోటు తనను బాధిస్తోందన్నారు.' ఈ రోజు రథయాత్ర 33 ఏళ్లు పూర్తి చేసుకుంది. 1990 సెప్టెంబర్ 25వ తేదీ ఉదయం మేము ఈ యాత్రను ప్రారంభించినప్పుడు భగవాన్ రాముడిపై నమ్మకంతో తాము ప్రారంభించిన ఈ యాత్ర ఒక ఉద్యమంగా మారుతుందని మేము ఊహించలేదు' అని అద్వానీ ఆ వ్యాసంలో పేర్కొన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ యాత్ర పొడవునా తనతో ఉన్న విషయాన్ని అద్వానీ గుర్తు చేశారు. 'ఆ సమయంలో ఆయన అంత ఫేమస్ కాదు. అయితే ఆ సమయంలో శ్రీరాముడు తన ఆలయాన్ని నిర్మించడానికి ఈ భక్తుడి( మోడీ)ని ఎంచుకున్నారు' అని ఆయన పేర్కొన్నారు. 'అయోధ్యలో భవ్య రామమందిరం నిర్మాణం అవుతుందని ఆ సమయంలో నాకు అనిపించింది. అది ఇప్పుడు మరి కొన్ని రోజుల్లోనే నెరవేరబోతోంది' అని అద్వానీ పేర్కొన్నారు.

## ఏఎస్ పేట తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు

- లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికిన వీఆర్వో

**అనుసముద్రంపేట. జనవరి 19 (శ్రీచక్ర) :**



మండలంలోని పెద్దబ్బీపురం గ్రామ పంచాయతీకి చెందిన రెవెన్యూ అధికారి విఆర్ఓ 20వేల రూపాయల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టు బడ్డ వైనమిది వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని పెద్దబ్బైపురం గ్రామానికి చెందిన ఓ రైతు తమ పెద్దల కాడ నుంచి వచ్చిన ఆస్తి రెండు ఎకరాల పొలాన్ని అడంగల్‌లో పేరు నమోదు చేసేందుకు రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగి పెరిగిన ప్రయోజనం లేకపోవడం తో ఆ రైతు విఆర్ఓని గట్టిగా నిల దీయడం జరిగిందని స్థానికులు తెలి పారు. ఈ పని చేసేందుకు రెవెన్యూ విఆర్ఓ 20వేల రూపాయలు లంచం ఇస్తే మీ పని పూర్తి చేస్తారని రైతుకు తెలిపారు. అధికారులను ఏమీ చేయలేని నిస్సహాయుడైన రైతు తన ఆస్తి తనకి ఇచ్చేందుకు లంచం అడుగుతారని గ్రహించిన ఆయన ఏసిబి అధికారులకు సమాచారం తెలిపారు. దీంతో రంగంలోకి దిగిన ఏసిబి అధికారులు 20 వేల రూపాయలు నగదు రైతుకి ఇచ్చి పంపించడం జరిగింది. వెంటనే వీఆర్వోకి ఇవ్వడంతో వీఆర్వో తీసుకోవడం జరిగింది. రైతు వెంట ఉన్న ఎసిబి అధికారులు వీఆర్వోని పట్టుకొని కేసు నమోదు చేసి పోలీసులకు అప్పగించినట్లు. స్థానికులు తెలిపారు. ఈ నగదుకు సంబంధించి వివరాలు కూడా ఇంకా తెలియాల్సి ఉందని స్థానికులంతా కోరుకున్నారు. ఆ 20 వేల రూపాయలు ఎవరెవరికి పంపిణీ చేసేం దుకు వీఆర్వో తీసుకునేది లెక్క చెప్పాల్సి ఉందని స్థానికులు కోరుతున్నారు.

## 22న బ్యాంక్‌లకు హాఫ్‌డే లీవ్

- స్టాక్ మార్కెట్లు మధ్యాహ్నం ఓపెన్

**ముంబై, జనవరి19(శ్రీచక్ర) :**

అయోధ్యలో రామ మందిర్ ప్రాణప్రతిష్ట కార్యక్రమం జనవరి 22న జరగనుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే అయోధ్యలోని బ్యాంకులు ఆ రోజున హాఫ్ డే మాత్రమే పనిచేస్తాయని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించింది. దీంతోపాటు కేంద్ర ప్రభుత్వ సంస్థలు దేశవ్యాప్తంగా ఆ రోజున మధ్యాహ్నం 2.30 గంటల వరకు మాత్రమే పనిచేస్తాయని ప్రకటించారు. ఈ క్రమంలోనే తాజాగా ప్రాణప్రతిష్ట కార్యక్రమం రోజున స్టాక్ మార్కెట్ సమయాల్లో కూడా మార్పులు చేస్తున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. జనవరి 22న కరెన్సీ మార్కెట్లు ఉదయం 9 గంటలకు బదులు మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతాయని రిజర్వ్ బ్యాంక్ తెలిపింది. జనవరి 22న ప్రభుత్వం సగం రోజుల సెలవు ప్రకటించడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఈ మార్పు ఫారెక్స్, బాండ్ మార్కెట్‌కు కూడా వర్తిస్తుందని స్పష్టం చేసింది. ఈ మేరకు సర్క్యులర్ జారీ చేస్తూ ఆర్బీఐ వెల్లడించింది. జనవరి 22, 2024న అయోధ్యలో రాంలాలా ప్రాణ్ ప్రతిష్ఠా వేడుకను భారతదేశం(శిఠజీసజీబి) అంతటా ఘనంగా జరుపుకునేందుకు ఇప్పటికే ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ వేడుకలో ఉద్యోగులు పాల్గొనేందుకు వీలుగా భారతదేశం అంతటా అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, కేంద్ర సంస్థలు, కేంద్ర పారిశ్రామిక సంస్థలు జనవరి 22, 2024 మధ్యాహ్నం 2:30 గంటల వరకు మూసివేయాలని నిర్ణయించారు.

## సామాజిక సమతా సంకల్ప యాత్ర బస్సులను పచ్చ జండా ఊపి ప్రారంభించిన మేకపాటి రాజగోపాల్ రెడ్డి



**జలదంకి, జనవరి 19 (శ్రీచక్ర) :**

ఉదయగిరి నియోజకవర్గంకు సంబంధించిన సామాజిక సమతా సంకల్ప యాత్ర బస్సులను పచ్చజెండా ఊపి ఉదయగిరి వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు. శుక్రవారం కలిగిరి కొండాపురం ఉదయగిరి జలదంకి తదితర మండలాల నుంచి విజయవాడలో నూతనంగా నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ఆర్టీసీ బస్సులలో ప్రయాణమయ్యారు. జమ్మలపాలెం ఎస్వీఆర్ కళ్యాణ మండపం వద్ద కావలి- ఉదయగిరి రోడ్డుపై వైసిపి ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి అక్కడికి వెళ్తున్న వారి అందరితో మాట్లాడారు. జాగ్రత్తగా వెళ్లి రావాలంటూ పలు సూచనలను చేశారు. జాగ్రత్తగా తీసుకెళ్లి,తీసుకురండి అంటూ డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడారు. మార్గమధ్యంలో ఎక్కడ ఆగకుండా జాగ్రత్తగా విజయవాడకు చేరుకోవాలని, కార్యక్రమం అయిపోయిన వెంటనే తిరుగు ప్రయాణం కావాల్సిందిగా వారికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం నిర్మించి అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం రాష్ట్టమంతా పండుగ వాతావరణంలో మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కలిగిరి మండల వైసీపీ కన్వీనర్ కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, జడ్పిటిసి శివ లీలమ్మ, ఎంపీడీవో సింగయ్య,కేశవరం సర్పంచ్ రావి ప్రసాద్ నాయుడు, జమ్మలపాలెం సర్పంచ్ బుర్రి శ్రీవేణి,జిల్లా ప్రచార కార్యదర్శి ఇసుక మదన్మోహన్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, నాయకులు గుర్రం జగ్గయ్య నాయుడు, కాకాని మహదేవయ్య, వట్టికాల బాలయ్య, గుమ్మలంపాటి సుబ్బారావు,కళ్యాణ్, కోర్సపాటి రామిరెడ్డి, దేవరపల్లి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## పవన్ కళ్యాణ్‌లో కొణతాల భేటీ

- అభిమానుల ఒత్తిడితోనే కలిశానని వెల్లడి

**విశాఖపట్నం,జనవరి19(శ్రీచక్ర) :**

మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో హైదరాబాద్‌లోని తన నివాసంలో శుక్రవారం భేటీ అయ్యారు. ఈ సమావేశం ముగిసిన వెంటనే కొణతాల హైదరాబాద్ నుంచి విశాఖపట్నానికి బయలు దేరి వెళ్లారు. విశాఖ ఎయిర్ పోర్టులో ఆయనకు అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కొణతాల మాట్లాడుతూ... తన శ్రేయోభిలాషులు, అభిమానులు చాలా కాలం నుంచి రాజకీయాలలోకి మళ్లీ రమ్మని తీవ్ర ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. వారి సూచనల మేరకు హైదరాబాద్ వెళ్లి పవన్ కళ్యాణ్‌ని కలిశానని తెలిపారు. ఈ సమావేశంలో ఉత్తరాంధ్రకు సంబంధించి పలు రాజకీయ అంశాలపై చర్చించినట్లు చెప్పారు. అలాగే ఏపీలో ఉన్న అన్ని సమస్యలపై పవన్ కళ్యాణ్‌తో చర్చించానని కొణతాల అన్నారు. ఈ నెల 21వ తేదీన అనకాపల్లిలో తన అభిమానులతో సమావేశం అవుతున్నానని.. ఆ రోజే ఏ పార్టీలో చేరతానో స్పష్టం చేస్తానని అన్నారు. పార్టీలో చేరిన తర్వాత ఎమ్మెల్యేగా లేదా ఎంపీగా పోటీ చేయాలనే నిర్ణయాన్ని కూడా పవన్ కళ్యాణ్‌కు చెబుతానని కొణతాల రామకృష్ణ పేర్కొన్నారు.

## కడపలో అన్ని స్థానాలు గెలిచినా ఫలిత శూన్యం



- పులివెందులలో కూడా టీడీపీదే గెలుపు
- తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**ప్రొద్దుటూరు, జనవరి 19 (శ్రీచక్ర) :**

కడపలో అన్ని స్థానాలు గెలిచినా ఫలిత శూన్యమని, రానున్న ఎన్నికలలో పులివెందుల లో కూడా టిడిపి దే గెలుపని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విమర్శించారు. కడప జిల్లా లోని కమలాపురం నియోజకవర్గ కేంద్రంలో రా కదిలిరా సభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఒక్క రాజధాని కట్టలేని వ్యక్తి ఇప్పుడు జగన్ మూడు రాజధానులు కడతారా అని ప్రశ్నించారు. తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం ఏర్పాటు అవ్వగానే రాయలసీమను రతనాల సీమ చేస్తానని, రైతు రాజ్యం తెస్తామని వివరించారు. తన జీవితంలో చూడని స్పందనను ఇప్పుడు చూస్తున్నానని, కమలాపురం కాలు దువ్వుతోందని తెలిపారు. రాష్ట్రంలో ఉండే మహిళల భద్రత కోసం, రైతుల బాగు కోసం ఈ ప్రభుత్వం గద్దె దిగాలని పిలుపునిచ్చారు. కడపలో అన్ని సీట్లు గెలిపించినా ఏ ఒక్కరికి న్యాయం జరగలేదని, ఒక్క సాగునీటి ప్రాజెక్టు తేలేదని, కమలాపురం సాక్షిగా చెబుతున్నా, పులివెందుల లో కూడా టీడీపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పులివెందులలో ప్రజలు వైసీపీని నిలదీసే పరిస్థితి వచ్చిందని, సొంత జిల్లా లో కరువు వచ్చినా ఏ ఒక్క మండలాన్ని కరువు మండలంగా ప్రకటించారా అని ప్రశ్నించారు. అదే తాను ముఖ్యమంత్రి అయితే కేంద్రాన్ని ఒప్పించి నిధులు తెచ్చి కరువు రైతుల ను ఆదుకునే వాడినని తెలిపారు. హూ కిల్డ్ బాబాయ్, వివేకానంద రెడ్డి హత్యకేసులో మలుపులు మీద మలుపులు అని, వివేకానంద రెడ్డి ని దారుణంగా చంపారని, గుండె పోటుతో చనిపోయాడని అన్నారని, ఆ తర్వాత రక్తపు వాంతులు అన్నారని, పోస్టు మార్టం వద్దనుకున్నారని, ఆయన కూతురు పట్టుపడితే పోస్టుమార్టం చేశారని గుర్తు చేశారు. నాన్న లేడు, నేడు బాబాయ్ కుడా లేడని చెప్పి ఓట్లు కు వెళ్లారని, కానీ చిన్నాననే లెక్క చేయని వ్యక్తికి మనం ఓ లెక్క నా అన్నారు. వివేకా మృతి కి కారణం రెండవ పెళ్లి అన్నారని, తరువాత బెంగుళూరు భూమి పంచాయతీ అన్నారని, పోలీసులు రక్తపు మరకలు చూసి బట్టలు సిగ్గ పడుతున్నాయన్నారు. సీబీఐ పై నే కేసులు పెట్టారని, రేపు పోలీసులు పైనే కేసులు పెడతారు జాగ్రత్త అని తెలిపారు. రేపు మిమ్మల్ని, నన్ను చంపినా ఈ రాష్ట్రంలో దిక్కు లేదన్నారు. కడప గడ్డ మీద అడుగుతున్నా జగన్ సమాధానం చెప్పాలన్నారు. హంతకుడుకి ఓట్లు వేస్తారా అని అడిగారు. రా కదిలిరా చెప్పడానికి వచ్చానని, బాబాయ్ ని చంపిన వాడికి అధికారాం ఇస్తారా మళ్ళీ అని నిలదీశారు. ఈ ప్రభుత్వం పేదవాడిని పట్టించు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 40 లక్షల భవన నిర్మాణ కార్మికుల పొట్టకొట్టి ఇసుక దోచుకుంటున్నారని, నాసి రకం మద్యం ద్వారా ఆదాయం అంతా జగన్ కే పోతోందన్నారు. మందు బాబులను జగన్ మోసం చేశాడని, ఎన్నికల సమయంలో మద్యపానం ను నిషేదిస్తామని చెప్పి, ఇప్పుడు మద్యం ధరలకు రెక్కలు వచ్చాయని విమర్శించారు. 22 మిలియన్ యూనిట్ల కరెంటు కోత ఉంటే, 5 రోజుల్లోనే తాను కరెంట్ కొరత తీర్చానని, రెండు వందల యూనిట్ల వరకు ఆ నాడు ఫ్రీ అని చెప్పిన జగన్ నాలుగేళ్లు అవుతున్నా ఇచ్చారా అని ప్రశ్నించారు. రైతుల మోటార్లు కు మీటర్లు పెట్టారని దుయ్యబట్టారు. కడపకు స్టీల్ ప్లాంట్ రాలేదని, రెండు సార్లు రిబ్బన్ కట్ చేశాడని, అయితే ఇంత వరకు స్టీల్ ప్లాంట్ లేదని వివరించారు. తాను కూడా రాయలసీమ బిడ్డనే అని, రాయలసీమ కు ఇబ్బంది లేకుండా చూస్తానని, రాయలసీమ కు నీళ్లు ఇచ్చింది తెలుగు ముద్దు బిడ్డ అని స్పష్టం చేశారు. అవుకు ప్రాజక్ట్ ను పూర్తి చేస్తామని, గండికోట కు నీళ్లు తెస్తాను అన్నారని, కానీ తాను ఖర్చు పెట్టిన దానిలో 20 శాతం అయినా ఖర్చు చేయలేదన్నారు. కాలువల్లో నీళ్లు రాలేదు గాని రైతులకల్లల్లో నీళ్లు వస్తున్నాయని వాపోయారు. గోదావరి జలాలు రాయలసీమ కు తేవడమే తన ధ్యేయంగా తెలిపారు. రాయలసీమ ను రతనాల సీమ చేస్తానని అన్నారు. నీళ్లు ఉంటే పరిశ్రమలు వస్తాయని, నిరుపేదలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లాల్సిన పని ఉండదన్నారు. ఈ ప్రభుత్వం లో రెడ్లు మాత్రమే బాగుపడ్డారని, అది ఆ నలుగురు రెడ్లు మాత్రమే అని, వారు పెద్దిరెడ్డి, సజ్జల, అవినాష్, విజయ సాయి రెడ్డి వీరికి మాత్రమే అన్నారు. బీసీ అయిన నందం సుబ్బయ్య ను దారుణంగా చంపారని, నంద్యాలలో అబ్దుల్ సలామ్ కుటుంబం ఈ ప్రభుత్వం వేధింపుల వల్లే చనిపోయారని గుర్తు చేశారు. జగనన్న సర్వే చేశారు మీ భూమి వేరొకరికి పోతుందని, అందుకోసం లోపభూయిష్టమైన చట్టం తెచ్చారని విమర్శించారు. భయపడితే భయమే మిమ్మల్ని చంపేస్తుందని తెలిపారు. చెల్లికి న్యాయం చేయలేని వాడు ప్రజలకు, న్యాయం చేస్తాడా అని ప్రశ్నించారు. జగనన్న బాణం ఇప్పుడు రివర్స్ లో వస్తోందని వ్యంగ్యంగా విమర్శించారు. ప్రతి ఆడబిడ్డకు నెలకు 1500 ఇంటికి పంపుతానని, ఇంట్లో ఎంతమంది ఉంటే అంత మందికి ఇస్తామని, ప్రతి ఇంటికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామని, మూడు వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామని, రాయలసీమ ను హార్టికల్చర్ హబ్ గా మార్చుతామని విమర్శించారు. ఒంటిమిట్ట కోదండ రామాలయాన్ని తానే అభివృద్ధి చేశానని, ఒక్క రాజధాని కట్టలేని వ్యక్తి ఇప్పుడు జగన్ మూడు రాజధానులు ఎలా కడతారని, మన రాజధాని అమరావతి అన్నారు. గండికోట ప్రాజక్ట్ బాధితులకు న్యాయం చేస్తామని తెలిపారు. చేనేత కార్మికుల200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా పరిధిలోని తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ లు, నాయకులు, కార్యకర్తలు భారీగా ప్రజలు పాల్గొన్నారు.



## ఢిల్లీ విమానాశ్రయంపై ఆంక్షలు

**న్యూఢిల్లీ,జనవరి19(శ్రీచక్ర) :**

రిపబ్లిక్ డే సందర్భంగా ఢిల్లీ విమానాశ్రయంపై శుక్రవారం కేంద్ర ప్రభుత్వం పలు ఆంక్షలు విధించింది. జనవరి 26 వరకు ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఉదయం 10.20 గంటల నుంచి 12.45 మధ్య టేకాఫ్, ల్యాండింగ్‌లపై తాత్కాలికంగా నిషేధం విధిస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. రిపబ్లిక్ డే రోజున ఉదయం 6.00 గంటల నుండి రాత్రి 9.00 గంటల వరకు విమానాశ్రయాన్ని మూసివేయనున్నట్లు తెలిపింది. అయితే వైమానిక, నేవీ, బిఎస్ఎఫ్‌ల హెలికాప్టర్ కార్యకలాపాలు, ఇతర విఐపిల ప్రయాణాలకు మినహాయింపు నిచ్చింది. ఈ ఏడాది రిపబ్లిక్ డే వేడుకలకు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. రిపబ్లిక్ డే వేడుకలకు ఫ్రాన్స్ అధ్యక్షుడు ముఖ్య అతిథిగా హాజరుకావడం వరుసగా ఇది ఆరవసారి కావడం గమనార్హం.

## గుత్తాతో ప్రసన్న కుమార్ భేటీ

**హైదరాబాద్,జనవరి19(శ్రీచక్ర) :**

రాష్ట్ర లెజిస్లేచర్ సలహాదారులుగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ప్రసన్నకుమార్ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని శాసనమండలి ప్రాంగణంలోని తన చాంబర్‌లో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి ప్రసన్న కుమార్ భారత రాజ్యాంగాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, తెలంగాణ లెజిస్లేచర్ సెక్రటరీ డా. నరసింహా చార్యులు తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ ప్రవేశ పరీక్షకు సర్వం సిద్ధం

- చింతూరులో రెండు సెంటర్లు ఏర్పాటు
- హాజరుకానున్న 504 మంది విద్యార్థులు

**చింతూరు,జనవరి19(శ్రీచక్ర):**




నేడు జరగబోయే నవోదయ ప్రవేశ పరీక్షకు సర్వం సిద్ధం చేసినట్లు పరీక్ష కేంద్రాల సూపర్డెంట్ లు కె.నాగరాజ్, కె.సుబ్రహ్మణ్యం తెలిపారు.చింతూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ఏ పి టి డబ్ల్యు ఆర్ పాఠశాల నందు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 240 మంది విద్యార్థులు, ఏపీటీడబ్ల్యుఆర్ పాఠశాల నందు 264 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సూపర్డెంట్ గా కె.నాగరాజు, అబ్జర్వర్ గా బి.జగన్ లు విధులు నిర్వహించనున్నారు.అలాగే ఏపీ టీ డబ్ల్యు ఆర్ పాఠశాలకు సూపర్డెంట్ గా కె.సుబ్రహ్మణ్యం, అబ్జర్వర్ గా సురేష్ లు విధులు నిర్వహించనున్నారు.పరీక్ష సమయం ఉదయం 11:30 నుండి 1:30 వరకు జరుగుతుంది. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఉదయం 10:30 గంటల కల్ల పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

## ఎస్.ఐ.కొలువు సాధించిన మోడరన్ పూర్వ విద్యార్థులను అభినంధించిన లయిన్ జి.వి.రావు



**రామచంద్రపురం, జనవరి19 (శ్రీచక్ర) :**

ఇటీవల జరిగిన ఎస్.ఐ.పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభతో ఎస్.ఐ.పోస్టు సాధించిన మోడరన్ విద్యాసంస్థల పూర్వవిద్యార్థులు మేడిశెట్టి లక్ష్మీ సత్యవతి,కారుమూరి సూర్యవంశీలను మోడరన్ విద్యాసంస్థల అధినేత లయిన్ జి.వి.రావు అభినందించారు. ఈ సందర్భంగా రావు మాట్లాడుతూ తొలి ప్రయత్నంలోనే ఎస్.ఐ.లుగా సెలెక్ట్ అయిన సత్య,సూర్యవంశీ ఇరువురు మోడరన్ విద్యాసంస్థలలో చదవడం ఆనందదాయకం అని పేర్కొంటూ, భవిష్యత్ నందు మరిన్ని ఉన్నతమైన హోదా పొందే ప్రతిభ ఇరువురికి ఉందని అన్నారు.ఈ ఇరువురు కూడా చదువులో ఎప్పుడు ముందే ఉండేవారని ఈ సందర్భంగా రావు జ్ఞాపకం చేసుకున్నారు. అనంతరం మోడరన్ అకడమిక్ డైరెక్టర్ ఆర్. ఉమాదేవి మాట్లాడుతూ శనివారం ప్రతిష్టాత్మకంగా జరుగబోవు మోడరన్ హైస్కూల్ వార్షికోత్సవమునకు సత్య, సూర్యవంశీ ఇరువురు ఇన్స్పైరింగ్ జేమ్స్‌గా హాజరయి ప్రస్తుత విద్యార్థులలో స్ఫూర్తి నింపుతారని పేర్కొన్నారు. అనంతరం సత్య మాట్లాడుతూ తాను హైస్కూల్, ఇంటర్ కూడా మోడరన్ విద్యాసంస్థలలో చదివానని, ఈ రోజు తాను ఎస్.ఐ.పోస్ట్ సాధించి డానికి జి.వి.రావుఆధ్వర్యంలో మోడరన్ హైస్కూల్ నందు డాక్టర్ చుక్కా రామయ్య స్పేస్ ప్రోగ్రామ్,అలాగే మోడరన్ ఇంటర్ కాలేజీలో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించేలా తీర్చిదిద్దిన విశిష్ట బోధన సహకరించాయని పేర్కొన్నారు. అనంతరం మరోవిజేత సూర్య వంశీ మాట్లాడుతూ తాను కూడా మోడరన్ హైస్కూల్ నందు స్పేస్ ప్రోగ్రామ్ చదివానని, తన విజయానికి మోడరన్ విద్యాసంస్థలు ఇచ్చిన స్ఫూర్తి మరువలేనిదని పేర్కొన్నారు.

# నా సమర్ధత గురించి ఇప్పుడా వ్యాఖ్యలు: గద్దె

**అమరావతి,జనవరి19(శ్రీచక్ర) :**

నా సమర్ధత గురించి కేశినేని నాని మాట్లాడటం హాస్యాస్పదం అని విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో మెజారిటీ పెంచుకున్న తాను సమర్థుడినో, ఓట్ల శాతం తగ్గిన కేశినేని నాని సమర్థుడో ఆయనే సమాధానం చెప్పాలన్నారు. రాజకీయంగా తెలుగుదేశం తనకు తల్లి లాంటిదన్నారు. విజయవాడను అభివృద్ధి చేసింది చంద్రబాబు అని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్‌లో ప్రతి ఏటా రూ.300 కోట్లు విజయవాడ అభివృద్ధికి కేటాయించిందని చెప్పుకొచ్చారు. ఇప్పటి వరకు జగన్ మోహన్ రెడ్డి విజయవాడకు ఎంత బడ్జెట్ కేటాయించారో కేశినేని చెప్పాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్‌లకు డబ్బు ఇవ్వలేని పరిస్థితి వైసీపీ ప్రభుత్వానిది అని విమర్శించారు. కేశినేని నాని... అన్నీ తెలిసి కూడా పార్టీ మారిన తరువాత తెలుగుదేశంపై అబద్ధాలు చెప్పడం దుర్మార్గమన్నారు. కేశినేని నాని వైసీపీలో చేరాక ఆ పార్టీ ఖాళీ అవుతోందని గద్దె రామ్మోహన్ రావు ఎద్దేవా చేశారు.

# ఎన్నికల సంఘం మార్గదర్శకాలకనుగుణంగా ముందస్తు ఏర్పాట్లు






- జిల్లాలో 1644 పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలికసదంపాయాలు
- 22న తుది జాబితా ప్రచురణకు సన్నద్ధత చర్యలు
- కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు సుక్లా

**అమలాపురం, జనవరి19(శ్రీచక్ర) :**

ఎన్నికల సంఘం మార్గదర్శకాలు అనుగుణం గా పార్లమెంట్ అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికలకు నిర్వహణ కొరకు ముందస్తు ఏర్పాట్లు పటిష్టంగా చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా తెలిపారు. శుక్రవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా 26 జిల్లాల కలెక్టర్లు డిఆర్‌ఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాల వారీగా సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఓటరు జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ-2024 ప్రకారం ఈ నెల 22న తుది జాబితా ప్రచురణకు సన్నద్ధత చర్యలు, తుది జాబితాలు పిడిఎఫ్ రూపంలో రాష్ట్ర ఎన్నికల సంఘానికి సమర్పించడం, ఫోటో సిమ్లార్ ఎంట్రీలు డెమోగ్రఫిక్ సిమ్లర్ ఎంట్రీలు, మరణించిన శాశ్వత వలసలు వెళ్లిన వారని జాబితా నుంచి మార్గదర్శకాలు అనుగు ణంగా నోటీసులు జారీ చేస్తూ తొలగించడం, ఎన్నికల సంఘం మార్గదర్శకాలు ప్రకారం బదిలీలు నిర్వహణ, ఈనెల 25వ తేదీన జాతీయ ఓటర్ దినోత్సవం నిర్వహణ, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా శిక్షణలు నిర్వహణ, పోలింగ్ కేంద్రాలలో కనీస సదుపాయాలు కల్పన అంశాలలో పురోగతిపై జిల్లాల వారీగా సమీక్షించి ఈ సందర్భంగా అధికారులకు వచ్చిన పలు సందేహాలను సీఈవో ముఖేష్ కుమార్ మీనా నివృత్తి చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా నిర్వహించడం జరు గుతుందని ఆయన తెలిపారు. కోనసీమ జిల్లాలో మరణించిన ఓటర్లు 24,109 మంది ఉన్నారని, శాశ్వతంగా వలస వెళ్లిన వారు 11,344 మందిని గుర్తించినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణ సంబంధించి ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునే విధంగా అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణ ప్లాను శాంతి భద్రతల పరిరక్షణ కంట్రోల్ రూములు హెల్ప్ లైన్లు ఏర్పాటు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుకు పటిష్టమైన చర్యలు గైకొనడం జరుగుతో%శీ%దన్నారు. జిల్లాలో ఉన్న 1644 పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కై సిబ్బంది నియమించడం జరిగిందని పోలింగ్ ప్రక్రియకు సంబంధించి సిబ్బందిని నియమించే ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు సెక్షన్ అధికారులు బాబ్జి, పి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద నివారణకు ప్రత్యేక చర్యలు



**దెందులూరు, జనవరి 19(శ్రీచక్ర) :**

వాహనాలు నడిపే సమయంలో వాహన చోదకులు వేగం వద్దు ప్రాణం ముద్దు అనే విషయాన్ని గమనించాలని దెందులూరు ఎస్ఐ స్వామి అన్నారు. జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి ఆదేశాలపై రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు జిల్లా ట్రాఫిక్ బ్యూరో సిబ్బంది, దెందులూరు ఎస్సై స్వామి, ఎం.వి.ఐ బద్దు నాయక్ తో కలిసి నేషనల్ హైవే పై వాహనాలు నిర్దేశించిన వేగం కన్నా, అతివేగంతో ప్రయాణించే వాహనాలను స్పీడ్ హంటర్ ఉపయోగించి హై స్పీడ్ వాహన చోధకుల పై ఎం వి ఐ జరిమానా విధించారు. వాహనాలు నడిపే సమయంలో వాహన చోదకులు వేగం వద్దు ప్రాణం ముద్దు అనే విషయాన్ని గమనించాలని ఎక్కువగా ప్రమాదాలు జరగడానికి కారణం ఎదుటివారి యొక్క నిర్లక్ష్యం అజాగ్రత్తల వలన మరియు వేగం వలన జరుగుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ సురక్షితంగా వారి వారి యొక్క గమ్యస్థానాలకు చేరాలంటే నిర్ణీత వేగాన్ని పాటిస్తూ ట్రాఫిక్ నియమ నిబంధనలను అనుసరించాలని ప్రజలకు తెలియజేశారు.

## దేశానికి ప్రధానమంత్రి రాహుల్ గాంధీ అవడం ఖాయం

**దెందులూరు, జనవరి 19 (శ్రీచక్ర) :**




కష్టం వచ్చినా నష్టం వచ్చిన పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని తెలిసి కూడా మాట ఇస్తే ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే పార్టీ దేశంలో కాంగ్రెస్ పార్టీ మాత్రమే నని మన దేశానికి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవడం ఖాయమని దెందులూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డివిఆర్ కే చౌదరి అన్నా రు. శుక్రవారం నియోజకవర్గ ముఖ్య కేంద్రమైన దెందులూరు లో ప్రెస్ మీట్ ను చౌదరి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముద్దు బిడ్డ వైఎస్ షర్మిలను నియమించడం చాలా ఆనందంగా ఉందని ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ షర్మిల ఆధ్వర్యంలో మరింత బలోపేతం అవుతుందని క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలపతానికి కృషి చేయడంతో పాటు తమ కాంగ్రెస్ పార్టీలకు వచ్చేందుకు అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని చౌదరి అన్నారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలోని అధికారులు వస్తే విభజన ఆంధ్ర ప్రదేశ్ కు అమరావతిని కచ్చితంగా రాజధాని చేసి తీరుతామని, కాంగ్రెస్ పార్టీ నేత దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య ఆసమైన పోలవరాన్ని పూర్తి చేస్తామని ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇచ్చి ఆదుకుని తీరేది ఒక కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు చలసాని కిరణ్,గంగాధారావు. ఎం మహేష్,కృపవరం తదితరులుపాల్గొన్నారు.

## ఇచ్ఛాపురం టు తిరుపతి టిడిపి నేతలు పాదయాత్ర



**దెందులూరు, జనవరి 19 (శ్రీచక్ర) :**

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాబోతుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని ఇందుకు నిదర్శనమే వైఎస్ఆర్ కాం గ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయ కులు సైతం పార్టీని వదిలి తమ టీడీపీ పార్టీలోకి క్యూ కడుతున్నారని దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. శుక్రవారం దెందులూరు నియోజక వర్గంలోని కొవ్వలి జాతీయ రహదారి వద్ద ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అవ్వాలంటూ ఇచ్ఛాపురం నుండి తిరుపతి వరకు పాదయాత్ర చేస్తున్న టిడిపి నేత అశోక్ కుమార్ బృందంతో కలిసి చింతమనేని ప్రభాకర్, గుండుగోలను సింగవరం నుండి దెందులూరు కొవ్వలి గ్రామంలోని హైస్కూల్ వరకు పాదయాత్రలో పాల్గొన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని పాద యాత్ర చేస్తున్న అశోక్ కుమార్ ను చింతమనేని అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాగంటి నారాయణ ప్రసాద్, తెలుగు యువత నియోజవర్గ అధ్యక్షుడు మోతుకూరి నాని, కొవ్వలి తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత కసుకుర్తి రామకృష్ణ . మాజీ ఎంపీటీసీ నిట్టా రజనీకుమారి, టిడిపి సీనియర్ నేత సుధాకర్, హరికృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చింతమనేని మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వైఎస్ జగన్మోహన్ రెడ్డి దళితులకు ఏం చేశారో చెప్పాలని విగ్రహాలు పెట్టినంత మాత్రాన దళితులకు మేలు చేసినట్లు కాదని తమ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా వారిని ఆదుకున్నామని చింతమనేని అన్నారు. ఈ కార్యక్రమంలో పెనుబోయిన మహేష్ యాదవ్, మండల తెలుగు యువత అధ్యక్షులు ఏనుగు రామకృష్ణ, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇప్పిలి వెంకటేశ్వరరావు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు నున్న లక్ష్మణ్ బాబు, మైనార్టీ సెల్ షేక్ అహ్మద్ జహీర్, కొవ్వలి రజక సంఘం నేత గోవాడ నాగరాజు, మాజీ ఎంపీటీసీ గొరిపర్తి శ్రీనివాసరావు.హ, బొప్పన సుధా, పార్టీ నేతలు ఉన్నారు.

## వ్యాసరచన పోటీల విజేతలకు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి చేతుల మీదగా బహుమతి ప్రధానం

**భీమవరం, జనవరి 19 (శ్రీచక్ర) :**



విజయవాడలో డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి శుక్రవారం బహుమతి ప్రధానం చేశారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ రామ్ సుందర్ రెడ్డి, జిల్లా అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విజయవాడలో 125 అడుగుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని పురస్కరించుకుని జనవరి 9 నుండి జనవరి 18 వరకు జన్ భగీధారి కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలను పి.ఎస్.ఎం బాలికల ఉన్నత పాఠశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రపై జిల్లా వ్యాస రచన స్థాయి పోటీలను నిర్వహించడం జరిగింది. వ్యాసరచన పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా స్థానిక కలెక్టరేట్ లో బహుమతి ప్రధానం చేయడం జరిగింది. పి ఎస్ ఎం గర్ల్స్ హై స్కూల్ విద్యార్థిని బి.హెచ్. దివ్య శ్రీలక్ష్మి ప్రథమ బహుమతి, ఇదే పాఠశాలకు చెందిన ఎం.జ్యోతి ద్వితీయ బహుమతి, వీరవాసరం మండలం రాయకుదురు జడ్పీ హైస్కూల్ విద్యార్థిని పి.వెన్నెల తృతీయ బహుమతి గెలుపొందారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, డిఆర్ఓ బి. శివన్నారాయణ రెడ్డి, కలెక్టరేట్ ఏవో వై కె వి అప్పారావు, డీఈవో ఆర్. వెంకటరమణ, గ్రామ వార్డు సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు, డిపిఓ మల్లికార్జునరావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె.శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలి

● జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి



**భీమవరం, జనవరి19 (శ్రీచక్ర) :**

ప్రభుత్వ నిర్దేశించిన లక్ష్యాలు అధికారులు బాధ్యతతో పూర్తి చెయ్యాలని సంబంధిత అధికారులను జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేటు వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి రీ సర్వే స్టోన్ ప్లాంటేషన్, సమిత్వ, ధాన్యం కొనుగోలు, సివిల్ సప్లై, సర్వే - యఫ్ లైన్, సబ్ డివిజన్ తదితర ఆరు అంశాలపై జిల్లా అధికారులతో జిల్లా జాయింటు కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టరు మాట్లాడుతూ ఆచంట, పాలకొల్లు, పెనుమంట్ర, పోడూరు, యలమంచిలి మండలాల రైతు భరోసా కేంద్రాలకు ధాన్యం కొనుగోలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు అనుగుణంగా గోనే సంచులు కొరత రాకుండా ప్రతి రైతు భరోసా కేంద్రంలో తగినన్ని నిల్వలు పెట్టుకోవాలన్నారు. రీ సర్వే జరుగుతున్న గ్రామాలు ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. సివిల్ సప్లై గోడౌన్స్ క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలని రిజిస్టర్లు ప్రకారం స్టాకును పరిశీలన చేసుకుని నివేదికలు అందజేయ్యాలని జిల్లా జాయింట్ కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి ఆదేశించారు. విడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా రెవిన్యూ అధికారి బి శివన్నారాయణ రెడ్డి, ఆర్డీవోలు కె శ్రీనివాసులు రాజు, కె చెన్నయ్య, జిల్లా పంచాయతీ అధికారి జివికె మల్లిఖార్జున రావు, డియస్ వో యన్ సరోజ,జిల్లా సర్వే అధికారి కె.జాషువా, ఏయస్ వో యం రవి శంకర్, జిల్లా కలెక్టరు కార్యాలయం ఎవో వైకెవి అప్పారావు, జిల్లా కలెక్టరేటు ల్యాండు సూపర్డెంటు సి హెచ్ రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి

● కలెక్టర్ పి ప్రశాంతి



**భీమవరం, జనవరి19 (శ్రీచక్ర) :**

జనవరి 26న నిర్వహించబోయే భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టర్ వశిష్ట సమావేశ మందిరంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ అవసరమైన ఏర్పాట్లను చేయాలన్నారు. గత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నామని అదే తరహాలో అధికారులు వారికి కేటాయించిన విధులను సమన్వయంతో నిర్వహిస్తూ విజయవంతం చేయాలని తెలిపారు. స్థానిక కలెక్టరేట్ ఆనుకుని ఉన్న పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే పోలీస్ పెరేడ్ ను సిద్ధం చేయడంతో పాటు పోలీస్ బ్యాండ్, జెండా ఆవిష్కరణ వేదిక, బందోబస్తు, తదితర అంశాలకు తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. జిల్లా విద్యా శాఖ అధికారి సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వ్యవసాయ, హార్టికల్చర్, మత్స్య, మార్కెటింగ్, డ్వామా, పీఆర్, డీపీవో, హౌసింగ్, విద్య, డీఆర్డీఏ, మెప్మా, ఆర్డబ్ల్యూఎస్, ఐసీడీఎస్, హెల్త్ తదితర శాఖలు సమన్వయంతో ప్రభుత్వ పథకాలు ప్రతిభంబించేలా శకటాలు, స్టాల్స్ ఏర్పాట్లకు ప్రణాళిక ప్రకారం రూపొందించి సిద్ధం చేయాలన్నారు. మైదానం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు అవసరమైన చర్యలతో పాటు సభా వేదిక, తదితర ఏర్పాట్లకు మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు సమయంలో ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చూడాలని పోలీసు అధికారులు సూచించారు. ఆర్అండ్‌బి బారికేడింగ్, త్రాగునీటి ఏర్పాట్లు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చూడాలన్నారు. అలాగే స్టాల్స్ ఏర్పాటుకు డిఆర్‌డిఏపిడి ఇన్చార్జిగా వ్యవహరించాలని సూచించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా అడిషనల్ ఎస్.పి వి.భీమారావు, భీమవరం ఆర్డీవో కె.శ్రీనివాసులు రాజు, కలెక్టరేట్ ఏవో వైకేవి అప్పారావు, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల గ్రీవెన్స్ కార్యక్రమానికి 14 దరఖాస్తులు



**భీమవరం, జనవరి19 (శ్రీచక్ర) :**

ఉద్యోగుల అర్జీలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత అధికారులను జిల్లా రెవిన్యూ అధికారి బి. శివన్నారాయణ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేటులోని జిల్లా రెవిన్యూ అధికారి ఛాంబర్ నందు ఉద్యోగుల గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. జిల్లాలోనీ వివిధ మండలాలు నుండి వచ్చిన ఉద్యోగుల అర్జీలను జిల్లా రెవిన్యూ అధికారి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఉద్యోగుల గ్రీవెన్స్ డే చక్కని వేదిక అని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఉద్యోగులు సర్వీసు మేటర్స్, పెన్షన్ సమస్యలు, ఆర్థిక పరమైన అంశాలు, క్రమశిక్షణ కేసులు, మెడికల్ రియంబర్స్మెంట్ సమస్యలపై విజ్ఞాపనలను జిల్లా కలెక్టరేటు స్పందన సమావేశ మందిరంలో ప్రతినెల మూడవ శుక్రవారం నిర్వహించే ఉద్యోగుల గ్రీవెన్స్ డే నందు అర్జీలు అందజేసి సమస్యలను పరిష్కరించు కోవాలని జిల్లా రెవిన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి అన్నారు. ఉద్యోగుల గ్రీవెన్స్ కార్యక్రమంలో 14 దరఖాస్తులు అందాయి, వాటిలో కొన్ని ఈ విధంగా వున్నాయి. ఎరుబండి సునీత ఆఫీసుసబార్డి నేటు. నరసాపురం ఆర్డీవో కార్యాలయంలో డిప్టేషన్‌పై పని చేస్తున్నాను. నేను పూర్తి బ్లైండు ఉద్యోగిని. మా స్వగ్రామం తాడేపల్లిగూడెం. నా తల్లి ఒంటరిగా అక్కడే ఉంటుంది. నా తండ్రి మరణించినారు. తాడేపల్లిగూడెం ఆర్డీవో కార్యాలయంకు నన్ను బదిలీ గాని డిప్టేషన్ పై గాని నియమించవలసిందిగా కోరియున్నారు. ముదిగొండ శ్యామలాదేవి భీమవరం అసిస్టెంటు గ్రెయిన్ పర్చేజింగ్ ఆఫీసులో ఆఫీసు సబార్డినేటు పనిచేస్తున్నాను. 2004 సంవత్సరంలో నాకు జాబు వచ్చింది. నేను డిగ్రీ పాస్ అయ్యాను నాకు పదోన్నతి మరియు బదిలీ చేయవలసిందిగా కోరియున్నారు. బి వసంత వాణి ప్రసాదు వీరవాసరం మండలం నవుదూరు గ్రామపంచాయతీ కార్యదర్శి. అనారోగ్యం ఉన్నందున నాకు జూనియర్ అసిస్టెంటు పోస్టు మార్పుచేసి, బదిలీ చేయాలని కోరియున్నారు. నేతల నాగరాజు యలమంచిలి మండలం చించినాడ గ్రామ సచివాలయం ఉద్యోగి. గతంలో నన్ను 23 నెలల పాటు సస్పెండు చేశారు. ఆ సమయాన్ని సర్వీసులోకి తీసుకుని, జీతం ఇప్పించ వలసినదిగా కోరినారు. గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె శోభారాణి, జిల్లా కలెక్టరు కార్యాలయం ఏవో వైకెపి అప్పా రావు, తదితరులు పాల్గొన్నారు.

## భారీ సంఖ్యలో అంగన్‌వాడీ ఉద్యోగస్థులు ర్యాలీ

**కోట, జనవరి 19 (శ్రీ చక్ర) :**



కోట మండలంలోని స్థానిక అంగన్వాడీ ఉద్యోగస్తులు భారీగా ర్యాలీ చేపట్టి కోట కార్ స్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా అధ్యక్షురాలు పద్మలీలమ్మ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను సాధిద్దామని అన్నారు. తమ డిమాండ్లను పరిష్కరించే వరకు నిరసనలను కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోట, వాకాడు, చిట్టమూరు మండలాల అంగన్వాడీ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# మహాకవి యోగి వేమన





● జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి

**భీమవరం, జనవరి19 (శ్రీచక్ర) :**

తెలుగు జాతిని, తెలుగువారి కీర్తిని దశదిశలా తీసుకెళ్లిన మహాకవి యోగి వేమన అని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అన్నారు. యోగి వేమన జయంతి ఉత్సవాలు పురస్కరించుకుని శుక్రవారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పాల్గొని, యోగి వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి, జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, తదితరులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలను తన పద్య రూపంలో రచించి ప్రజా కవిగా గుర్తింపబడ్డారని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా "విశ్వదాభిరామ వినురవేమ" అనే మాట వినని తెలుగువారు ఉండరని, వానకి తడవని వారు, ఒక్క వేమన పద్యం కూడా రాని తెలుగు వారు ఉండరని లోకోక్తి ఉందని ఆమె తెలిపారు. వేమన కవి రచించిన పద్యాలకు ఉన్న ప్రజాదరణ మాటల్లో చెప్పలేమన్నారు. ప్రజాకవి వేమన పద్యాల తెలుగు సాహిత్యం 17 శతాబ్దంలో రచించ బడినప్పటికిని నేటి సామాన్య ప్రజానీకం నోటి వెంట పద్యాలు పలకరించిన ఘనుడు మన యోగి వేమన కవి అని అభివర్ణించారు. యోగి వేమన తెలుగు భాషలో భారతీయ తత్వవేత్త మరియు కవి అని, వేమన కవితలలో సరళమైన భాష మరియు స్థానిక యాసలను ఉపయోగించడం ద్వారా ప్రసిద్ధి చెందారన్నారు. 1839 సం.లో పుస్తక రూపంలో సి.పి బ్రౌన్ ద్వారా వేమన పద్యాలు తొలిసారిగా వెలుగులోకి వచ్చాయని, పామరులకు కూడా అర్థమయ్యే భాషలో పద్యాలు చెప్పి ప్రజలను మెప్పించారన్నారు. శ్రీ యోగి వేమన పద్యాలలోని అనేక పంక్తులు ఇప్పుడు తెలుగు భాష యొక్క వ్యవహారిక పదబంధాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి బి శివన్నారాయణ రెడ్డి, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి బి గణపతిరావు, జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్ వెంకట రమణ, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. కె మురళీకృష్ణ, జిల్లా ట్రైబల్ అధికారి డి పుష్పరాణి, జిల్లా కలెక్టరేటు ఏవో వైకెవి అప్పారావు, హాస్టల్ వెల్ఫేరు అధికారులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు గూడూరు నుండి భారీ ఎత్తున బయలుదేరిన వైసీపీ నాయకులు



**గూడూరు రూరల్, జనవరి 19 (శ్రీ చక్ర) :**

విజయవాడలోని స్వరాజ్ మైదానంలో 124 అడుగుల ఎత్తయిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ప్రభుత్వం ఈరోజు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభించనున్న నేపథ్యంలో గూడూరు నుండి వైసీపీ నాయకులు,కార్యకర్తలు విజయవాడ వెళ్లేందుకు సిద్ధమయ్యారు, గూడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ మేరుగ మురళి ఆధ్వర్యంలో పదుల సంఖ్యలో వాహనాలలో విజయవాడకు తరలి వెళ్లేందుకు వైసిపి నాయకులు కార్యకర్తలు సిద్ధమయి ముందుగా గూడూరులోని టవర్ క్లాక్ సెంటర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడ నుండి విజయవాడ బయలుదేరారు.

## ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్‌తో గూడూరు ఆర్డీవో భేటీ

**గూడూరు, జనవరి 19 (శ్రీ చక్ర) :**



ఈరోజు నెల్లూరు లోని ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి ఇంట్లో ఎమ్మెల్సీని కలిసిన గూడూరు ఆర్ డీ ఓ కిరణ్ కుమార్ ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి ని కలిసి పుష్ప గుచ్చం అందజేసిన గూడూరు ఆర్డీ ఓ కిరణ్ కుమార్ తమ కలయికలో రాజకీయ పరిణామాలు ఏమీ లేవని, మర్యాదపూర్వకంగానే కలిసినట్లు గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ తెలిపారు గూడూరు ఆర్‌డీఓ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తిని నెల్లూరులోని ఎమ్మెల్సీ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి,పలువురు రచయితలు రచించిన విలువైన పుస్తకాలను ఎమ్మెల్సీకి అందజేయడం జరిగింది అన్నారు. ఈ ఇద్దరి భేటీతో రాజకీయ మలుపులు ఏమైనా ఉండొచ్చేమో నని గూడూరు నియోజకవర్గం లోని ప్రజలు అనుకుంటున్నారు. ఇది నిజమో కాదో? తొందర్లోనే తెలుస్తుంది. మొత్తానికి వీళ్లిద్దరి కలయిక వల్ల, గూడూరు నియోజకవర్గం లో కొన్ని రాజకీయ మార్పులు రావొచ్చని నియోజకవర్గం లోని ప్రజల అభిప్రాయం.

## యూరియా వాడకం...
# అనర్ధాలు అధికం



**బాలాయపల్లి, జనవరి19(శ్రీచక్ర) :**

యూరియా అధికంగా వాడడం వల్ల పంటకు చీడ, పండ్లు అధికంగా సోకి పంటకు నష్టం జరుగుతుం దని తిరుపతి జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం పి. భాస్కరయ్య పేర్కొన్నారు.శుక్రవారం మండలంలోని వెంగమాంబపురం గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో వరి పంట రైతులకు మండల వ్యవసాయ శాఖ అధికారిణి శిరీష ఆధ్వర్యంలో ఆత్మ పథకంలో భాగంగా రైతులకు యూరియా వాడకం వల్ల వచ్చే అనర్ధాలపై సమీక్షసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరిపంటకు యూరియా వాడడంతో తెల్లతెగులు, ముప్వ పురుగు,దోమపోటు,అగ్గి తెగులు అధికంగా వచ్చే ప్రమాదం ఉందన్నారు. రసాయనక ఎరువులు సమపాలల్లో వాడలన్నారు.పిలక దశలో 40 శాతం,పోట్ట దశలో 40 శాతం, పూత దశలో 20 శాతం వాడాలన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ అధికారి వేణుగోపాల్ మాట్లాడుతూ వారిలో కలుపు నివారణపై పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారిణి శిరీష మాట్లాడుతూ ఈక్రాప్ల బుకించేసు కోవాలని రైతులను కోరారు.ఈకార్యక్రమంలో నానో ఎరువులు ఆఫ్ కాస్ట్ నెల్లూరు జిల్లా లక్ష్మీ నారాయణ,గ్రామ సర్పంచ్ బాపనపల్లి. వెంకటసుబ్బయ్య,వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మూడు నెలలకు షుగర్, బీపీ, కంటి పరీక్షలు చేయించుకోవాలి

- డ్రైవర్లకు ఆర్టీఓ ఆదినారాయణ



**గూడూరు, జనవరి19(శ్రీచక్ర) :**

వాహనాలు నడిపే డ్రైవర్లు ప్రతి మూడు నెలలకోసారి తప్పనిసరిగా బీపీ, షుగర్, కంటి పరీక్షలు చేయించుకోవాలని గూడూరు రోడ్డు రవాణా శాఖ అధికారి జీ. ఆదినారాయణ సూచించారు. శుక్రవారం సాయంత్రం గూడూరు జాతీయ రహదారి సమీపంలో ఉన్న ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా ఐదవ రోజు శుక్రవారం బస్సు డ్రైవర్లు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలను పాటించాలన్నారు. బస్సులో ప్రయాణించే సమయంలో విద్యార్థులు కిటికీలలో తల, చేతులు పెట్టకూడదన్నారు. డ్రైవర్లు, విద్యార్థులు, కళాశాల సిబ్బంది తప్పనిసరిగా హెల్త్, అడ్రస్ కు సంబంధించిన కార్డులు వారి వద్దనే ఉంచుకోవాలన్నారు. ప్రతి బస్సులో ఫస్ట్ ఎయిడ్, కార్బన్ డైయాక్సైడ్ సిలిండర్ సిద్ధంగా ఉంచాలన్నారు. ప్రతినెలా వాటి సామర్థ్యాన్ని పరీక్షించాలన్నారు. వాహనాలను అపరిమిత వేగంతో నడపకూడదన్నారు. తల్లిదండ్రులు ప్రతినెలా ఒకసారి కళాశాల యాజమాన్యంతో సమావేశమై విద్యార్థుల రక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాలు కండిషన్ లో ఉండేలా కళాశాల యాజమాన్యం, డ్రైవర్లు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో ఆదిశంకర కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఏ. మోహన్, ప్రిన్సిపల్స్, ఆర్టీఓ కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రా కదలి రా బహిరంగ సభకు భారీగా తరలి వెళ్లిన టిడిపి నాయకులు, అభిమానులు



**గూడూరు రూరల్, జనవరి19(శ్రీచక్ర) :**

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు తలపెట్టిన రా కదలిరా బహిరంగ సభలకు రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలు తరలి వస్తున్నారని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ తెలిపారు.వెంకటగిరిలో జరిగిన రా కదిలిరా సభకు గూడూరు నుండి అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు తరలి వెళ్ళారు మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబు సభకు రావడంతో అన్నీ ప్రాంతాల నుండి జన సమీకరణ చేశారు.ఈ క్రమంలో భాగంగా గూడూరు ప్రాంతం నుండి మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ అద్వర్యంలో విరివిగా తరలి వెళ్ళారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ...నియోజక వర్గం నుండి 15వేల మందితో సభకు బయలు దేరామన్నారు.టిడిపి అధికారంలోకి వస్తే గూడూరు నియోజక వర్గాన్ని గతంలో మాదిరిగానే నెల్లూరు జిల్లాలో ఉంచాలని కోరుతామని ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో నాయకులు శీలం కిరణ్ కుమార్,బిల్లు చెంచు రామయ్య,శివకుమార్,రహీమ్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో పరిశుభ్రంగా పంచాయతీలు పనిచేస్తే పల్లెల నుండి పరిశుభ్రత వస్తుంది

- రాష్ట్ర పంచాయతీ రాజ్ కమిషనర్ సూర్య కుమారి

**తిరుపతి, జనవరి19(శ్రీచక్ర) :**




శ్రీ పద్మావతి విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో జరుగుతున్న హెల్తీ విలేజ్ జాతీయ వర్క్ షాప్ 2వ రోజు నేటి మధ్యాహ్నం. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి. రాజశేఖర్ మాట్లాడుతూ.., కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి ప్రాధాన్యత నిచ్చి పంచాయతీరాజ్ వ్యవస్థ హెల్తీ విలేజ్ , సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధన కార్యశాల నిర్వహించడం సంతోషంగా ఉందని ధన్యవాదాలు అన్నారు. గ్రామాలలో మహిళ పొదుపు సంఘాల పాత్ర చూస్తే రోజుకు రూపాయి పొదుపు తో ప్రారంభమై 10,000 రుణం పొందే స్థాయి నుండి నేడు 20 లక్షలకు రుణం పొందే అవకాశం లభించడం తద్వారా మహిళలు అనేక చిరు వ్యాపారాలు చేపట్టి ఆర్థికంగా ఎదిగారని ఎన్నో నిదర్శనాలు మన కళ్ళ ముందు ఉన్నాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త సచివాలయ వ్యవస్థతో హెల్త్ విలేజ్ కోసం ఏర్పాటుచేసిన వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ వంటివి పౌరుల ఆరోగ్య రక్షణకు భరోసా ఇస్తున్నదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేసే విధంగా గ్రామాలలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలకు శ్రీకారం చుట్టిందని అన్నారు. ఈ కార్యశాల రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ శ్రీమతి సూర్యకుమారి అనునిత్యం వెంట ఉండి సభను విజయవంతం చేసిందని కొనియాడారు. కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మాజీ కార్యదర్శి సునీల్ కుమార్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థకు ప్రభుత్వాలు ప్రధాన పాత్ర పోషించే విధంగా అవకాశం ఇస్తే రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అభివృద్ధిలో ముందు ఉంటాయని అన్నారు. సాయంత్రం వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన ప్రజా ప్రతినిధులు స్థానిక సంస్థల ప్రతినిధులు సిబ్బంది గ్రూప్ ఫోటోలు దిగారు. ఈ కార్యశాలలో పాల్గొన్న కేంద్ర పంచాయతీరాజ్ శాఖ సెక్రటరీ వివేక్ భరద్వాజ్, అడిషనల్ సెక్రెటరీ సిఎస్ కుమార్, పంచాయతీరాజ్ కమిషనర్ సూర్యకుమారి ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిషత్ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, జిల్లా పంచాయతీ రాజ్ అధికారి రాజశేఖర్ రెడ్డి, ఉన్నతాధికారులు , వివిధ రాష్ట్రాల నుండి కార్యాశాలకు హాజరైన వారు పాల్గొన్నారు.

## జల్లెడ పట్టి ప్రజల ఆరోగ్యంకు రక్షణ



**బాలాయపల్లి, జనవరి19(శ్రీచక్ర) :**

పల్లెల్లో ప్రతి ఇంటిని జల్లెడ పట్టి ప్రజల ఆరోగ్య సముస్యలను తెలుసుకోవడంతోపాటు వాటిని పరిష్కరించే గొప్ప బాధ్యుతను ప్రభుత్వం చేప ట్టింది వైద్యాధికారిణి పేర్కొన్నారు.శుక్రవారం మండలంలోని వెంగమాంబపురం గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వైధ్యా సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతూ 420 మందికి వైద్య పరీక్షలు చేశామన్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశామని తెలి పారు. దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న వారికి ప్రాంతీయ వైద్యశాలకు వెళ్లి శిక్ష చేయించు కోవాలని ఆదేశించామని తెలిపారు.ఈ కార్యక్ర మంలో వైద్య సిబ్బంది 104 వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సుస్థిర అభివృద్ధి లక్ష్యాలుగా పంచాయతీలు పనిచేయాలి

- పంచాయతీరాజ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ

**తిరుపతి, జనవరి19(శ్రీచక్ర) :**



శ్రీ పద్మావతి విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో జరుగుతున్న హెల్తీ విలేజ్ జాతీయ వర్క్ షాప్ 2వ రోజు నేటి మధ్యాహ్నం. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి. రాజశేఖర్ మాట్లాడుతూ.., కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి ప్రాధాన్యత నిచ్చి పంచాయతీరాజ్ వ్యవస్థ హెల్తీ విలేజ్ , సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధన కార్యశాల నిర్వహించడం సంతోషంగా ఉందని ధన్యవాదాలు అన్నారు. గ్రామాలలో మహిళ పొదుపు సంఘాల పాత్ర చూస్తే రోజుకు రూపాయి పొదుపు తో ప్రారంభమై 10,000 రుణం పొందే స్థాయి నుండి నేడు 20 లక్షలకు రుణం పొందే అవకాశం లభించడం తద్వారా మహిళలు అనేక చిరు వ్యాపారాలు చేపట్టి ఆర్థికంగా ఎదిగారని ఎన్నో నిదర్శనాలు మన కళ్ళ ముందు ఉన్నాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త సచివాలయ వ్యవస్థతో హెల్త్ విలేజ్ కోసం ఏర్పాటుచేసిన వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ వంటివి పౌరుల ఆరోగ్య రక్షణకు భరోసా ఇస్తున్నదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేసే విధంగా గ్రామాలలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలకు శ్రీకారం చుట్టిందని అన్నారు. ఈ కార్యశాల రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ శ్రీమతి సూర్యకుమారి అనునిత్యం వెంట ఉండి సభను విజయవంతం చేసిందని కొనియాడారు. కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మాజీ కార్యదర్శి సునీల్ కుమార్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థకు ప్రభుత్వాలు ప్రధాన పాత్ర పోషించే విధంగా అవకాశం ఇస్తే రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అభివృద్ధిలో ముందు ఉంటాయని అన్నారు. సాయంత్రం వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన ప్రజా ప్రతినిధులు స్థానిక సంస్థల ప్రతినిధులు సిబ్బంది గ్రూప్ ఫోటోలు దిగారు. ఈ కార్యశాలలో పాల్గొన్న కేంద్ర పంచాయతీరాజ్ శాఖ సెక్రటరీ వివేక్ భరద్వాజ్, అడిషనల్ సెక్రెటరీ సిఎస్ కుమార్, పంచాయతీరాజ్ కమిషనర్ సూర్యకుమారి ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిషత్ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, జిల్లా పంచాయతీ రాజ్ అధికారి రాజశేఖర్ రెడ్డి, ఉన్నతాధికారులు , వివిధ రాష్ట్రాల నుండి కార్యాశాలకు హాజరైన వారు పాల్గొనరు.

## పేదలకు భరోసా బాబు



**బాలాయపల్లి, జనవరి19(శ్రీచక్ర) :**

బడుగు బలహీన వర్గాలకు భరోసా కల్పించే వ్యక్తి మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కడగుంట్ల గ్రామ మాజీ సర్పంచ్ తనయుడు చిత్తూరు ఈశ్వరయ్య పేర్కొన్నారు. శుక్రవారం వెంకటగిరి కి రా కదిలి రా కార్యక్రమానికి 150 మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో వెంకటగిరికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకున్న విద్యార్థులకు నిరుద్యోగ భృతి ఇచ్చినా ఘనత బాబుని కొనియాడారు.అంతేకాకుండా రైతులకు మోటర్లు,పైపులు సబ్సిడీలో చెప్పారు ప్రతి కార్యకర్త సైనికులాగా పనిచేసే బాబుని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బిబి మస్తాన్, ప్రసాద్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేమన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన జిల్లా కలెక్టర్



- తెలుగు భాష గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప కవి : జిల్లా కలెక్టర్

**తిరుపతి, జనవరి19(శ్రీచక్ర) :**

తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహా కవి యోగి వేమన అని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో యోగి వేమ న జయంతి సందర్భంగా సమావేశ మందిరం నందు యోగి వేమన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణారెడ్డి, డిఆర్ఓ పెంచల్ కిషోర్ తదితరులు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వేమన పద్యాలతో జీవిత సత్యాలను ప్రజలకు తెలియజేశారని తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప కవి అని అన్నారు. వేమన పద్యాలు ఆధునిక పరి శోధనలకు ఆధారం అయ్యాయని, సామాన్యులకు సైతం అర్థమయ్యే రేతులో తేలికైన పదజాలంతో వేమన పద్యాలతో తన భావాన్ని ప్రజలకు తెలియజేశారని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ వేమన పద్యాల యొక్క గొప్పతనాన్ని, జీవితం స్ఫూర్తిగా తీసుకుని ఆదర్శంగా నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో.. జిల్లా సాంఘిక సంక్షేమ మరియు సాధికార అధికారి చెన్నయ్య, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి భాస్కర్ రెడ్డి, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

https://www.sreechakranews.com
తిరుపతి
శ్రీచక్ర
శనివారం । జనవరి । 20 । 2024
Saturday । 20 । January । 2024
email: sreechakratelugu@gmail.com


# ఎస్‌పిడబ్ల్యూ, ఎస్వీ, ఎస్‌జిఎస్ ఆర్ట్స్ కళాశాలకు అటానమస్ హెూదా

- పదేళ్లపాటు హెూదా కల్పించిన యుజిసి
- టీటీడీ విద్యా సంస్థల్లో నాణ్యమైన విద్యాప్రమాణాలు
- అధికారులు, అధ్యాపక బృందాన్ని అభినందించిన జేఈవో సదా భార్గవి

**తిరుపతి, జనవరి19(శ్రీచక్ర) :**

తిరుపతిలోని శ్రీ పద్మావతి డిగ్రీ మరియు పిజి కళాశాల, ఎస్వీ, ఎస్‌జిఎస్ ఆర్ట్స్ కళాశాలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ 10 సంవత్సరాల పాటు అటానమస్(స్వయంప్రతిపత్తి) హెూదా మంజూరు చేసిందని జేఈవో శ్రీమతి సదా భార్గవి తెలిపారు. తిరుపతిలోని శ్రీ పద్మావతి అతిథి భవనంలో శుక్రవారం జేఈవో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 33 విద్యా సంస్థలలో మూడు కళాశాలలకు అటానమస్ హెూదా లభించినట్లు చెప్పారు. ఈ హెూదా వల్ల టీటీడీ విద్యా సంస్థల్లో నాణ్యమైన విద్యాప్రమాణాలు, కళాశాలల అభివృద్ధికి స్వతహాగా నిర్ణయాలు తీసుకునే అవకాశం కలుగుతుందన్నారు. విద్యావిధానం, పరీక్షల నిర్వహణ, పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనేలా సిలబస్‌లో మార్పులు చేసుకోవడానికి వీలవుతుందని చెప్పారు. తద్వారా విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గుతదన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సామాజిక సేవా దృక్పథంతో విద్యా బోధన, ఆధునిక సాంకేతికత ఆధారంగా కోర్సుల నిర్వహణ, మెమరీ బేస్డ్ విద్యావిధానం ఏర్పాటుకు వెసులుబాటు కలుగుతుందన్నారు. ప్రాంగణ ఎంపికలకు ప్రపంచ స్థాయి సంస్థలు ముందుకు వస్తామని వివరించారు.



**ఇదీ కళాశాలల చరిత్ర..**

రాయలసీమ జిల్లాలకు చెందిన నిరుపేద పిల్లల విద్యా అవసరాలను తీర్చడానికి తిరుపతిలో వివిధ విద్యా సంస్థలను టీటీడీ ఏర్పాటు చేసింది. ఇందులో 1945లో 80 మంది విద్యార్థులతో ఎస్వీ ఆర్ట్స్ కళాశాల ప్రారంభమైంది. ప్రస్తుతం కళాశాల నిర్వహిస్తున్న 22 కోర్సులలో 2,700 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. 2022 సెప్టెంబర్ 13న కళాశాల న్యాక్ ఎ ప్లస్ గుర్తింపు పొందింది. 1952లో శ్రీ పద్మావతి డిగ్రీ మరియు పిజి కళాశాల ప్రారంభమైంది. ప్రస్తుతం కళాశాల నిర్వహిస్తున్న 26 కోర్సులలో 2,800 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. 2022 మే 10న కళాశాల న్యాక్ ఎ ప్లస్ గుర్తింపు పొందింది. 1952లో ఎస్‌జిఎస్ ఆర్ట్స్ కళాశాల ప్రారంభమైంది. ప్రస్తుతం కళాశాల నిర్వహిస్తున్న 19 కోర్సులలో 1,850 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. 2023 మార్చి 30న కళాశాల న్యాక్ ఎ ప్లస్ గుర్తింపు పొందింది.


**ఛైర్మన్, ఈవో అభినందన..**

టీటీడీకి చెందిన ఎస్‌పిడబ్ల్యూ, ఎస్వీ, ఎస్‌జిఎస్ ఆర్ట్స్ కళాశాలకు అటానమస్ హెూదా లభించడానికి కృషి చేసిన టీటీడీ జేఈవో శ్రీమతి సదా భార్గవి, విద్యాశాఖాధికారి డాక్టర్ ఎం.భాస్కర్ రెడ్డి, టీటీడీ విద్యా సంస్థల సలహాదారు శ్రీ మోహన్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాళ్ళు డాక్టర్ టి.నారాయణమ్మ, డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, శ్రీమతి మహదేవమ్మ, కళాశాల అధ్యాపక బృందాన్ని టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో శ్రీ ఎవి.ధర్మారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

## తాగునీరు, పరిశుభ్రత హెల్తీ విలేజ్‌లో ప్రధాన అంశం: డాక్టర్ జవహర్ రెడ్డి

**తిరుపతి, జనవరి19(శ్రీచక్ర) :**

హెల్తీ విలేజ్లో ప్రధాన అంశాలుగా త్రాగునీరు పరిశుభ్రతపై పంచాయతీరాజ్ వ్యవస్థ, సర్పంచ్ లు దృష్టి పెట్టాలని గతంలో పంచాయతీరాజ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా పనిచేసిన అనుభవంతో చెబుతున్నానని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కే.ఎస్. జవహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం శ్రీ పద్మావతి విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో జరుగుతున్న హెల్తీ విలేజ్ జాతీయ వర్క్ షాప్ 2 వ రోజు అంశం రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీరాజ్ గ్రామీణ సేవల అంశాలపై నిర్వహణతో ప్రారంభం కాగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ముఖ్య అతిథిగా పాల్గొనగా వివిధ శాఖల కమిషనర్లు ఉన్నతాధికారులు వారికి సంబంధించిన శాఖలలో అమలు చేస్తున్న అంశాలను సభను ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ... గ్రామాలలో త్రాగునీరు, పరిశుభ్రత ప్రధాన అంశాలని వాటిని మనం అధికమించాలని అన్నారు. త్రాగు నీటి విషయంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తున్నామని అన్నారు. గ్రామపంచాయతీలు వీటిని సద్వినియోగం చేసుకొని ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేపట్టినప్పుడే పరి శుభ్ర త్రాగునీరు విజయవంతంగా అమలు చేయగలుగుతామని అన్నారు. ఇక ముఖ్యమైన అంశం గ్రామాలలో పరిశుభ్రత ఇప్పటికే ప్రతి ఇంటికి స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా మరుగుదొడ్లు నిర్మించుకొని ఓడిఎఫ్ ం లో కి వెళ్లేమని అన్నారు. అదే రీతిలో త్రాగునీటి విషయంలో కూడా శ్రద్ధ వహిస్తే నీటి సమస్య తలెత్తదని ఆరోగ్య విషయంలో కూడా ఇబ్బందులు ఉండవని అన్నారు. గ్రామపంచాయతీలలో మురికి కాలువలు నిర్మాణం వల్ల నిర్వహణ పంచాయితీలకు భారంగా మారుతుందని, గ్రామ సర్పంచులు దృష్టి పెట్టి భూగర్భ డ్రైనేజ్ పైపులైన్ ద్వారా నిర్మాణం చేపడితే సమస్యలు తలెత్తవని అయితే ఇందులో మరుగుదొడ్లకు సంబంధించి ఆయా గృహాలలో సోక్ పిట్స్ ఏర్పాటు చేసి ఆనీరు కలవకుండా జాగ్రత్తలు తీసుకొని గ్రే వాటర్ అంటే బాత్రూం నీళ్లు మాత్రమే అనుసంధానం చేయాలని సూచించారు. ఇక ఆంధ్రప్రదేశ్లో అద్భుతమైన సచివాలయ వ్యవస్థ ఏర్పాటు జరిగిందని 2వేల మంది జనాభాకు ఒక సచివాలయం అందుబాటులోకి తెచ్చామని సంక్షేమ పథకాలు సచివాలయ స్థాయిలో అందించే విధంగా చేపట్టామని అన్నారు. అలాగే వాలింటర్ వ్యవస్థ ఏర్పాటుతో ప్రతి 50 కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు వివరించి అర్హత కలవారికి అందించేలా వ్యవస్థ రూపొందించామని , కోవిడ్ సమయంలో వీరి సేవలు చాలా ఉపయోగపడ్డాయని అన్నారు. వైయస్సార్ విలేజ్ క్లినిక్స్ సచివాలయ స్థాయిలో ఏర్పాటు చేసి గ్రామీణ ప్రజలకు రవాణా ఆర్థిక భారం తగ్గేలా వైద్య సేవలు అందించడానికి 24/7 అందుబాటులో ఉండేలా చేపట్టామని అన్నారు. విలేజ్ హెల్త్ క్లినిక్ స్థాయిలోనే అసంక్రమిత వ్యాధులను గుర్తించేందుకు 14 రకాల వైద్య పరీక్షలు ఇక్కడే నిర్వహించి మందులు అందించడం జరుగుతున్నదని అన్నారు. ప్రజల ఆరోగ్య విషయంలో మరో



ముందడుగు వేసి ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ విధానంతో ఇంటింటి వైద్యం , జగనన్న ఆరోగ్య సురక్ష తో వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించడం అవసరాన్ని బట్టి ఆరోగ్యశ్రీ ద్వారా నెట్వర్క్ హాస్పిటల్స్ కు రెఫర్ చేయడం వంటివి చేస్తున్నామని అన్నారు. ఇక ప్రధాన అంశాలైన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధన విషయంలో గర్భిణీ స్త్రీలకు, 10 నుండి 19 వయసు గల విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి రక్తహీనత తగ్గించే విధంగా పోషకాహారం అందించడం పాఠశాలలలో రాగిజావ తో పాటు జగనన్న గోరుముద్ద పేరుతో మధ్యాహ్నం భోజనం పౌష్టికాహారం అందిస్తున్నామని వివరించారు. ప్రతి గ్రామానికి ఫైబర్ నెట్ అనుసంధానం చేశామని, సచివాల స్థాయిలోని వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించే విధంగా ఏర్పాటు జరిగిందని వివరించారు. కమిషనర్ రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు రూరల్ డెవలప్మెంట్ సూర్యకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సచివాలయాల ఏర్పాటుతో 1.4 లక్షల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని గ్రామస్థాయిలోనే సిటిజన్ సర్వీసులు లతోపాటు 88 రకాల ప్రభుత్వ సేవలు ప్రస్తుతం అందించే ఏర్పాటు చేశామని అన్నారు. గ్రామాలలో పరిశుభ్రత, త్రాగునీటి సౌకర్యం , వేస్ట్ మేనేజ్మెంట్ నిర్వహణ చేపట్టి పంచాయతీలకు ఆదాయం తెచ్చేలా చేస్తున్నామని అన్నారు. సచివాలయ వ్యవస్థలో పంచాయతీ సెక్రెటరీ ,డిజిటల్ అసిస్టెంట్, ఎనర్జీ అసిస్టెంట్ ,వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్, అగ్రికల్చర్ అండ్ హార్టికల్చర్ అసిస్టెంట్ ,ఎనర్జీ అసిస్టెంట్ వెటర్నరీ మరియు ఫిషరీస్ అసిస్టెంట్ , రెవిన్యూ సెక్రెటరీ వంటి పోస్టులను నియమించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం పాటు గ్రామ మహిళ సంరక్షణ కార్యదర్శిని నియమించి మహిళలకు అండగా, బాల్యవివాహాల నిషేధం దిశగా అందుబాటులోకి తెచ్చామని వివరించారు. ప్రతి గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై సచివాలయ స్థాయి నుండి సమీక్ష నిర్వహించి రక్తహీనత గల వారిని గుర్తించి ఎప్పటికప్పుడు సేవలందించి ప్రజల ఆరోగ్యమే ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని అన్నారు. అంగన్వాడీలలో గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందించడం పిల్లలలో ఎదుగుదల పరీక్షల నిర్వహించి ఎప్పటికప్పుడు వైద్య శాఖ సహకారంతో వైద్య సేవలు అందించి ఆరోగ్యంగా ఉంచడం చేపడుతున్నామని వివరించారు. కమిషనర్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ జె .నివాస్ వివరిస్తూ గ్రామాలలో హెల్త్ క్లినికల్ ఏర్పాటుతోపాటు ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ టెలిమెడిసిన్ సౌకర్యం కల్పించి దేశంలోనే అధికంగా టెలిమేడిసన్ వైద్య సేవలు అందించిన ప్రభుత్వంగా ఆంధ్రప్రదేశ్ ముందుందని అన్నారు. ఎక్కడలేని విధంగా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అమలు చేసి ప్రతి సచివాలయ పరిధిలో ప్రతి నెలకు రెండుసార్లు 104 వాహనం పర్యటించి ఉ.9 గంటల నుండి సా.4 గంటల వరకు ఓపి సేవలు, వైద్య సేవలు ,మందుల పంపిణీ వంటివి చేపట్టడం జరుగుతున్నదని అన్నారు . వీటితోపాటు అంగన్వాడీలలో పాఠశాలలలో వైద్య పరీక్షలు నిర్వహించడం, బెడ్ రీడన్ వారికి వైద్య సేవలు జరుగుతుందని అన్నారు . గత తొమ్మిది నెలల కాలంలో 50 సార్లు రాష్ట్రంలో ఫీవర్ సర్వే నిర్వహించామని గుర్తించిన జబ్బులకు వైద్య సేవలు అందించడం జరిగిందని అన్నారు. విలేజ్ హెల్త్ క్లినిక్ స్థాయిలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఏఎన్ఎంలు ఆశాలు 24/7 అందుబాటులో ఉండేలా ఏర్పాటు జరిగిందని వివరించారు ఆరోగ్య సురక్ష పేరుతో ప్రతి 50 రోజులకు ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా 1.45 కోట్ల మందికి 10 వేల ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహించి వైద్య సేవలు అందించడం జరిగిందని అన్నారు. వై ఎస్ ఆర్ ఆరోగ్యశ్రీ సేవలు పరిమితి రూ .5 లక్షల నుండి 25 లక్షలకు పెంచి కార్డులను అందించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు తాము అమలు చేస్తున్న వివిధ పథకాలను వివరించారు. అనంతరం వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన ప్రతినిధులు గ్రూపుగా ఏర్పడి ఒక్కొక్క అంశంపై తమ అభిప్రాయాలను సభ వేదికగా అన్ని రాష్ట్రాల వారు వివరించారు. ఇందులో ప్రధాన అంశాలు గ్రామాలలో సంక్రమిత అసంక్రమిత వ్యాధుల నివారణ, అందుబాటులో ఉండాల్సిన వైద్య సేవలు, మహిళలకు, చిన్న పిల్లలకు అందించాల్సిన వైద్య సేవలు సౌకర్యాలు, గ్రామీణ ప్రాంత ప్రజల అవసరాలు, వారి జీవన విధానంలో రావలసిన మార్పులు, కుటుంబ నియంత్రణ మహిళలకు రక్షణ వంటి అంశాలపై గ్రూపుల వారీగా సభా వేదికగా తయారు చేసుకున్న పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా 7 గ్రూపుల వారు వివరించారు.

## తుది ఓటర్ల జాబితా, సాధారణ ఎన్నికల నిర్వహణకు సిబ్బంది డేటాబేస్, సిబ్బంది శిక్షణ ప్రణాళికలు సిద్ధం కావాలి

- రాష్ట్ర చీఫ్ ఎలెక్టోరల్ అధికారి ముఖేష్ కుమార్ మీనా



**తిరుపతి, జనవరి19(శ్రీచక్ర) :**

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం, విజయవాడ నుండి శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లు మరియు జిల్లా ఎన్నికల అధికారులతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తప్పులు లేని పారదర్శక ఎస్ఎస్ఆర్ 2024 తుది జాబితా ప్రచురణ, సాధారణ ఎన్నికలపై సన్నద్ధత, పలు అంశాలపై సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేయగా తిరుపతి జిల్లా వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి తిరుపతి జిల్లా జెసి శుభం బన్సల్ సంబంధిత ఈఆర్వోలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలలో ఎన్నికల సంఘం జారీ చేసిన నిబంధనల మేరకు ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ తుది జాబితా రూపొందాలని, ఫారం – 7 ద్వారా అందిన అభ్యంతరాలపై సమగ్ర విచారణ జరిపి తప్పులు లేని ఓటర్ల తుది జాబితా తయారీకి చర్యలు తీసుకోవాలన్నారు. సాధారణ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలని, ఎన్నికల నిర్వహణలో పాల్గొనే అధికారులు సిబ్బందికి అందరికీ ఎన్నికల ప్రక్రియ నిర్వహణ, నియమ నిబంధనలపై శిక్షణ అందించేందుకు జిల్లా ఎన్నికల అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలి అన్నారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించడం కోసం పోలింగ్ కేంద్రాలలో తగిన కనీస వసతులు అందుబాటులో ఉండాలని, పోలింగ్ సిబ్బందిగా నియామకం కోసం ఉద్యోగుల డేటాబేస్ తయారీ పూర్తి కావాలని తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు 25.01.2024న జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహణ కోసం చర్యలు చర్యలు తీసుకోవాలని, పార్లమెంట్, అసెంబ్లీ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారులకు, సహాయ రిటర్నింగ్ అధికారులు, ఇతర అనుబంధ అధికారులకు శిక్షణ కోసం తగిన సమావేశ మందిరాలను, కార్యక్రమ రూప కల్పన చేసుకోవాలని సూచించగా జెసి మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు అన్ని చర్యలు చేపడతామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఈఆర్ఓలు హరిత, కోదండ రామిరెడ్డి, శ్రీనివాసులు, నిషాంత్ రెడ్డి, చంద్రముని, ఎలక్షన్ తహశీల్దార్ చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ‘జగనన్న చేదోడు’తో మెరుగైన జీవనోపాధి

- పీఎం విశ్వకర్మ యోజనతో ఆర్థిక ప్రయోజనాలు
- తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి
- ఉచిత కుట్టు మిషన్ల శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ప్రశంసా పత్రాలు అందజేత




**తిరుపతి, జనవరి19(శ్రీచక్ర) :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ‘జగనన్న చేదోడు’తో వేలాది కుటుంబాలు తమ జీవనోపాధిని మెరుగుపరుచు కుంటున్నాయని చంద్రగిరి వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. పీఎం విశ్వకర్మ యోజన పథకం చేతివృత్తుల వారికి డిజిటల్ లావాదేవీలతో ప్రోత్సాహకం అందిస్తూ ఆర్థిక ప్రయోజనాలు చేకూరుస్తుందన్నారు. తిరుపతి రూరల్ పరిధిలో ఉచిత కుట్టు మిషన్ల శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. గాంధీపురం సచివాలయం ఆవరణలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. మహిళలు చేతి వృత్తులలో రాణించాలని ఆకాంక్షించారు. ఏడాదికి రూ.10 వేల చొప్పున నేటి వరకు చేదోడు పథకం ద్వారా ఆర్థిక సహకారం అందిస్తున్నట్లు వెల్లడించారు. పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు. అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వైఎస్ఆర్సీపీ ని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. చంద్రగిరి నియోజకవర్గ ప్రజల కోసం పరితపించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడిగా ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నాను.. ఆదరించి ఆశీర్వదించాలని విన్నవించారు. గత మూడు నెలలుగా గాంధీపురం, అవిలాల, లింగేశ్వర నగర్ పంచాయతీలలో మహర్షి అభ్యుదయ సేవా సంస్థ ఆధ్వర్యంలో 300 మంది మహిళలు ఉచితంగా టైలరింగ్ శిక్షణ పొందారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు నైపుణ్య పరీక్ష నిర్వహించారు. అందులో ఉత్తీర్ణులైన మహిళలకు నైపుణ్య అభివృద్ధి కోసం మొదటి దశలో ఐదు రోజుల శిక్షణ నిమిత్తం రూ.2,500, రెండో దశలో 15 రోజుల శిక్షణకు రూ.15,000 విలువైన ఉచిత టైలరింగ్ కిట్ లను, మూడవ దశలో రూ.50 వేల నుంచి రూ.3 లక్షల వరకు రుణ సౌకర్యం కల్పించనున్నారు. మండల పరిధిలోని 19 పంచాయితీలకు చెందిన మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాస్ అధ్యక్షుడు జ్ఞాన శేఖర్ రెడ్డి, గాంధీపురం సర్పంచ్ మన్నూరు లక్ష్మి శివ, తారాపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నారా చంద్రబాబుకు పుష్పగుచ్చం అందజేసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించిన జలీల్ అహ్మద్

**కోట, జనవరి19(శ్రీచక్ర) :**

తిరుపతి జిల్లా వెంకటగిరిలో శుక్రవారం జరిగిన రా కదలిరా సభకు తిరుపతి జిల్లా నుండి జలీల్ ఆధ్వర్యంలో వందలాదిగా మైనారిటీలు తరలి వెళ్లారు. అక్కడ చంద్రబాబు నాయుడుకు పుష్పగుచ్ఛం అందజేసి జలీల్ అహ్మద్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.అనంతరం సభలో జలీల్ అహ్మద్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో మైనారిటీలకు జరిగిన అన్యాయంపై సుధీర్ఘంగా ఉద్వేగభరితంగా ప్రసంగించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మైనారిటీ వర్గాల ప్రజలపై వైసీపీ దౌర్జన్యకాండకు ముగింపు పలికే సమయం ఆసన్నమైందని అన్నారు. మైనారిటీలకు మేలు చేస్తానని గంప గుత్తగా ఓట్లు వేయించుకొని అధికారం పీఠం ఎక్కాక గొంతు కోశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పిచ్చి పిచ్చి చేష్టలతో తుగ్లక్ నిర్ణయాలతో చర్యలతో రాష్ట్రం అధోగతి పాలయ్యిందని ఆర్థికంగా చితికిపోయిందని,ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ కార్పొరేషన్ల నిర్వీర్యంతో,జాబ్ క్యాలెండరు హామీని అమలు చేయకపోవడంతో నిరుద్యోగుల భవిష్యత్తు అంధఃకారంగా మారిందని అన్నారు.రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు గాడిన పడాలంటే దూరదృష్టి పరిపాలన దక్షత కల నేత నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం చారిత్రక అవసరం అని జలీల్ అహ్మద్ అన్నారు. టీడీపీ యువనేత నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్రలో భాగంగా మైనారిటీ వర్గాల సంక్షేమాభివృద్ధికై పలు హామీలు,విప్లవాత్మక నిర్ణయాలు ప్రకటించారని అన్నారు.కర్నూలు జిల్లాలో మాట్లాడుతూ మైనారిటీ వక్ఫ్ బోర్డుకు న్యాయపరమైన అధికారాలు ఇస్తామని, కుప్పంలో మాట్లాడుతూ ప్రతి జిల్లాలో ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు చేస్తామని తిరుపతిలో మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో మైనారిటీ కళాశాల నిర్మిస్తామని హామీలు ఇచ్చారని ఇంతలా మైనారిటీలకు వరాలు ప్రకటించిన ప్రభుత్వం టీడీపీయే అని అన్నారు.





# చరిత్రను వక్రీకరిస్తున్న పెత్తందారీ పత్రికలు

- **చంద్రబాబుకు దళితులంటే పడదు**
- **దళిత సంక్షేమాన్ని వ్యతిరేకించడం అంటే అంటరానితనమే**
- **స్టాచే ఆఫ్ సోషల్ జస్టిస్ అంటే విజయవాడ గుర్తుకు వస్తుంది**
- **అంబేడ్కర్ విగ్రహావిష్కరణ సభలో సిఎం జగన్**

**విజయవాడ, జనవరి19(శ్రీచక్ర) :**

పెత్తందారుల పత్రికలు చరిత్రను కూడా వక్రీకరిస్తున్నాయని.. ఎల్లో మీడియాను చూస్తే పాత్రికేయం ఏ స్థాయికి దిగజారిపోయిందో అర్థం చేసుకోవచ్చని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం ఆయన ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో సామాజిక సమతా సంకల్ప సభలో మాట్లాడుతూ, పేదవాడి పిల్లలు ఎప్పటికీ పనివాళ్లుగా ఉండిపోవాలా? అంటూ ప్రశ్నించారు. పేదలు చదివే ప్రభుత్వ స్కూళ్లను పట్టించుకోకపోవడం అంటరానితనమే. పేదలకు ఇళ్లు ఇస్తుంటే అడ్డుకోవడం కూడా అంటరానితనమే. పేదపిల్లలకు ట్యాబ్‌లు ఇస్తుంటే కుట్రపూరిత వార్తలు రాయడం అంటరానితనమే. దళితులకు చంద్రబాబు సెంటు భూమి కూడా ఇచ్చింది లేదు. బీసీ, ఎస్సీ, ఎస్టీలపై చంద్రబాబుకు ఏ కోశానా ప్రేమలేదు. మన ప్రభుత్వం బడుల రూపురేఖలు మారిస్తే పెత్తందారులకు నచ్చడం లేదు. అంబేద్కర్ భావజాలం పెత్తందారులకు నచ్చదని సీఎం జగన్ దుయ్యబట్టారు. పెత్తందారులకు దళితులంటే చులకన. పెత్తందారీ పార్టీలకు, పెత్తందారి నేతలకు పేదలు అవసరం లేదు. రియల్ ఎస్టేట్ రాజధాని కోసం పేదల భూములు లాక్కున్నారు. రాష్ట్రాన్ని దోచుకోవడమే పెత్తందారుల లక్ష్యం. గతంలో చంద్రబాబు ఎందుకు బటన్ నొక్కలేకపోయారు. చంద్రబాబు ఎందుకు సామాజిక న్యాయం అమలు చేయలేకపోయారని అంటూ సీఎం జగన్ ధ్వజమెత్తారు. స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ అంటే అమెరికా అని, అలాగే స్టాచ్యూ ఆఫ్ సోషల్ జస్టిస్ అంటే విజయవాడ గుర్తుకు వస్తుందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. మరణం లేని మహనీయుడు విగ్రహాన్ని విజయవాడలో ఏర్పాటు చేశామన్నారు. విజయవాడ స్వరాజ్య మైదానంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని జగన్మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. మన అడుగుల్లో, మన బతుకుల్లో, మన భావాల్లోనూ ఆయన ఎప్పటికీ కనిపిస్తూనే ఉంటాడని అన్నారు. దేశంలో కుల అహంకారం మీద, పెత్తందారీ వ్యవస్థ మీద, వ్యవస్థల దుర్మార్గలపై పోరాటాలకు అంబేద్కర్ స్పూర్తినిస్తూనే ఉంటాడని అన్నారు. ఈ విగ్రహం చూసినపుడల్లా... పేదలు, మహిళల హక్కులు, ప్రాథమిక హక్కులకు, సమానత్వ ఉద్యమాలకు నిరంతరం స్పూర్తినిస్తూనే ఉంటుందన్నారు. అంబేద్కర్ సమసమాజ భావాలకు నిలువెత్తు రూపమన్నారు. గొంతు వినిపించలేని అట్టడుగు వర్గాలకు రిజర్వేషన్లు కల్పించాలని, ప్రత్యేక నియోజకవర్గాలు ఏర్పాటు చేయడానికి కారణం అంబేద్కరేనని జగన్ అన్నారు. అణగారిన వర్గాలకు ఈ విగ్రహం శక్తినిస్తుందని, అండగా నిలుస్తుందన్నారు. ఎంతమందిని రాజ్యసభకు పంపితే అందులో సగం మంది ఎస్సీ, బీసీ సామాజిక వర్గాలకు చెందిన వారే ఉన్నారని సీఎం జగన్ తెలిపారు. 13 జిల్లాల జడ్పీ ఛైర్మన్లలో బలహీన వర్గాలకు చెందిన 9 మందికి పదవులు ఇచ్చామన్నారు. ఇలాంటి సామాజిక న్యాయం, మన ప్రభుత్వం తప్పా...ఎక్కడైనా చూశారా అని సీఎం జగన్ ప్రశ్నించారు. దళిత, బలహీన వర్గాలపై చంద్రబాబుకు ప్రేమే లేదని, దళితులంటే చంద్రబాబుకు నచ్చరని అన్నారు. ఎస్సీ కులంలో ఎవరైనా పుట్టాలని అనుకుంటారా అన్న వ్యక్తి చంద్రబాబు అని జగన్ విమర్శించారు. పెత్తందారి పార్టీలకు, పెత్తందారి నేతలకు పేదల సంక్షేమం పట్టదన్నారు. పేదలకు అండగా ఉండాలని...ఈ పెత్తందారి పార్టీలకు ఎందుకు ఆలోచన రాదని ప్రశ్నించారు. దళితులకు చంద్రబాబు నాయుడు సెంటు భూమి ఇవ్వలేదని, అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయలేదన్నారు. పేదలు ప్రయాణించే ఆర్టీసీని నిర్వీర్యం చేశారన్న సీఎం జగన్...పేదలు ఆత్మగౌరవంతో బతకొద్దని పెత్తందారులు కోరుకుంటున్నారని అన్నారు. తమ ప్రభుత్వంలో ఎక్కడా లంచాలు లేవని, వివక్ష అసలే లేదని స్పష్టం చేశారు. అంటరానితనం రూపం మార్చుకుందన్న సీఎం జగన్...పేదలను దూరంగా ఉంచడం మాత్రమే అంటరాని తన కాదన్నారు. పేదవారు ఇంగ్లీష్ మీడియం చదవొద్దని కోరుకోవడం కూడా అంటరాని తనమేనన్నారు. పేదలు తెలుగు మీడియంలోనే చదవాలని చెప్పడం వివక్ష కాదా అని జగన్ ప్రశ్నించారు. పేద కులాల వారు ఎప్పటికీ తమ సేవకులుగానే ఉండాలని కోరుకోవడం దుర్మార్గమన్నారు. పథకాల అమలులో కూడా వివక్ష చూపడం అంటరానితనమేనన్న జగన్...అంబేద్కర్ భావజాలం అంటే పెత్తందారులకు నచ్చదన్నారు. సామాజిక చైతన్యాలవాడగా విజయవాడ కనిపిస్తోందన్నారు ముఖ్యమంత్రి జగన్. స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ అంటే అమెరికా గుర్తుకు వస్తుందని, ఇక నుంచి స్టాచ్యూ ఆఫ్ సోషల్ జస్టిస్ అంటే ఆంధ్రప్రదేశ్ గుర్తుకు వస్తుందన్నారు.

# చిందేపల్లిలో పనుల జాప్యంపై తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అసహనం

- **పెండింగ్‌లో 6,150 మంది లబ్ధిదారుల ఇళ్ల స్థలాల కేటాయింపు**
- **యుద్ధ ప్రాతిపాదికన పనులు పూర్తి చేయాలి**
- **హౌసింగ్ అధికారులకు తుడా ఛైర్మెన్ దిశా నిర్దేశం**



**ఏర్పేడు, జనవరి19(శ్రీచక్ర) :**

ప్రతి ఒక్కరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా ఏర్పేడు మండలం చిందేపల్లిలో 6,150 మందికి కేటాయించిన స్థలం లెవెలింగ్ పనుల్లో జాప్యం పట్ల తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం తుడా ఛైర్మెన్ చిందేపల్లిలో తిరుపతి ఆర్డీఓ నిశాంత్ రెడ్డి, తుడా సెక్రటరీ వెంకటనారాయణ, హౌసింగ్ పీడీ వెంకటేశ్వర్లు, డీఈ చంద్రశేఖర్ బాబు, ఏఈ శ్రీరాములు రెడ్డి, తహశీల్దార్ శివప్రసాద్ తో కలిసి పర్యటించారు. తుడా తరపున రూ.10 లక్షలు నిధులు కేటాయించినా స్థలం చదును చేయడంలో జాప్యం ఎందుకని హౌసింగ్ అధికారులను ప్రశ్నించారు. లబ్ధిదారులకు ఏమని సమాధానం చెప్పాలని అడిగారు. ఏది ఏమైనా వారం రోజుల్లో యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. హౌసింగ్ అధికారులు భూ సేకరణ పరిహారం చెల్లింపుల్లో జాప్యం కారణంగా పనులు చేపట్టలేక పోయామని తెలిపారు. వారం రోజుల్లో పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇంటి స్థలం చూపిస్తామని అధికారులు తెలిపారు. ఆ భూమి చదును చేసే పనులకు ఇంకా అవసరమైతే తుడా నుంచి నిధులు కేటాయిస్తామని స్పష్టం చేశారు. చదును చేయడంతో పాటు లబ్ధిదారులకు ఇంటి స్థలం చూపడం సకాలంలో జరగాలని నిర్దేశించారు.

# కేంద్ర సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

- **అధికారులు ప్రజలందరికీ కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి**
- **బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక. కోటేశ్వరరావు**







**కోట, జనవరి19(శ్రీచక్ర) :**

అర్హులైన ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వ అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని,అదేవిధంగా అధికారులందరూ ప్రజలకు కేంద్ర పథకాలపై అవగాహన కల్పించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక. కోటేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కోట మండలంలోని వెంకన్నపాలెం పంచాయతీ పరిధిలో వికసిత్ భారత సంకల్పయాత్ర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ద్వారా బడుగు బలహీన వర్గాలకు అందజేస్తున్న పథకాల గురించి గ్రామస్తులకు అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భవాని,అగ్రికల్చర్ ఏఈ నిరంజన్ కుమార్, వైయస్సార్ క్రాంతి పథకం ఏపిఎం రత్నయ్య,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక.కోటేశ్వరరావు,బీజేపీ అధ్యక్షులు డాక్టర్ రమేష్ బాబు,మండలం యువ మోర్చా నాయకులు రూపేష్ సాయి,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆనాటి సుప్రీం ధర్మాసనం జడ్జిలకు ప్రత్యేకం

**అయోధ్య,జనవరి19(శ్రీచక్ర) :**

ఈ నెల 22న అట్టహాసంగా జరగబోయే అయోధ్య రామాలయ ప్రారంభోత్సవానికి అన్నిరంగాల ప్రముఖులు హాజరుకానున్నారు..తాజాగా రామ మందిరంపై చారిత్రాత్మక తీర్పును ఇచ్చిన ఐదుగురు న్యాయమూర్తులను ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి ప్రత్యేకంగా ఆహ్వానించారు. 2019లో అయోధ్య రామమందిర నిర్మాణానికి అనుకూలంగా తీర్పు ఇచ్చిన ఐదుగురు జడ్జీలు అందులో ప్రస్తుత సీజేఐ చంద్రచూడ్, మాజీ సీజేఐ రంజన్ గొగోయ్, ఎస్ ఏ, బాబ్డే, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తులు అశోక్ భూషన్, ఎస్. అబ్దుల్ నాజీర్ ఉన్నారు. అయోధ్యలో శ్రీరాముడికి ప్రాణ ప్రతిష్ఠ జనవరి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల 29 నిమిషాల 8 సెకన్ల నుంచి 12 గంటల 30 నిమిషాల 32 సెకన్ల మధ్య ముహూర్తం ఉంది. ఇది ఎంతో అద్భుతమైన, శుభకరమైన ముహూర్తం అంట.. లేకపోతే అయోధ్యలో రాముడికే ప్రాణ ప్రతిష్ఠ ఎలా చేస్తారు.. అందుకే ఈ దివ్యమైన.. మంగళమైన ముహూర్తం అని భావిస్తున్నారు జనం. ఈ ప్రాణప్రతిష్ట ప్రధాని సమక్షంలో జరుగనుండగా అయోధ్య కోసం తీర్పును ఇచ్చిన ఐదుగురు జడ్జిలను ఆహ్వానించారు. అందులో అబ్దుల్ నజీర్ ప్రస్తుతం ఎపి గవర్నర్‌గా ఉన్నారు.

# అయోధ్య ప్రాణప్రతిష్ట వేళ మరో విశేషం

**అయోధ్య, జనవరి19(శ్రీచక్ర) :**

అయోధ్య శ్రీరామ ప్రాణ ప్రతిష్టాపన వేడుకలకు అయోధ్య సిద్ధమవుతోంది. జనవరి 22 న శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేశారు. వేడుకల సన్నాహాల్లో భాగంగా అయోధ్య నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అంతే కాదు అయోధ్య నగరాన్ని మోడల్ సోలార్ సిటీగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం మారుస్తోంది. రామయ్య ప్రాణ ప్రతిష్ట వేడుకకు వచ్చే భక్తుల కోం సరయూ నదిలో సూర్య శక్తితో నడిచే ఎలక్ట్రిక్ బోట్ ప్రారంభించారు. నదిలో సోలార్ బోట్ ను ప్రవేశపెట్టడం దేశంలోనే ఇది మొదటిసారి. ఇది పర్యావరణ అనుకూల బోట్. దీనిని యూపీ ప్రభుత్వానికి చెందిన న్యూ ఎనర్జీ డెవలప్ మెంట్ అథారిటీ , పుణెళికు చెందిన పడవ తయారీ సంస్థ కలిసి తయారు చేశారు. అయోధ్య తర్వాత వారణాసిలోని గంగా నదిలో కూడా సోలార్ బోట్ ను ప్రారంభించనున్నారు. ఈ ఎలక్ట్రిక్ సోలార్ బోట్ లో 30 మంది ప్రయాణికులు ప్రయాణించవచ్చు. సరయూ నదిపై ఉన్న అయోధ్య కొత్త ఘాట్ నుంచి ఈ పడవ నడుస్తుంది. భక్తులు 45 నిమిషాల్లో అయోధ్య చేరుకోవచ్చు. సరయూ నది ఒడ్డున ఉన్న చారిత్ర దేవాలయాలు, వారసత్వ ప్రదేశాలను చూడొచ్చు. ఫుల్ ఛార్జింగ్ తో సోలార్ బోట్ 5 నుంచి 6 గంటల పాటు నడుస్తుంది.

# సీతారామలోనూ భారీ కుంభకోణం

- **అంచనాలు పెంచి మోసం చేశారు**
- **ఒక్ ఎకరాకు కూడా నీళ్లివ్వని దుస్థితి**
- **ప్రాజక్టులపై మంత్రుల సమీక్ష**

**హైదరాబాద్,జనవరి19(శ్రీచక్ర) :**

సీతారామ ప్రాజెక్టులో భారీ కుంభకోణం జరిగిందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. నీటిని ఇచ్చే ప్రాజెక్టులను వదిలి కాళేశ్వరంతో వృధా చేశారని అన్నారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఉమ్మడి ఖమ్మం జిల్లా నీటి పారుదల ప్రాజెక్టులపై సమీక్ష జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పలువురు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. సమీక్ష అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. సీతారామ ప్రాజెక్టులో భారీ కుంభకోణానికి పాల్పడినట్లు చెప్పారు. స్వతంత్ర భారతంలో ఇంత పెద్ద తప్పిదం ఎప్పుడూ జరగలేదన్నారు. అసెంబ్లీ సాక్షిగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పచ్చి అబద్దాలు చెప్పారని మండిపడ్డారు. సీతారామ ప్రాజెక్ట్ ఖర్చు భారీగా పెంచారని తెలిపారు. 2014 లో మరో 14వందల కోట్లు ఖర్చు చేస్తే అయిపోయే ప్రాజెక్టు పదేళ్లు అయినా పూర్తి కాలేదన్నారు. 7వేల ఐదు వందల కోట్ల రూపాయలు అదనంగా కర్చు చేశారని తెలిపారు. 3లక్షలకు పైగా ఆయకట్టుకు నీళ్ళు అప్పుడే వచ్చేదని...కానీ ఇప్పటికీ ఒక్క ఎకరాకు నీళ్ళు ఇవ్వలేదని చెప్పారు. సీతారామ ప్రాజెక్టుకు మొత్తం 18వేల కోట్లకు అంచనా వ్యయాన్ని పెంచారని మంత్రి ఉత్తమ్ తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం తెచ్చుకుందే నీళ్ల కోసమని.. కానీ, గత బీఆర్ఎస్ సర్కార్ ప్రాజెక్టులను పూర్తి చేయకుండా.. అక్కరకు రానీ కాళేశ్వరాన్ని కట్టి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారన్నారు. సీతారామ ప్రాజెక్టుపేరు చెప్పి రూ.18 వేల కోట్లకు అంచనా వ్యయం పెంచారని.. కొత్త ఆయకట్టు కింద ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదన్నారు. సీతమ్మ బ్యారేజీకి నీటిని అందించేందుకు రూ.3వేలకు కోట్లకు పైగా ప్రాజెక్టు ఖర్చు అంచనా వేశారని... కానీ ఖర్చు చేసింది మాత్రం రూ.4వేల కోట్లే అని తెలిపారు . రీడిజైన్ పేరుతో ఒక్క ఎకరానికి నీరు అందివ్వలేదన్నారు. మొదటి మూడు సంవత్సరాల్లో సంవత్సరానికి 500 కోట్లు ఖర్చు చేస్తే వేల ఎకరాలకు నీరు వచ్చేదని..కానీ కేసీఆర్ ప్రభుత్వం అలా చేయలదని మంత్రి భట్టి చెప్పారు.

# 21న బాధ్యతలు స్వీకరించనున్న షర్మిల

- రెండోరోజులపాటు ఏపిలో పర్యటించేలా షెడ్యూల్
- నేడు ఇడుపులపాయకు..రేపు విజయవాడకు రాక

**అమరావతి, జనవరి19(శ్రీచక్ర) :**

ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి రెండు రోజుల పాటు రాష్ట్రంలో పర్యటించనుంది. ఈ మేరకు ఆమె పర్యటన షెడ్యూల్ ఖరారైంది. పిసిసి చీఫ్‌గా నియమితులు అయ్యాక ఆమె ఆంధ్రాకు రావడం ఇదే తొలిసారు. శనివారం ఆమె ఇడుపులపాయకు వస్తారు. ఆదివారం బాధ్యతలు స్వీకరిస్తారని తెలుస్తోంది. ఈ మేరకు 20, 21వ తేదీలలో షర్మిల ఏపీలో పర్యటించనున్నారు. ఈ నెల 20న హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో మధ్యాహ్నం 2 గంటలకు షర్మిల ఇడుపులపాయకు బయలు దేరుతారు. సాయంత్రం 4 గంటలకు వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులు అర్పించనున్నారు. రాత్రి అక్కడే బస చేయనున్న షర్మిల.. 21న కడప నుంచి ప్రత్యేక విమానంలో విజయవాడ గన్నవరం విమానాశ్రయానికి ఉదయం 10 గంటలకు చేరుకుంటారు. విజయవాడలో ఉదయం 11 గంటలకు పీసీసీ చీఫ్‌గా వైఎస్ షర్మిల రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇటీవల ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో షర్మిల కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. వైఎస్సార్టీపీని షర్మిల కాంగ్రెస్‌లో విలీనం చేశారు. కాంగ్రెస్‌లో చేరిన షర్మిలకు పార్టీ అధిష్టానం పెద్ద బాధ్యతలే అప్పగించింది. షర్మిలను ఏపీపీసీసీ చీఫ్‌గా కాంగ్రెస్ అధిష్టానం నియమించింది. త్వరలో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేసే బాధ్యతలను షర్మిలకు కాంగ్రెస్ హైకమాండ్ అప్పగించింది. అంతకుముందు ఏపీసీసీ చీఫ్‌గా ఉన్న గిడుగు రుద్రరాజును కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితుడిగా అధిష్టానం నియమించింది. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల వేళ...రాజకీయాల్లో అనూహ్య మలుపులు చోటు చేసుకుంటున్నాయి. తెలంగాణలో మొన్నటి వరకు సొంత పార్టీ నడిపిన షర్మిల వైఎస్సార్ టీపీని కాంగ్రెస్‌లో విలీనం చేశారు. షర్మిల నియామకంతో రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రిగా, వైసీపీ అధ్యక్షుడిగా జగన్మోహన్ రెడ్డి ఉంటే...ఇటు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా 21న షర్మిల బాధ్యతలు స్వీకరించబోతున్నారు. రెండు వేర్వేరు పార్టీలకు అన్నాచెల్లెళ్లు అధ్యక్షులుగా ఉండటంతో రాజకీయాలు రక్తి కట్టిస్తున్నాయి. 2019లో జగన్ అధికారాన్ని చేపట్టే వరకు....రాజకీయంగా షర్మిల అండగా నిలిచారు. మరికొన్ని రోజుల్లో ఆంధ్రప్రదేశ్ ఎన్నికలతోపాటు సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపడుతున్న షర్మిల ముందు అనేక సవాళ్లు ఉన్నాయన్న దానిపై జోరుగా చర్చ జరుగుతోంది. ప్రధానంగా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడం, పార్టీకి దూరమైన నేతలను తిరిగి ఆహ్వానించడం,అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ఎంపిక చేయడం, కేడర్‌కు తానున్నా అంటూ భరోసా కల్పించడం, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు రాష్ట్రానికి చేసిన మంచి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లడం ముఖ్యమైనవిగా చెప్పుకుంటున్నారు. అలాగే విభజన హామీల అమలుకు ప్రజల్లో భరోసా కూడా కల్పించాల్సి ఉంటుంది. నిత్యం కాంగ్రెస్ పార్టీ చేసిన పనులను పదే పదే చెప్పడం ద్వారా...ప్రజలలో ఆలోచన రెకెత్తించాలి. ఇలా చేయడం ద్వారా జవసత్వాలు కోల్పోయిన కాంగ్రెస్ కు పునర్ వైభవం వస్తుంది. ఇతర పార్టీల నుంచి వచ్చే నేతలను పార్టీలోకి రప్పించాలి. ప్రత్యర్థులపై విమర్శల దాడి పెంచుతూనే...సొంత పార్టీని బలపరచుకోవాలి. పార్టీని వార్డు స్థాయి నుంచి బలోపేతం చేసుకుంటూ రావాలి. కింది స్థాయి నుంచి కేడర్ ను ఎన్నికలకు సమాయత్తం చేయాలి. పదేళ్లుగా పార్టీకి దూరమైన, ఇతర పార్టీల్లో ఉన్న వారిని చేరదీయాలి. వైఎస్ షర్మిలకు...అసెంబ్లీ ఎన్నికల రూపంలో ఆమెకు తొలి సవాల్ ఎదురుకానుంది. గత రెండు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి దారుణమైన ఫలితాలు వచ్చాయి. ఉమ్మడి రాష్ట్రంలో పటిష్టంగా ఉన్న కాంగ్రెస్...రాష్ట్ర విభజనతో నష్టపోయింది. అసెంబ్లీలో ప్రాతినిధ్యం సంగతి అటుంచితే... కనీసం కౌన్సిలర్లుగా కూడా ఆ పార్టీ తరపున గెలవలేక పోయారు. 2014 ఎన్నికల ఫలితాలే...2019 అసెంబ్లీ ఎన్నికల్లోనూ రిపీట్ అయ్యాయి. దీంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఎక్కడుంది అనే పరిస్థితి ఏర్పడింది. హస్తం పార్టీలో మహామహులు ఉన్నప్పటికీ... వారంతా వైసీపీలో చేరకుండా సైలెంట్ అయ్యారు. మాజీ కేంద్ర మంత్రి పల్లంరాజు, చింతామోహన్, ఉండవల్లి అరుణ్ కుమార్, రఘువీరారెడ్డి వంటి నేతలు...ఏ పార్టీలోనూ చేరలేదు. అలా అని కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పలేదు. షర్మిల బాధ్యతలు చేపట్టడంతో వారంతా మళ్లీ చురుకుగా తయారవుతున్నారు. గతేడాది కర్ణాటకలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రఘువీరారెడ్డి పార్టీ తరపున పని చేశారు. అధికార వైసీపీ, టీడీపీ ఎన్నికలకు రెడీ అవుతున్నాయి. ఆ పార్టీలకు పోటీగా షర్మిల దూకుడుగా వ్యవహరించాలి. తండ్రి రాజశేఖర్ రెడ్డికి ఉన్న ఛరిష్మాను ఉపయోగించుకొని ప్రజల్లోకి వెళ్లి ఓట్లు అడగాలి. అపుడే అసెంబ్లీలో, పార్లమెంట్ లో ఆంధ్రప్రదేశ్ నుంచి కాంగ్రెస్ పార్టీకి ప్రాతినిధ్యం దొరుకుతుంది.



# అసోంలో రాహుల్ న్యాయయాత్ర









- యాత్ర మార్గాలను మళ్లించారని కేసు

**గౌహతి, జనవరి19(శ్రీచక్ర) :**

కాంగ్రెస్ అగ్రనేత, వయనాడ్ ఎంపీ రాహుల్ గాంధీ చేపడుతున్న భారత్ జోడో న్యాయ్ యాత్ర'పై అస్సాంలో కేసు నమోదైంది. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలను ఉల్లంఘించి యాత్ర రూట్స్‌లో మార్పులు చేయడంతో పోలీసులు.. యాత్ర నిర్వాహకుడు కేబీ బైజుపై కేసు నమోదు చేశారు. ప్రస్తుతం రాహుల్ యాత్ర అస్సాంలోని జోర్హాట్ పట్టణంలో కొనసాగుతోంది. అయితే తాము ముందుగా నిర్దేశిరచిన మార్గంలో కాకుండా వేరే మార్గంలోకి యాత్రను మళ్లించినట్లు అస్సాం పోలీసులు తెలిపారు. చార్ట్‌లో చూపించని మార్గాన్ని ఎంచుకున్నారని పేర్కొన్నారు. రూట్‌ను అకస్మాత్తుగా మార్చడం అంతరాయాలకు దారితీసినట్లు తెలిపారు. యాత్ర నిర్వాహకులు, సహ నిర్వాహకులు ట్రాఫిక్ బారికేడ్‌లను బద్దలు కొట్టేలా అక్కడి సమూహాన్ని ప్రేరేపించారని ఆరోపించారు. ఈ క్రమంలో అక్కడ డ్యూటీలో ఉన్న పోలీసు అధికారిపై కూడా దాడి చేసినట్లు తెలిపారు. కాగా, 'భారత్ జోడో న్యాయ్ యాత్ర'పై కేసు నమోదు చేయడాన్ని కాంగ్రెస్ తీవ్రంగా ఖండించింది. యాత్రకు అడ్డంకులు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని, అందుకే ఎఫ్ఐఆర్ నమోదు చేశారని కాంగ్రెస్‌కు చెందిన అస్సాం ప్రతిపక్ష నేత దేబబ్రత సైకియా మండిపడ్డారు. ట్రాఫిక్ మళ్లింపు దగ్గర పోలీసులెవరూ లేరని చెప్పారు. యాత్ర కోసం తమకు కేటాయించిన మార్గం చాలా ఇరుకుగా ఉందని, జనాలు పెద్ద సంఖ్యలో హాజరవ్వడంతో కొన్ని మీటర్ల పాటు పక్కనున్న దారి గుండా ప్రయాణించాల్సి వచ్చిందని వివరించారు. రాహుల్ న్యాయ్ యాత్ర విజయవంతం అమవుతోందన్న భయంతోనే.. సీఎం హిమంత శర్మ తమ యాత్రకు ఆటంకం కలిగించాలనుకుంటున్నారని ఆరోపించారు.

# ఓల్వో బస్సు టైరు ఊడి మంటలు

- డ్రైవర్ అప్రమత్తతో తప్పిన ముప్పు

**మహబూబ్‌నగర్, జనవరి19(శ్రీచక్ర) :**

జిల్లాలోని అడ్డాకుల 44వ జాతీయ రహదారిపై ప్రైవేటు బస్సుకు పెను ప్రమాదం తప్పింది. అడ్డాకుల సబ్ స్టేషన్ సమీపంలో జాతీయ రహదారి 44 పై కర్నూలు నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న వోల్వో బస్సువేగంగా వెళ్తున్న క్రమంలో టైరు ఊడిపోయి మంటలు చెలరేగాయి. ప్రమాదాన్ని గమనించిన డ్రైవర్ అప్రమత్తతో బస్సును రోడ్డు పక్కన ఆపి మంటలార్పడంతో ప్రమాదం తప్పింది. బస్సులో 30 మంది ప్రయాణికులున్నారు. తృటిలో భారీ ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## వేములవాడకు పెరిగిన భక్తుల రద్దీ

**వేములవాడ, జనవరి19(శ్రీచక్ర) :**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. సమ్మక్క, సారలమ్మ జాతర సమీపిస్తుండటంతో భక్తులు భక్తులు భారీగా తరలి వస్తున్నారు. మేడారం వెళ్లే భక్తులు ముందుగా రాజన్నకు మొక్కులు సమర్పిస్తారు. ఇక్కడ మొక్కులు తీర్చుకుని మేడారం బయలుదేరుతారు. ఈ క్రమంలో వేములవాడకు భక్తుల రాక పెరిగింది. వేకువజామునే భక్తులు స్నానాలు చేసి, రాజన్నకు ప్రీతికరమైన కోడెమొక్కును చెల్లించారు. పలువురు భక్తులు కల్యాణ కట్టలో తలనీలాలు సమర్పించుకున్నారు. ఆ తర్వాత క్యూలైన్లలో బారులు తీరి, స్వామివారి దర్శనం చేసుకున్నారు. కాగా, గర్భాలయంలో ఆర్జిత సేవలు, అన్నపూజలను అధికారులు రద్దు చేశారు. స్వామి వారి దర్శనానికి నాలుగు గంటల సమయం పడుతున్నది.

## మదర్సాలో ఘర్షణ..ఓ బాలుడు మృతి

**రంగారెడ్డి, జనవరి19(శ్రీచక్ర) :**

రంగారెడ్డి జిల్లా నార్సింగిలో విషాదం చోటుచేసుకున్నది. నార్సింగి అల్కాపురి కాలనీలో ఉన్న మదర్సాలో విద్యార్థుల మధ్య ఘర్షణ చోటుచేసుకున్నది. దీంతో బాలుడు మృతిచెందాడు. బీహార్‌కు చెందిన 12 మంది విద్యార్థులు మదర్సాలో ఉంటున్నారు. గురువారం రాత్రి చిన్న వివాదంలో పన్నెండ్ల మహ్మద్ రకీమ్‌పై తోటి విద్యార్థులు దాడిచేశారు. తీవ్రంగా గాయపడిన అతడు అక్కడే కుప్పకూలిపోయాడు. దీంతో మదర్సా సిబ్బంది రకీమ్‌ను హుటాహుటిన గోల్కొండలోని దవాఖానకు తరలించారు. అయితే అతడు అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మూడు దశబ్దాల ఎమ్మార్పీఎస్ పోరాటం

- ఎస్సీ వర్గకరణకు మందకృష్ణ అలుపెరగని పోరు
- కమిటీ ఏర్పాటుతో సమస్యకు దక్కనున్న పరిష్కారం



**హైదరాబాద్, జనవరి19(శ్రీచక్ర) :**

ఎస్సీ వర్గీకరణపై కేంద్రంలో కదలిక వచ్చింది. దీనిపై అధ్యయనంతో పాటు వివిధ వర్గాల అభిప్రాయాలు తీసుకునేందుకు కేంద్రం ఓ కమిటీ ఏర్పాటు చేసింది. ఇందులో ఐదుగురు సభ్యులు ఉంటారు. దీనికి కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ నాయకత్వంలో కమిటీ పనిచేయ నుంది. దీంతో దశాబ్దాల పోరాటానికి ఫలితం దక్కిందని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాని మోడీ ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారని మందకృష్ణ మాదిగా అన్నారు. ఈ మేరకు ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల వేళ హైదరాబాద్‌లో జరిగిన సభలో ప్రధాని మోదీ దీనిపై హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ ప్రకటన చేసిన కొద్ది రోజులకే షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ కోసం కమిటీ నియమిస్తున్నట్లుగా ప్రధాని మోదీ అదేశాలు ఇచ్చారు. ఇన్నాళ్లకు ఇప్పుడు కమిటీ ఏర్పాటు అయింది. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి గత 30 ఏళ్లుగా ఈ వర్గీకరణ కోసం పోరాడుతోంది. దీన్ని మందక్రిష్ణ మాదిగ ప్రారంభించారు. గత మూడు దశాబ్దాలుగా జరిగిన ప్రతి పోరాటంలో బీజేపీ వారికి అండగా నిలుస్తోందని హైదరాబాద్ సభలో మోదీ హామీ ఇచ్చారు. ఈ పక్రియను వీలైనంత త్వరగా పరిష్కరించ డానికి తాము కట్టుబడి ఉన్నామని అన్నారు. మాదిగలకు సాధికారత కల్పించడానికి ఓ కమిటీని త్వరలో ఏర్పాటు చేస్తామని అప్పుడు హామీ ఇచ్చారు. ఎమ్మార్పీఎస్ పోరాటం న్యాయమైనదని తాము భావిస్తున్నట్లు చెప్పారు. మాదిగలు తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలోని షెడ్యూల్డ్ కులాలలో (ఎస్సీ) ఎక్కువ భాగం ఉన్నారు. దీనివల్ల ఉద్యోగాలు సహా ఇతర విషయాల్లో రిజర్వేషన్లు, ఇతర బెనిఫిట్స్ తమకు అందడం లేదని వాదన వారిలో ఉంది. అందుకే ఎమ్మార్పీఎస్ గత మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడుతోంది.రాజీవ్ గౌబా నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేసిన కేంద్రం అందులో పలు కీలకమైన శాఖలకు స్థానం కల్పించింది. ఈ కమిటీలో కేంద్ర హోంశాఖ, న్యాయశాఖ, గిరిజిన శాఖ కార్యదర్శులను భాగం చేసింది. వీలైనంత త్వరగా కమిటీ రిపోర్టు ఇవ్వాలని ఆదేశించింది. కేంద్ర ఆదేశాల మేరకు త్వరగా రిపోర్టు ఇవ్వడానికి సమాయత్తమైన కమిటీ.. ఈ నెల 22న తొలిసారిగా సమావేశం కానుంది. ప్రభుత్వానికి త్వరగా రిపోర్ట్ ఇవ్వడానికి అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించనున్నారు. ఎస్సీ రిజర్వేషన్లలో సబ్-కేటగిరైజేషన్ పక్రియలో భాగంగా ఒక కమిటీని త్వరగా ఏర్పాటు చేయాలని నవంబరు 24నే కేబినెట్ సెక్రటరీ రాజీవ్ గౌబా, ఇతర సీనియర్ అధికారులను ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశించారు.

## ప్రాణం తీసిన కాలం చెల్లిన టాబ్లెట్

**వికారాబాద్, జనవరి19(శ్రీచక్ర) :**

వికారాబాద్ జిల్లా దోమ మండల కేంద్రంలో దారుణం జరిగింది. మెడికల్ షాపు యజమాని, ఆర్ఎంపీ డాక్టర్ నిర్వాకంతో లక్ష్మి (18) అనే యువతి మృతి చెందింది. కాలం చెల్లిన టాబ్లెట్ వేసుకోవడం వల్ల యువతి మరణించింది. స్వల్ప జ్వరంతో ఓ యువతి కుటుంబ సభ్యులు దోమ మండల కేంద్రంలో ఉన్న శివరాం అనే ఆర్ఎంపీ డాక్టర్‌ను సంప్రదించారు. ఆ తర్వాత ఎమ్మారెస్ మెడికల్ షాపులో మందులు తీసుకున్నారు. మెడికల్ షాప్ యజమాని భాస్కర్ కాలం చెల్లిన మందులను ఇచ్చారు. ఈరోజు(జనవరి 19) ఉదయం టా÷-లబెట్ వేసుకున్న యువతి అస్వస్థతకు గురైంది. దీంతో యువతిని వెంటనే పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు కుటుంబ సభ్యులు. యువతిని పరీక్షించిన వైద్యులు.. అప్పటికే మృతి చెందినట్టు నిర్ధారించారు. యువతి మృతితో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. మెడికల్ షాప్ యజమాని, ఆర్ఎంపీ డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని దోమ పోలీసు స్టేషన్ లో యువతి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. యువతి పరిగి మండలం జాఫర్ పల్లిలోని మోడల్ స్కూల్లో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతుందని.. సంక్రాంతి సెలవులకు సొంత ఊరు పాలెపల్లి ఇంటికి వచ్చి కాలం చెల్లిన మందులకు బలైంది.

# హన్సిక హీరోయిన్‌గా ..105 మినిట్స్



హన్సిక హీరోయిన్‌గా రాజు దుస్సా దర్శకత్వంలో బొమ్మక్ శివ నిర్మాతగా వస్తున్న సినిమా '105 మినిట్స్'. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి విడులైన మోషన్ పోస్టర్, థీమ్ సాంగ్ మంచి స్పందనను రాబట్టుకోగా.. తాజాగా ఈ చిత్ర ట్రైలర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఈ సినిమాలో చేసిన పాత్ర గెటప్‌లోనే హన్సిక స్టేజ్ పైకి వచ్చి ఈ ట్రైలర్‌ని విడుదల చేయడం విశేషం. ఒకే పాత్రతో ఒకే షాట్లో చిత్రీకరించబడిన మొట్టమొదటి ప్రయోగాత్మక చిత్రంగా '105 మినిట్స్' సినిమా తెరకెక్కింది. జనవరి 26న సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ట్రైలర్ విడుదల సందర్భంగా హీరోయిన్ హన్సిక మాట్లాడుతూ.. 105 మినిట్స్ సినిమా రిలీజ్ అవుతున్నందుకు చాలా ఆనందంగా ఉంది. ఇది పూర్తిగా ప్రయోగాత్మక చిత్రం. 34 నిమిషాల షాట్‌ని సింగిల్ టేక్‌లో చేయడం అనేది నాకు ఒక కొత్త అనుభవంలా అనిపించింది. 8 రోజులు రిహార్సల్స్ చేసిన షార్ట్ అది. ఇలాంటి ప్రయోగాలు సినిమాలో ఎన్నో ఉన్నాయి. ఈ మూవీకి నన్ను సెలెక్ట్ చేసుకోవడం చాలా ఆనందంగా ఉంది. జనవరి 26న రిలీజ్ అవుతున్న మా సినిమాను ప్రేక్షకులు చూసి సక్సెస్ చేయాలని కోరుకుంటున్నానని అన్నారు. కో ప్రొడ్యూసర్ సుమన్ మాట్లాడుతూ.. నిజంగా నిర్మాత బొమ్మక్ శివ గారికి ఎంతో గట్స్ ఉంటే గాని ఇలాంటి కంటెంట్ యాక్సెప్ట్ చేయడం కష్టం. ఇది ఒక మంచి కంటెంట్ ఉన్న థియేటర్ సినిమా. ప్రస్తుతం ఈ సినిమాని తెలుగులోనే వరల్డ్ వైడ్ రిలీజ్ చేసి తర్వాత డిఫరెంట్ లాంగ్వేజస్‌లో పాన్ ఇండియా లెవెల్‌లో తీసుకొస్తామని అన్నారు. దర్శకుడు రాజు దుస్సా మాట్లాడుతూ.. మొట్టమొదటిసారిగా దర్శకత్వం వహిస్తున్న నన్ను నమ్మి, కంటెంట్‌ని నమ్మి ఈ సినిమాని నిర్మించడానికి ముందుకు వచ్చిన నిర్మాత బొమ్మక్ శివ గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# పుష్ప-2 కూడా అదుర్స్

● ఎక్కడా తగ్గేది లేదన్న రష్మిక

పుష్ప-2 కూడా తగ్గేదే అన్న లెవల్లో ఉంటుందని హీరియన్ రష్మిక మందన్నా అంటుననారు. ఇండియన్ మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్స్ లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటిస్తున్న 'పుష్ప2' కూడా ఒకటి. ఈ సినిమా కోసం వరల్డ్ వైడ్ సినీ లవర్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించి హీరోయిన్ రష్మిక మందన్న అదిరిపోయే అప్డేట్ ఇచ్చింది. రష్మిక 'పుష్ప 2' షూటింగ్ తో బిజీ అయ్యింది. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో అల్లు అర్జున్, రష్మిక జంటగా నటించిన 'పుష్ప: ది రైజ్' ఏ రేంజ్ లో హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పాన్ ఇండియా స్థాయిలో ఈ మూవీ సక్సెస్ అవ్వడంతో దానికి సీక్వెల్ గా రాబోతున్న 'పుష్ప 2'పై అంచనాలు భారీగా పెరిగిపోయాయి. మూవీ టీం కూడా అందుకు తగ్గట్లే ఎ÷–లాన్ చేస్తున్నారు. సుమారు రూ.400 కోట్ల భారీ బడ్జెడెట్ తో మైత్రి మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ హైదరాబాద్ లో జరుగుతోంది. రీసెంట్ గానే జాతర సాంగ్ ని షూట్ చేశారు. ప్రస్తుతం అల్లు అర్జున్ రష్మికలపై పలు కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా రష్మిక మాట్లాడుతూ...పుష్ప2' విషయంలో ప్రామిస్ చేస్తున్నాను. ఇది చాలా పెద్ద సినిమా. మీ ఎంటర్‌టైన్మెంట్‌కు ఎలాంటి ఢోకా లేదు. మీ అంచనాలను రీచ్ అయ్యేందుకు ప్రయత్నిస్తున్నాం. తాజాగా నేను పుష్ప 2లో ఓ సాంగ్ షూట్ ను కంప్లీట్ చేశాను. సాంగ్ ఎంతో అద్భుతంగా వచ్చింది. ఇది ముగింపులేని కథ. ఈ చిత్రం ఎంతో ఆనందాన్ని పంచుతుంది. మంచి సినిమాను అందించేందుకు డైరెక్టర్ సుకుమార్ సార్ ఎంతగానో కష్టపడుతున్నారు. పుష్ప2లో నాపాత్ర మరింత ఆకట్టుకునేలా ఉంటుంది.. అంటూ ఓ ఆంగ్ల మీడియాకి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించింది. దీంతో రష్మిక 'పుష్ప 2' గురించి చేసిన ఈ కామెంట్స్ సినిమాపై అంచనాలను నెక్ట్స్ లెవెల్ కి తీసుకెళ్లాయి. కాగా 'పుష్ప: ది రైజ్' లో అల్లు అర్జున్ నటనకు గాను నేషనల్ అవార్డు రావడంతో 'పుష్ప 2' మూవీని పాన్ వరల్డ్ లెవెల్లో రిలీజ్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. అన్ని ప్రాంతీయ భాషలతో పాటు చైనా, జపాన్, రష్యా వంటి దేశాల్లోనూ విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం ఆగస్టు 15న ప్రేక్షకుల ముందుకు రానుంది.



# ఓటిటిలోకి వచ్చేసిన సలార్

● నెట్‌ఫ్లిక్స్‌లో నేటినుంచి స్ట్రీమింగ్

చాలా కాలం తర్వాత ప్రభాస్ ఖాతాలో మాస్ బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న సినిమా సలార్. ఎన్నో అంచనాల మధ్య గతేడాది డిసెంబర్ 22న విడుదలైన ఈ మూవీ ఊహించని స్థాయిలో సెన్సేషన్ సృష్టించింది. బాహుబలి తర్వాత ఆ రేంజ్ హిట్ అందించిన మూవీ ఇదే కావడం విశేషం. ఈ సినిమా పాన్ ఇండియా బాక్సాఫీస్ వద్ద దాదాపు రూ.700 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఈ చిత్రాన్ని రెండు పార్టులుగా తీసుకువస్తున్నారు మేకర్స్. ఫస్ట్ పార్ట్ విజయంతో.. ఇప్పుడు సెకండ్ పార్ట్ పై మరింత హైప్ పెరిగింది. ఇదిలా ఉంటే.. ఇప్పటివరకు థియేటర్లలో సంచలనం సృష్టించిన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేస్తోంది. విడుదలైన నెల రోజుల్లోనే డిజిటల్ ప్లాట్ ఫాంలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫాం నెట్ ఫ్లిక్స్ లో ఈ సినిమా స్ట్రీమింగ్ కానుందని గతంలోనే అనౌన్స్ చేశారు మేకర్స్. కానీ రిలీజ్ డేట్ మాత్రం అనౌన్స్ చేయలేదు. ఇక ఇప్పుడు స్టీమ్రింగ్ డేట్ ప్రకటించి ప్రేక్షకులకు సర్ ప్రైజ్ చేసింది నెట్ ఫ్లిక్స్. ఈ సినిమా జనవరి 20 నుంచే స్ట్రీమింగ్ కాబోతుందని తెలిపారు. అంటే మరికొన్ని గంటల్లో ఓటీటీలోకి రాబోతుంది. ఇప్పుడు అభిమానులు, ప్రేక్షకులు ఆనందపడుతున్నారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో స్ట్రీమింగ్ కానుంది. ఇక ఆ తర్వాత హిందీలో ఈ మూవీ రిలీజ్ అవుతుందని తెలుస్తోంది.




# అన్నపూరణి చిత్ర వివాదం

క్షమాపణలు చెప్పిన నటి నయనతార

లేడీ సూపర్ స్టార్ నయనతార నటించిన 'అన్నపూరణి' సినిమాపై కొద్దిరోజులుగా వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే. డైరెక్టర్ నీలేష్ కృష్ణ దర్శకత్వం వహించిన ఈ మూవీపై రాముడిని కించపరిచే విధంగా కొన్ని డైలాగ్స్ ఉన్నాయంటూ.. అలాగే లవ్ జిహాద్ ప్రోత్సహించేలా సినిమా ఉందంటూ దేశవ్యాప్తంగా తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తాయి. ఈ చిత్రం హిందూవుల మనోభావాలను దెబ్బతీసిందని.. తక్షణమే ఈ చిత్రాన్ని ఓటీటీ నుంచి తొలగించి చిత్రయూనిట్ పై చర్యలు తీసుకోవాలంటూ శివసేన మాజీ నేత రమేష్ సోలంకి పోలీసులకు ఫిర్యాదు చేసారు. దీంతో ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫాం నెట్ ఫ్లిక్స్ అన్నపూరణి చిత్రాన్ని తొలగించింది. ఈ క్రమంలో అన్నపూరణి వివాదం పై నటి నయనతార సపందిస్తూ... తాను.. తన టీమ్ ఎవరి మనోభావాలను దెబ్బతీయాలని అనుకోవడం లేదని..తన సినిమా పై నెలకొన్న వివాదం పై క్షమాపణలు తెలిపింది. ఈ విషయాన్ని తెలుపుతూ ఇన్ స్టాలో జై శ్రీరామ్ అంటూ నోట్ షేర్ చేసింది. జై శ్రీరాం.. గత కొన్ని రోజులుగా నా సినిమా అన్నపూరణి చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంపై బరువెక్కిన హృదయంతో ఈ ప్రకటన చేస్తున్నాను. అన్నపూరణి సినిమాను కేవలం కమర్షియల్ ఉద్దేశ్యంతో కాకుండా ప్రజల్లోకి మంచి ఆలోచనను తీసుకెళ్లే ప్రయత్నంగా చూశాం. దృఢ సంకల్పంతో పోరాడితే ఏదైనా సాధించవచ్చు అనే ఆలోచనతోనే ఈ సినిమాను చేశాం. కేవలం ఈ మూవీ ద్వారా సానుకూల సందేశాన్ని అందించాలని భావించాము.. కానీ మాకు తెలియకుండానే కొందరి మనసులను గాయపరిచామని తెలిసింది. ఎవరి మనోభావాలను దెబ్బతీసే ఉద్దేశం నాకు, నా టీంకు లేదు. దేవుడిపై ఎంతో నమ్మకంతో అన్ని ప్రార్థనా స్థలాలను సందర్శించే నేను ఉద్దేశపూర్వకంగా ఇలా చేసి ఉండను. అంతకు మించి మీ మనోభావాలను ఏ విధంగానైనా గాయపరిచి ఉంటే క్షమించండి. అంటూ పోస్ట్ చేశారు. తమిళనాడులోని బ్రహ్మణ కుటుంబానికి చెందిన అన్నపూరణి .. టాప్ చెఫ్ కావాలనే కలలు కంటుంది. కుటుంబీకులు వ్యతిరేకించినా.. కుటుంబానికి తెలియకుండానే చదువుకుంటుంది. కాలేజీలో నాన్ వెజ్ వండాలంటే సందేహించడంతో ఆమె స్నేహితుడు ఫర్హాన్ రాముడి గురించి ఓ డైలాగ్ చెబుతాడు. అయితే ఈ సినిమా థియేటర్లలో విడుదలైనప్పుడు ఆ డైలాగ్ ఎవరూ పట్టించుకోలేదు. కానీ ఓటీటీలో తీవ్రస్థాయిలో విమర్శలు వచ్చాయి.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**